అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

గురువారం 31-8-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 | సంచిక : 241 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50

నేడు, రేపు 'ఇండియా' కూటమి భేటీ



వివరాలు 13లో..



దేశంలోని ఈడీ, సీబీఐ, ఆదాయపన్ను వంటి సంస్థలు ఇప్పటికే మోడీ ప్రభుత్వ తాబేదారులుగా మారిపోయాయి. ఇప్పుడు ఆ జాబితాలో విదేశీ నిఘా సంస్థలు కూడా చేరాయి. దేశంలోని 140 కోట్ల మంది ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని దొడ్డిదారిన సేకరించి, రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకునే దిశగా నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇజ్రాయిల్ టెక్నాలజీ సంస్థల నుండి శక్తివంతమైన నిఘా పరికరాలను కొనుగోలు చేస్తోంది. పెగాసస్ స్పైవేర్ వివాదం సద్దుమణగక ముందే మోడీ ప్రభుత్వం మరోసారి బరితెగించింది.

ప్రజలపై నిఘా..

ఇజ్రాయిల్ సంస్థల నుంచి పరికరాలు కొంటున్న మోడీ ప్రభుత్వం

- టెలికం కంపెనీల ద్వారా సమాచార సేకరణ
- సహకరిస్తున్న భద్రతా సంస్థలు

న్యూఢిల్లీ : లండన్ నుండి పనిచేస్తున్న 'ది ఫైనాన్షియల్ టైమ్స్' పత్రిక ప్రచురించిన సంచలన కథనం ప్రకారం... నిఘా వ్యవస్థకు సంబంధించిన హార్డ్‌వేర్‌ను విదేశీ సంస్థలు సముద్ర గర్భంలోని కేబుల్ ల్యాండింగ్ స్టేషన్లకు అనుసంధానం చేస్తారు. దీనిని దేశీయ టెలికం సంస్థలు ఉపయోగించుకొని భద్రతా సంస్థలకు ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని, ఇతర వివరాలను అందజేస్తాయి. ఇదంతా పైకి చూడడానికి చట్టబద్ధంగానే జరుగుతోంది. ఈ హార్డ్‌వేర్ కోసం కృత్రిమ మేధ, డాటా ఎనలిటిక్స్ వంటి సాంకేతిక పరిజ్ఞానాలను నిఘా సంస్థలు ఉపయోగించుకుంటున్నాయి. భారత్‌కు, ప్రపంచంలోని ఇతర దేశాలకు మధ్య సమాచార మార్పిడి కోసమే సముద్ర గర్భంలోని కేబుల్స్‌ను ఉపయోగించుకుంటున్నామని చెబుతున్నప్పటికీ శక్తివంతమైన నిఘా పరికరాలను విక్రయించే ప్రైవేటు కంపెనీలకు మార్గం సుగమం చేయడమే దీని ప్రధాన ఉద్దేశంగా కన్పిస్తోంది. మన ...13లో

కఠిన నిబంధనలేవి?

ఇతర ప్రజాస్వామిక దేశాలలో ప్రభుత్వ నిబంధనలు కఠినంగా ఉంటాయి. సముద్ర గర్భంలోని కేబుల్ ల్యాండింగ్ స్టేషన్లు, డాటా సెంటర్లలో నిఘా పరికరాలను అమర్చే టెలికం కంపెనీలు కొన్ని షరతులకు లోబడి ప్రభుత్వ అనుమతులు పొందాల్సి ఉంటుంది. అయితే మన దేశంలో ఇలాంటివేమీ లేవు. అమెరికా, బ్రిటన్ దేశాలలోని సంస్థలు ఇలాంటి దొడ్డిదారి ఏర్పాట్ల ద్వారా పెద్ద ఎత్తున నిఘాకు పాల్పడుతున్నాయని, ప్రభుత్వ ఒత్తిడితో టెలికం కంపెనీలు అధికారికంగానే వినియోగదారుల సమాచారాన్ని సేకరిస్తున్నాయని స్నోడెన్ టేపులు బయటపెట్టడంతో దుమారం చెలరేగింది. చివరికి 'నిఘా' కోసం ప్రభుత్వాల నుండి అభ్యర్థనలు వచ్చిన సందర్భంలో అందుకు కోర్టు అనుమతి తీసుకోవాలని ఆ కంపెనీలు నిర్ణయించాయి

ఉపాధికి నిధులు చాలట్లేదు

సర్కారు నిర్ణయాలతో గ్రామీణ పేదలపై ప్రతికూల ప్రభావం!

- కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు సీపీఐ(ఎం) నేత బృందాకరత్ లేఖ



న్యూఢిల్లీ : మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఏ)పై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న పలు విధాన నిర్ణయాలతో తలెత్తుతున్న ప్రతికూల ప్రభావాన్ని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్ కేంద్రం దృష్టికి తీసుకెళ్ళారు. ఈ మేరకు ఆమె, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు లేఖ రాశారు. కార్మికుల హక్కులకు సంబంధించిన క్లాజులు, చట్టాన్ని ఖరారు చేయడంలో క్రియాశీలంగా పాల్గొన్న వ్యక్తిగా, డిమాండ్ ఆధారిత పనుల విషయంలో కార్మికుల హక్కులు రాజీ పడుతుండడంపై తాను తీవ్రంగా ఆందోళన చెందుతున్నానని బృందాకరత్ పేర్కొన్నారు. ఈ పథకం కింద జరిగే నిధుల కేటాయింపులు ఏమాత్రమూ సరిపోవడం లేదని తెలిపారు.

మంత్రిత్వ శాఖ వెబ్‌సైట్‌లో డేటా ప్రకారం కేటాయించిన వాటిలో 91శాతం నిధులు ఇప్పటికే ఖర్చు చేశారు. ప్రస్తుత సగటు పనిదినాలు కేవలం 35.4 రోజులుగా వున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో ఉపాధి కార్మికులు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు. పని ప్రదేశాల్లో హాజరును ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవడం, ఆధార్ కార్డు ప్రాతిపదికగా చెల్లింపులు వంటి తప్పనిసరి నిబంధనలు, చట్టంలో ...13లో

మెగా కాదు...దగా డీఎస్సీ

- టీపీసీసీ చీఫ్ రేవంత్ ట్వీట్



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

మెగా డీఎస్సీ ప్రకటించాలంటూ అభ్యర్థులు చేస్తున్న పోరాటానికి కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు ఇస్తోందని ...13లో

ఉపాధ్యాయ బదిలీలకు

హైకోర్టు పచ్చజెండా

- టీచర్ దంపతులకు అదనపు పాయింట్లు
- సంఘాల నేతలకు పాయింట్లు నిలిపివేత



13లో..

మెదక్‌లో సీటు దక్కేదెవరికి..?

అన్ని స్థానాల్లోనూ కాంగ్రెస్ నేతల పోటాపోటీ

- వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్న గాంధీభవన్ 6లో..





ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

- ప్రజానాయకుడు సీఎం కేసీఆర్ ..బీఆర్ఎస్ నేతలు

అంబర్‌పేట : బస్తీల్లో బీఆర్ఎస్ నేతలు విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా అంబర్‌పేట్ డివిజన్‌లోని చెన్నారెడ్డి నగర్ సి బ్లాక్‌ను సీనియర్ నాయకుడు దుర్గాప్రసాద్‌రెడ్డితో కలిసి సందర్శించారు. ప్రభుత్వంపై అవగాహన కల్పిస్తూ స్థానికులతో మమేకమయ్యారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు, రుణాలను అర్హులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజాసంక్షేమం కోసం పాటు సీఎం కేసీఆర్‌ను మరోసారి అవకాశమివ్వాలని అంబర్‌పేట నియోజకవర్గ పద్మావతి డిపి రెడ్డి కోరారు.

పాత బస్తీ అభివృద్ధి కోసం కాంగ్రెస్ డిక్లరేషన్

- టీపీసీసీ అధికార ప్రతినిధి కృష్ణ తేజ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

పాత బస్తీ అభివృద్ధి కోసం వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రత్యేక డిక్లరేషన్ విడుదల చేయబోతున్నదని టీపీసీసీ అధికార ప్రతినిధి కృష్ణతేజ చెప్పారు. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్ పార్టీ నేతలు సమీర్, నిజామెద్దీన్‌తో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. పాత బస్తీలో ఎంఐఎం, బీజేపీ నేతలు ద్వేషపూరిత ప్రసంగాలతో లబ్ధిపొందుతున్నారని విమర్శించారు. పాతబస్తీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కాంగ్రెస్ కృషి చేస్తుందన్నారు. ఆ సమస్యలను సోషల్‌మీడియా ద్వారా ఎత్తి చూపుతామని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో మైనార్టీల పట్ల వివక్షకు గురౌతారని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్లక్ష్యం, అభివృద్ధి యువ తరం తమ బతుకులు బాగుపడాలంటే కాంగ్రెస్ పార్టీని ఆదరించాలి.మేము ఇతర వివరాలను త్వరలో పంచుకుంటాము.

నిమ్స్‌లో నేడు

ఆయుష్ వెల్నెస్ సెంటర్ ప్రారంభం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్ పంజగుట్టలోని నిమ్స్‌లో గురువారం ఆయుష్ వెల్నెస్ సెంటర్ ప్రారంభం కానున్నది. ఈ మేరకు బుధవారం వైద్యారోగ్యశాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. నేషనల్ ఆయుష్ మిషన్ సహకారంతో రాష్ట్ర ఆయుష్ ఈ సెంటర్‌ను అందుబాటులోకి తెచ్చింది. ప్రజలకు వైద్య ఖర్చులను తగ్గించేందుకు దీనిని నిమ్స్‌లో ఏర్పాటు చేశారు. ఆయుష్ వైద్య విధానాల్లో చికిత్స ఇక్కడ లభించనున్నది. ఆయుర్వేద, నేచురోపతికి సంబంధించిన పలు థెరపీలు ఇక్కడ అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.

బాధ్యతల్లో లేను...
ఏ విషయం తెలియదు

అభ్యర్థులను త్వరగా ప్రకటించాలి

- కాంగ్రెస్ పార్టీకి 70పైగా సీట్లు వస్తాయి
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అహంకారమే వారిని ఓడిస్తుంది : ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డి



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

బాధ్యతల్లో లేను..ఏ విషయం తనకు తెలియదని ఎంపీ ఎన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. కమ్యూనిస్టులతో కాంగ్రెస్ పొత్తు, సీట్ల కేటాయింపు, పార్టీ నేతలతో చర్చలు...తదితర అంశాలపై విలేకర్లు అడిగిన ప్రశ్నలకు ఉత్తమ్ పైవిధంగా సమాధానమిచ్చారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తోందని ధీమా వ్యక్తం చేశారు. పార్టీకి 70పైగా సీట్లు వస్తాయని చెప్పారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అహంకారపూరిత వైఖరే వారిని ఓడిస్తుందని చెప్పారు. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో పార్టీ నేతలు నగేష్ ముదిరాజ్, బొల్లు కిషన్ తదితరులతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు.

కాంగ్రెస్ ఉప్పెనలో బీఆర్ఎస్ కొట్టుకుపోతోందన్నారు. 'నేను హుజూర్‌నగర్ నుంచి పోటీ చేస్తున్నా... కోదాడ నుంచి పద్మావతి పోటీ చేస్తారు' అని పేర్కొన్నారు. ఈ నియోజకవర్గాల్లో మెజార్టీ 50వేల కంటే తగ్గదనీ, అంతకంటే మెజార్టీ తగ్గితే మళ్లీ రాజకీయాలు చేయబోనన్నారు. పార్టీ పోటీ చేయొద్దంటే చేయననీ, ఎంపీ ప్రతిపాదన వస్తే అప్పుడు ఆలోచిస్తానని తెలిప్పారు. టికెట్ల ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలనీ అధిష్టానాన్ని కోరారు. ఏఐసీసీ నిబంధనలు, ఉదయ్‌పూర్ డిక్లరేషన్ మేరకే టికెట్ల కేటాయింపులు ఉంటాయని ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు. కర్నాటకలో గృహలక్ష్మి పథకం ప్రారంభమైందన్నారు. కోటి మంది మహిళలకు నెలకు రూ. 2వేలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందన్నారు. 200 యూనిట్లు విద్యుత్ నిరుపేదలకు ఉచితంగా ఇస్తుందనీ, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, గృహలక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్నట్టు పేర్కొన్నారు.

అన్న భాగ్య స్కీమ్ నెలకు ఐదు కిలోల బియ్యం లేదంటే రూ. 170 రూపాయలు నెలకు ఇస్తుందన్నారు. రెండు నెలలు తిరగక ముందే ఐదు హామీల్లో నాలుగింటిని అమలు చేసిందని తెలిపారు. వచ్చే నెల నుంచి యువనిధి స్కీమ్ అమలు చేస్తామ న్నారు. హిమాచల్ ప్రదేశ్‌లో గెలిచిన వెంటనే పాత పెన్షన్ స్కీమ్ అమలు చేస్తున్నట్టు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం ఏ ఒక్క హామీని నిలబెట్టుకోలేదని విమర్శించారు.

మహారాష్ట్రలోనే అత్యధిక రైతుల ఆత్మహత్యలెందుకు?

మంత్రి హరీశ్ రావు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

దేశంలోనే అత్యధిక రైతుల ఆత్మహత్యలు మహారాష్ట్రలో ఎందుకు జరుగుతున్నాయని మంత్రి హరీశ్ రావు ప్రశ్నించారు. షోలాపూర్‌లో బీఆర్ఎస్ బహిరంగ సభ ఏర్పాటు కోసం బుధవారం ఆయన రెండు స్థలాలను పరిశీలించారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా పురాతన ఆలయంలో నిర్వహించిన రథయాత్రలో పాల్గొన్నారు. రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ వలె దేశం అభివద్ధి కావాలంటే కేసీఆర్ లాంటి నాయకులు అవసరమని తెలిపారు. ఇప్పుడున్న పరిపాలకులకు ప్రభుత్వాన్ని కాపాడుకోవడంపై ఉన్న శ్రద్ధ ప్రజా సంక్షేమంపై లేదని విమర్శించారు.

22 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి : ఏఐవైఎఫ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 22 వేల ఉపాధ్యాయ పోస్టులను ప్రభుత్వం భర్తీ చేయాలని ఏఐవైఎఫ్ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వలీ ఉల్లా ఖాద్రీ, ప్రధాన కార్యదర్శి కె ధర్మేంద్ర బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ ప్రకారం ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అయితే ఐదు వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామంటూ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రకటించడం దారుణమని విమర్శించారు. హేతుబద్ధీకరణను వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. ఆ పేరుతో ఒకే టీచర్‌ను ఇవ్వడం వల్ల అన్ని తరగతులను ఎలా బోధిస్తారని ప్రశ్నించారు. ఖాళీలన్నీ భర్తీ చేయకుంటే ప్రగతి భవన్, సచివాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

రెండో ఏఎన్‌ఎంలను క్రమబద్ధీకరించాలి : సీఎం కేసీఆర్‌కు చాడ లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో గత 15 రోజులుగా సమ్మె చేస్తున్న రెండో ఏఎన్‌ఎంల ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావుకు బుధవారం ఆయన లేఖ రాశారు. సమ్మె చేస్తున్న వారికి అక్రమంగా ఇస్తున్న నోటీసులను ఉపసంహరించి చర్చలకు ఆహ్వానించి వారి డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. షోకాజ్ నోటీసులివ్వడం అక్రమమనీ, కార్మిక హక్కులను హరించడమే అవుతుందని తెలిపారు.

"నిరంతరం వెలుగునిచ్చే సూర్యున్ని చూసి చీకటి భయపడుతుంది. అలాగే నిరంతరం కష్టపడేవాడిని చూసి ఓటమి భయపడుతుంది"



అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్





- బాపూజీ పాఠశాల కరస్పాండెంట్ నవ్వ ప్రభాకర్ రావు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా రక్షాబంధన్ (రాఖీ) పండుగ నిలుస్తుందని బాపూజీ హై స్కూల్ చైర్మెన్, కరస్పాండెంట్ నవ్వా ప్రభాకర్ రావు అన్నారు. రక్షాబంధన్ పురస్కరించుకుని బుధవారం జగద్గిరిగుట్ట పరిధి, వెంకటేశ్వర నగర్ లోని బాపూజీ హైస్కూల్ క్యాంపస్‌లో విద్యార్థు లు, ఉపాధ్యాయులు రాఖీ పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థినిలు విద్యార్థులకు, ఉపాధ్యాయునీయులు ఉపాధ్యాయులకు, కరెస్పాండెంట్ నవ్వా ప్రభాకర్ రావుకు రాఖీ కట్టి పండగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటితరం విద్యార్థులు పండగల విశిష్టతను తెలుసుకో వాలని, సంస్కృతి, సాంప్రదాయాలు పాటించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగిరెడ్డి, సత్యనారాయణ, రేణుక, జగదీష్ ,రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.





పెరుగుతున్న ధరలు, నిరుద్యోగంపై

దేశవ్యాప్తంగా సీపీఐ(ఎం) నిరసనలు

- దేశవ్యాప్తంగా సెప్టెంబర్ 1 నుంచి 7 వరకు..
- హైదరాబాద్‌లో 2న నిరసన
- జయప్రదం చేయాలి: ఎం.శ్రీనివాస్

నవతెలంగాణ-సిటీబ్యూరో

కేంద్రప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సెప్టెంబర్ 1 నుంచి 7వరకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అధిక ధరలు, నిరుద్యోగం, ఉపాధి కుదింపుతో కూలీల జీవితాలు ఆందోళనకరంగా మారాయని, ప్రజావ్య తిరేక విధానాలను అమలు చేస్తూ మరోవైపు కార్పొరేట్లకు, పెట్టుబడి దారులకు లక్షలకోట్ల రూపాయలను రాయితీ ఇస్తోందని గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ సెక్రెటరీ ఎం.శ్రీనివాస్ తెలిపారు. కేంద్రప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ హైదరాబాద్ సిటీలో 2న నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఎం.శ్రీనివాస్ స్పష్టం చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ఉపాధి అవకాశాలను దెబ్బతీస్తూ కార్పొరేట్ సంస్థలకు లాభాలు కట్టబెడుతోం దన్నారు. దేశంలో రోజురోజుకీ నిత్యావ సర సరుకుల ధరలు పెరుగుతు న్నాయన్నారు. దేశంలో కోట్లాది మంది ప్రజలు పేదరికంలో మగ్గుతు న్నారని, వీరిపై పన్నుల భారం పెంచి మరింత దారిద్ర్యంలోకి నెడు తున్నారని ఆవేదన



వ్యక్తం చేశారు. కేంద్రప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలతో పేదలు, సామాన్య మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. పేదలకు ఉచితంగా వైద్య సౌకర్యం కల్పించాలని, ఖాళీ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్ర మంలో ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.







కళలు దైనందిన జీవితంలో భాగం కావాలి

నవతెలంగాణ -కల్చరల్

కళలు దైనందిన జీవితం లో భాగం భాగం కావాలని రాజ్య సభ సభ్యుడు బీ. సీ జాతీయ నాయకుడు అర్. కృష్ణయ్య అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ గౌతం నగర్, పెండ్యాల నృత్య భారతి అకాడెమీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ నిర్వహణ లో అజాది కా అమృతోత్సవ్ కార్యక్రమం జ్యోతి నగర్ లోని కమ్యూనిటీ హాల్ లో జరిగింది. ఈ సందర్భంగా ఎనభై ఏండ్లు దాటిన వివిధరంగ ప్రముఖులను కృష్ణయ్యతో పాటు శాసన మండలి పూర్వ సభ్యుడు రామచంద్ర రావు తో కలసి సత్కరించారు. ప్రఖ్యాత నాట్య గురువు, కేంద్ర సంగీత నాటక అకాడమీ కి సభ్యురాలైన డాక్టర్ యస్.పీ.భారతి కి అభినందనలు తెలిపారు





సంపాదకీయం

'విద్వేష' బీజాలు

'పాపం పుణ్యం ప్రపంచమార్గం/ కష్టం సౌఖ్యం శ్లేషార్థాలూ/ ఏమీ ఎరుగని పూవుల్లారా, అయిదారేడుల పాపల్లారా!" అని మహాకవి శ్రీశ్రీ ప్రస్తావించిన అమాయక చూపుల పసివాళ్లే వాళ్లంతా! ఉపాధ్యాయులు ఏది చెబితే అది మనసుకు ఎక్కించుకునే స్వచ్ఛమైన తెల్ల కాగితాల్లాంటి మనసులు వాళ్లవి. అలాంటి చిన్నారులకు మంచి విద్యాబుద్ధులు నేర్పి, రేపటికి ఉత్తమ పౌరులను తీర్చిదిద్దటం పాఠశాలల ప్రాథమిక విధి. కానీ, బీజేపీ ఏలుబడిలో ఉన్న ఉత్తరప్రదేశ్‌లో తరచూ విద్యావనాలు విషవలయాలుగా వార్తలకెక్కుతున్నాయి. పిల్లల మధ్య సమానత్వం, సౌభ్రాతత్వం వెల్లివిరిసేలా పాటలూ, పాఠాలూ వల్లె వేయించాల్సిన ఉపాధ్యాయుల్లో కొందరు వక్రరీతిన వివక్షా బీజాలు నాటుతున్నారు. చెట్టపట్టాలు పట్టుకొని సమైక్య గీతాలు పాడుకోవాల్సిన పిల్లల మధ్య కుల, మత ఉన్మాదాలను జొప్పిస్తున్నారు. యూపీలోని ముజఫర్‌నగర్‌లో ఖుబ్బాపూర్ నేహా పబ్లిక్ పాఠశాలలో తాజాగా ఇలాంటి లజ్జాకరమైన సంఘటన చోటు చేసుకోవడం దేశాన్ని నివ్వెరపరిచింది. ఎక్కాలు సరిగ్గా అప్పగించలేదని రెండో తరగతిలో ఓ ముస్లిం బాలుడిని తోటి హిందూ బాలురతో రెచ్చగొట్టి మరీ కొట్టించిన ఉపాధ్యాయిని త్రిప్తాత్యాగి దుష్కృత్యం క్షమించరానిది. పదే పదే కొట్టించటం ఒక్కటే కాదు. ఆ సమయంలో ఆమె చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరం. ముస్లిం పిల్లలు బాగా చదవరని, వారి తల్లులు అసలు పట్టించుకోరని ఇష్టా రీతిన ఆమె వ్యాఖ్యానించటం- పిల్లల హృదయాల్లో మత వివక్షను నాటడమే అవుతుంది.

> ఏ వేదిక మీదైనా, ఏ రూపంలోనైనా బాలల్లో కుల మతోన్మాదాలను, వివక్షా విషబీజాలను నాటే వ్యక్తులను, సంస్థలను ప్రజలు మూకుమ్మడిగా వ్యతిరేకించాలి. మానవ సమాజం ఉన్నతంగా, ఉత్తమంగా పరిఢవిల్లాలంటే- స్వేచ్ఛ, సమానత్వం, సామరస్యం, సుహృద్భావం వెల్లివిరియాలి. నేహా పబ్లిక్ స్కూల్లో జరిగిన సంఘటన ఈ దేశ సహృదయులను ఎంతగా కలచివేసిందో- ఆ తరువాతి రోజు రైతు సంఘం నాయకులు, కొందరు గ్రామస్తులూ కలిసి, ఆ బాలురను కలగలిపి ఒకరినొకరు ఆలింగనం చేసుకునేలా సామరస్యం సమకూర్చిన దృశ్యం అంతగా ఆనందపరిచింది. ఇది కదా, మన దేశ సమైక్య సామరస్య సౌభ్రాతృత్వ సంస్కృతి అనిపించింది !



ఇది ఈ ఒక్క పాఠశాలకే, ఈ ఒక్క ఉపాధ్యాయినికే పరిమితమైన సంఘ టనగా చూడలేము. యూపీ విద్యా సంస్థల్లో అనేక సందర్భాల్లో, అనేక రూపాల్లో ఇలాంటి వివక్షాపూరిత ఆచరణలు కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నాయి. ఎన్ఆర్‌సీ ఆందోళనల సమయంలో ఓ స్కూల్లో జరిగిన సాంస్కృతిక కార్యక్రమంలో- నాటిక ప్రదర్శించిన చిన్నారి మీద, ఆమె తల్లి మీద కూడా రాష్ట్ర ప్రభుత్వం కేసు బనాయించింది. ఆ తల్లిని జైల్లోకి నెట్టింది. చాలా పాఠశాలల్లో ఛత్రపతి శివాజీ ఏకపాత్ర, నాటికల పేరిట ముస్లిం వ్యతిరేక భావాలు బలంగా ప్రచారం పొందుతున్నాయి. పాఠ్య పుస్తకాల్లో ముస్లిం పాలకుల, స్వాతంత్ర్య సమరయోధుల పాఠాలు తొలగించబడ్డాయి.

వివిధ ఆందోళనల సందర్భంలో గట్టిగా గొంతు వినిపించిన ముస్లిం విద్యార్థుల, నాయకుల ఇండ్లు బుల్డోజర్లతో కూల్చివేయబడుతున్నాయి. యోగి ప్రభుత్వం నెలకొల్పిన ఇలాంటి వాతావరణమే పసివాళ్ల సంచరించే, పౌరులుగా వికసించే విద్యావనాల్లోనూ ప్రవేశించి, విద్వేషం చిమ్ముతోంది.

పాఠశాలలో వివక్షను, విద్వేషాన్ని వెదజల్లిన ఉదంతంపై అంతగా స్పందించని యోగి ప్రభుత్వం - ఆ సంఘటనను సోషల్ మీడియాలో ప్రచారం చేశాడన్న నెపంతో ఆల్ట్ న్యూస్ సహ వ్యవస్థాపకుడు మహమ్మద్ జుబేర్‌పై మరోసారి కేసు నమోదు చేసింది. బాలుడి గుర్తింపును వెల్లడి చేశారని ఆ బాలుడి కుటుంబంతో ఎలాంటి సంబంధమూ లేని విష్ణుదత్ అనే వ్యక్తి చేసిన ఫిర్యాదు మేరకు బాలల సంరక్షణ చట్టం కింద కేసు బనాయించింది. వాస్తవానికి ఆల్ట్ న్యూస్‌లోకి రాకముందే ఆ వీడియో విస్తారంగా వైరల్ అయింది. కానీ, తన వెబ్‌సైట్ ద్వారా వాస్తవాలను ప్రపంచానికి చాటుతున్న జర్నలిస్టుపై కక్ష సాధింపు కోసం ఈ సందర్భాన్ని కూడా యోగి ప్రభుత్వం వాడుకోజూస్తోంది. జుబేర్‌పై కొన్నేండ్లుగా అనేక ఎఫ్ఐఆర్లు నమోదు చేసి, ఒక్కొక్క కేసులో వరసగా అరెస్టు చేస్తూ, భయపెట్టడమే ధ్యేయంగా యూపీ ప్రభుత్వం వ్యవహరిస్తోంది.

ఈ దురుద్దేశ ప్రయత్నాన్ని గతంలో సుప్రీం కోర్టు ఎత్తిచూపినా బీజేపీ పాలకులు తమ ద్వేషబుద్ధిని వదులుకోవడం లేదు. ఇటీవల మణిపూర్ అవమానవీయ సంఘటనల నేపథ్యంలోనూ అక్కడి బీజేపీ రాష్ట్ర ప్రభుత్వం ఇలాగే వ్యవహరించింది. నిందితులను పట్టుకొని శిక్షించటం కన్నా ఆ సంఘటనల గురించి దేశానికి తెలిసేలా వీడియో తీసిన వారిమీదనే తొట్టతొలిగా విరుచుకుపడింది. హత్య చేయడం కన్నా ఆ హత్యను చూసి, 'అయ్యోపాపం' అనటమే మహాపరాధం అన్నట్టుగా కమలనాథుల ధర్మం అఘోరిస్తోంది.

ఏ వేదిక మీదైనా, ఏ రూపంలోనైనా బాలల్లో కుల మతోన్మాదాలను, వివక్షా విషబీజాలను నాటే వ్యక్తులను, సంస్థలను ప్రజలు మూకుమ్మడిగా వ్యతిరేకించాలి. మానవ సమాజం ఉన్నతంగా, ఉత్తమంగా పరిఢవిల్లాలంటే- స్వేచ్ఛ, సమానత్వం, సామరస్యం, సుహృద్భావం వెల్లివిరియాలి. నేహా పబ్లిక్ స్కూల్లో జరిగిన సంఘటన ఈ దేశ సహృదయులను ఎంతగా కలచివేసిందో- ఆ తరువాతి రోజు రైతు సంఘం నాయకులు, కొందరు గ్రామస్తులూ కలిసి, ఆ బాలురను కలగలిపి ఒకరినొకరు ఆలింగనం చేసుకునేలా సామరస్యం సమకూర్చిన దృశ్యం అంతగా ఆనందపరిచింది. ఇది కదా, మన దేశ సమైక్య సామరస్య సౌభ్రాతృత్వ సంస్కృతి అనిపించింది !

అచ్ఛే దిన్ అంటే ఇదేనా మోడీజీ!



తీగల సాగర్
9490098055

దేశంలో రోజురోజుకీ నిత్యావసర సరుకుల ధరలు హద్దూ అదుపు లేకుండా పెరుగుతున్నాయి. బియ్యానికి రెక్కలొచ్చాయి. పప్పులు కొండెక్కాయి. కూరగాయలు, నూనెల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఉపాధి చట్టానికి కేటాయింపులు కుదించడంతో కూలీల బతుకులు ఆగమౌతున్నాయి. మహిళల జీవితాలు ఛిద్రమౌతున్నాయి. కుల, మత ఘర్షణలు తాండవిస్తున్నాయి. ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. ఉద్యోగాల్లేక నిరుద్యోగులు ఎదురు చూస్తున్నారు. దేశంలో కోట్లాది మంది ప్రజలు పేదరికంలో మగ్గుతున్నారు. పాలకులు వీరిపై పన్నుల భారం పెంచి మరింత దారిద్ర్యంలోకి నెడుతున్నారు. నిత్యావసరాల ధరలు 2014లో ఉన్న ధరలను పరిశీలిస్తే నేడు 50శాతం నుండి 200శాతం వరకు సరుకులు పెరిగాయి. కూరగాయల ధరలు ఈ నెలలోనే 37శాతం వరకు పెరిగాయి. పప్పులు 45శాతం పెరిగాయి. బియ్యం ధర కేజీ రూ.60లకు చేరింది. నిన్నటివరకు గ్యాస్ ధరలు రూ.1200 ఉంది. అయితే వచ్చే ఐదు రాష్ట్రాల ఎన్నికలు, లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని మోడీ నిన్న సిలిండర్‌పై రూ.200 తగ్గిస్తున్నట్టు ప్రకటించారు. వాస్తవానికి మోడీ అధికారంలోకి రాకముందు రూ.500 ఉన్న సిలిండర్ ఏకంగా రూ.1200కు పెరిగిన విషయం గమనంలో ఉంచుకోవాలి. పాల ధరలు కూడా అందనంత దూరంగా ఎగబాకుతున్నాయి. ఇదే అదునుగా వ్యాపారస్తులు కృత్రిమ కొరతను సృష్టించి ధరలు మరింత పెంచేశారు. ధరలు అదుపు చేయాల్సిన ప్రభుత్వం వారికి కొమ్ము కాస్తున్నది. దీనికి గోరుచుట్టుపై రోకటిపోటులా మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న జీఎస్టీ భారం తోడైంది. నిత్యావసర సరుకులపై 12-18శాతం పన్నులు వేయడంతో ధరల పెరుగుదల అనివార్యమైంది. పేద, మధ్య తరగతి ప్రజలు విద్య, వైద్యం కోసం వేలకోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోంది. అప్పులు చేస్తూ వడ్డీ కోరల్లో చిక్కుకుంటున్న దైన్యస్థితి నెలకొంది. కొంత మంది అప్పులు తీర్చలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నా ప్రభుత్వం పట్టించుకున్న దాఖలాలు లేవు.

సామాన్యులకు భారాలు...సంపన్నులకు రాయితీలు

అదే సందర్భంలో ప్రజల కొనుగోలుశక్తి దెబ్బతినే విధంగా ఉపాధి, ఆదాయం తగ్గింది. కరోనా తరువాత నేటికీ తిరిగి ఉపాధి అవకాశాలు మెరుగుపడలేదు. పట్టణాలలో వ్యాపారాలు, హోటళ్ళలో పనిచేసేవారు నిరుద్యోగులుగా మారారు. గ్రామీణ ప్రాంతంలో నేడు కొద్దో గొప్పో ఉపాధి దొరకుతుందంటే అది వామపక్షాల కృషితో వచ్చిన ఉపాధి హామీ చట్టం వల్లనే. దీన్ని కూడా ఎత్తివేయాలని కుట్రలు పన్నుతోంది నేటి బీజేపీ ప్రభుత్వం. కనీస జీవనాధారంగా ఉన్న ఈ చట్టానికి కేటాయింపులు తగ్గించారు. 2021-22లో రూ.98,468 కోట్లు, 2022-23లో రూ.89,400 కోట్లు, 2023-24లో రూ.60వేల కోట్లకు తగ్గించారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ఒక్క ఆధారం తగ్గడంతో 40శాతం ప్రజలు పౌష్టికాహారలోపంతో ఇబ్బందులు పడుతున్నారు. 57శాతం మహిళలు, 67శాతం పిల్లలు రక్తహీ నతతో బాధపడు తున్నారని మానవవనరుల అభి వృద్ధి సూచిక పేర్కొన్నది. పేదరికంలో ప్రపం చంలోని 121 దేశాలలో మన దేశం 107వ ర్యాంకులో ఉంది. 2016 నుండి మనదేశ ర్యాంకు పడిపోతూనే వున్నది. ఇప్పటికే 19శాతం గ్రామాల్లో మరుగు దొడ్ల సౌకర్యం లేదు. ఓ వైపు కనీసం ఉండటానికి గూడు కూడా లేని పేదలపై భారాలు వేస్తూ, ప్రజావ్యతిరేక విధా నాలను అమలు చేస్తూ మరోవైపు కార్పొరేట్లకు, పెట్టు బడిదారులకు లక్షల కోట్ల రూపాయలను రాయితీలిస్తున్నది.

ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలెక్కడ?

మన దేశంలో యువత 65శాతం వరకు వున్నారు. వీరికి ఉపాధి, ఉద్యోగం కరువై నిరుద్యోగులుగా తిరుగుతున్నారు. డిగ్రీలు, పిజీలు చదివిన వారు కూడా కూలి పనులకు వెళుతున్నారు. 2014 ఎన్నికల సందర్భంగా సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానని మోడీ హామినిచ్చారు. కానీ ఆచరణలో వున్న ఉద్యోగాలు ఊడిపోతున్నాయి.ఈ కాలంలో దాదాపు ఒక కోటి 50లక్షల మంది ఉద్యోగాలు కోల్పోయారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలే లక్షలాదిగా ఖాళీలున్నాయి. వాటిని భర్తీ చేయడానికి ప్రభుత్వం సిద్ధపడటం లేదు. దళిత, గిరిజన బ్యాక్‌లాగ్ పోస్టులు నింపడం లేదు. సైన్యంలో రిక్రూట్‌మెంట్ కొరకు యువత ఎదురు చూస్తున్న తరుణంలో అగ్నిపథ్ పేరుతో కాంట్రాక్ట్ ఉద్యోగాలను నింపాలని చూసింది. దీన్ని యువత పెద్దఎత్తున వ్యతిరేకించి, ఆందోళనలు చేసింది. అయినా మోడీ ప్రభు త్వం అమలు చేసింది. నేడు దేశంలో నిరుద్యోగం 10శాతం వరకు వున్నదని లెక్కలు చెపుతున్నాయి. ప్రయివేటు కంపెనీ లలో నిర్దాక్షిణ్యంగా ఉద్యోగులను తొలగిస్తున్నారు. దీంతో పాటు మోడీ సర్కార్ లేబర్‌కోడ్‌లు తెచ్చి కార్పొరేట్‌లకు రక్షణ కల్పిస్తున్నది. యువతే దేశానికి దిక్సూచి అని ప్రగల్భాలు పలుకుతున్న మోడీ ప్రభుత్వం యువతను నిర్వీర్యం చేస్తున్నది. వారి అసంతృప్తి మతోన్మాదంవైపు మళ్లించి చెలగాట మాడుతున్నది. దీనికితోడు దళిత, గిరిజన, మైనారిటీలకు కేటాయి ంచిన ఉప ప్రణాళిక నిధులను, సబ్సిడీలను 50శాతం వరకు తగ్గించింది. ఆ వర్గాలను సంతృప్తిపరడానికి రకరకాల పథకాలున్నాయని ఊకదంపుడు ఉపన్యాసాలతో మభ్యపెడుతున్నది ప్రభుత్వం. ఉపాధితోపాటు, ఆవాసాలు లేకుండా చేయడానికి చట్టాలను మారుస్తున్నది. వారి స్వాధీనంలో ఉన్న భూములను కార్పొరేట్ల హస్తగతం చేయడానికి ప్రయ త్నాలు చేస్తున్నది. ఈ కాలంలో అటవీహక్కుల చట్టానికి సవరణలు తెచ్చింది. భూసేకరణ చట్టానికి మార్పులు తెచ్చారు. నిర్వాసితులకు పరిహారం ఇవ్వకుండా తరిమేస్తోంది. విద్యా, వైద్యానికి దూరం చేస్తున్నది.



> నిత్యావసర సరుకుల ధరల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి. మార్కెటింగ్ వ్యవస్థను పటిష్టపరిచి, బ్లాక్‌మార్కెట్‌ను అరికట్టి, పేదలపై వేసిన పన్నుల భారాన్ని పూర్తిగా తగ్గించి కార్పోరేట్ సంస్థలపై ఆదాయపు పన్నును 50శాతానికి పెంచేందుకు చర్యలు తీసుకోవాలి. ఉపాధిహామీ పనులకు కేటాయింపులను మూడు రెట్లు పెంచి, విద్య, వైద్య సౌకర్యాలు ఉచితంగా అందించేందుకు, పేదలందరికీ ఆవాసాలు కల్పించేందుకు, కేంద్ర ప్రభుత్వ ఖాళీ ఉద్యోగాలను భర్తీ చేసేందుకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. ఈ డిమాండ్ల సాధనకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సెప్టెంబర్1-7 వరకు దేశవ్యాపితంగా జరిగే నిరసన ఉద్యమంలో రాష్ట్ర ప్రజలందరూ భాగస్వాములు కావడం ద్వారా కేంద్ర ప్రభుత్వ మెడలు వంచేందుకు సిద్ధమవ్వాలి.

మోడీ ప్రభుత్వం కార్పొరేట్ల పక్షమే..

ఉపాధి అవకాశాలను దెబ్బతీస్తూ కార్పోరేట్లకు లాభాలు కట్టబెడుతున్నారు. పన్నుల భారాన్ని పేదలపై పెద్దఎత్తున పెంచారు. పరోక్ష పన్నులు అనగా జీఎస్టీ, నిత్యావసర సరుకులపై సెస్సులు వేస్తున్నారు. దీని ద్వారా కేంద్ర ప్రభుత్వానికి 2022-23లో రూ.19.35 లక్షల కోట్ల ఆదాయం రాగా, 2023-24కు రూ.23.30 లక్షల కోట్లకు పెరిగింది. పరోక్ష పన్నులు 39శాతం నుండి 42.74శాతానికి పెంచారు. ధనికులపై వేసే ప్రత్యక్ష పన్నులు మాత్రం ఇతర దేశాలలో 35శాతం ఉండగా మన దేశంలో 25-28శాతం మాత్రమే విధిస్తున్నారు. ఇది ప్రత్యక్షంగా కార్పోరేట్లకు లాభాలు కట్టబెట్టడమే. అంతేకాక ఉపాధి కల్పించే ప్రభుత్వరంగ సంస్థలను తక్కువ ధరలకు కార్పోరేట్లకు అమ్మేసి రూ.లక్షల కోట్లు ఖజానాలో వేసుకుంటున్నారు. రిజర్వుబ్యాంకు మిగులు నిధులను పేదలకు ఉపయోగపడే పథకాలకు బదులుగా కార్పోరేట్లకు ఈ కాలంలోనే రూ.4.69 లక్షల కోట్లు కేంద్ర ప్రభుత్వం ద్వారా అందించారు.

బ్యాంకులలో లక్షల కోట్ల రూపాయల రుణాలు తీసుకుని ఎగవేసిన సంస్థలకు ప్రభుత్వం సహకరించడంతో వారు దేశం విడిచి వెళ్ళారు. బ్యాంకులు దివాళా తీశారు. ఇదిలా వుంటే దేశంలో 22శాతం సంపద ఒక్క శాతం కోటీశ్వరుల చేతుల్లో వున్నది. మరోవైపు 40శాతం సంపద కేవలం 20శాతం మంది వద్ద వున్నది. ఇదిలా వుంటే కేంద్ర ప్రభుత్వం ఇబ్బడిముబ్బడిగా అప్పులు చేస్తూ ప్రజలను అప్పుల్లోకి దించుతోంది. గత 67 ఏండ్లలో దేశం మొత్తం అప్పు 55.87లక్షల కోట్లు ఉండగా గత తొమ్మి దేండ్లలో మోడీ ప్రభుత్వం రూ.100 లక్షల కోట్లు ఎఫ్ఆర్‌బిఎం పరిధికి మించి అప్పు చేసింది. జీడీపీలో 40శాతానికి మించి అప్పు చేయకూడదనే నిబంధన వున్నా, నేడు 57శాతానికి చేరింది. ఈ అప్పుల వల్ల ప్రతి భారతీయుని తలపై ఒక లక్షా 10 వేల రూపాయల అప్పు కత్తిలా వేలాడుతున్నది.

తెలంగాణకు శుష్క వాగ్దానాలే..

రాష్ట్ర విభజన అనంతరం కేంద్రం తెలంగాణకు అనేక వాగ్దానాలు చేసింది.కాజీపేట రైల్వేకోచ్ ఫ్యాక్టరీ, పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయహోదా, బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ, నిజామాబాద్‌లో పసుపుబోర్డు, రాష్ట్రానికి గిరిజన యూనివర్సిటీ, రాష్ట్రంలో మూడు ఎయిర్ పోర్టులు, చేనేతపై జీఎస్టీ తొలగింపు వంటివి వున్నాయి. వాటి ఊసే లేదు.రాష్ట్ర విభజన సమస్యలు పెండింగులోనే వున్నాయి. నీటి వాటా కేటాయింపు నానుతూనే వున్నది. కేంద్రం తెలం గాణపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నది. ఇప్పటికే రాష్ట్రాల హక్కులను హరిస్తున్నది. అనేక సమస్యలతో పేదలు, సామాన్య మధ్యతరగతి ప్రజలు ఎదుర్కొంటున్న దుర్భర పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తక్షణమే ప్రజల డిమాండ్ల పరిష్కారానికి పూనుకోవాల్సిన అవసరం ఉంది. నిత్యావసర సరుకుల ధరల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి. మార్కెటింగ్ వ్యవస్థను పటిష్టపరిచి, బ్లాక్‌మార్కెట్‌ను అరికట్టి, పేదలపై వేసిన పన్నుల భారాన్ని పూర్తిగా తగ్గించి కార్పోరేట్ సంస్థలపై ఆదాయపు పన్నును 50శాతానికి పెంచేందుకు చర్యలు తీసుకోవాలి. ఉపాధిహామీ పనులకు కేటాయింపులను మూడు రెట్లు పెంచి, విద్య, వైద్య సౌకర్యాలు ఉచితంగా అందిం చేందుకు, పేదలందరికీ ఆవాసాలు కల్పించేందుకు, కేంద్ర ప్రభుత్వ ఖాళీ ఉద్యోగాలను భర్తీ చేసేందుకు చర్యలు చేప ట్టాల్సిన అవసరం ఉంది. ఈ డిమాండ్ల సాధనకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సెప్టెంబర్1-7 వరకు దేశవ్యాపితంగా జరిగే నిరసన ఉద్యమంలో రాష్ట్ర ప్రజలందరూ భాగస్వాములు కావడం ద్వారా కేంద్ర ప్రభుత్వ మెడలు వంచేందుకు సిద్ధమవ్వాలి.

> మన దేశంలో యువత 65శాతం వరకు వున్నారు. వీరికి ఉపాధి, ఉద్యోగం కరువై నిరుద్యోగులుగా తిరుగుతున్నారు. డిగ్రీలు, పిజీలు చదివిన వారు కూడా కూలి పనులకు వెళుతున్నారు. 2014 ఎన్నికల సందర్భంగా సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానని మోడీ హామినిచ్చారు. కానీ ఆచరణలో వున్న ఉద్యోగాలు ఊడిపోతున్నాయి.ఈ కాలంలో దాదాపు ఒక కోటి 50లక్షల మంది ఉద్యోగాలు కోల్పోయారు.



> పురుషాధిక్యత, హిందూత్వ విద్వేష ప్రచారం, మహిళను ఒక సరుకుగా పరిగణించే నయ ఉదారవాద వినిమయతత్వం నేటి భారతీయ స్త్రీపై ముప్పేట దాడిని చేస్తున్నాయి. ఈ మూడు వైపుల దాడినీ మొత్తం సమాజం యావత్తూ ఐక్యంగా ప్రతిఘటిస్తే తప్ప మగువకు రక్షణ ఉండదు.

రక్ష (?)-బంధనం

దేశంలో మళ్ళీ రాఖీ పండుగ జరుపుకోబోతున్నారు. అత్యధికులు ఈ రాఖీ పండుగ అనేది అన్నాచెల్లెళ్ళ బంధానికి, లేదా అక్క తమ్ముళ్ళ బంధానికి ఒక ప్రతీకగా పరిగణిస్తున్నారు. అందులో అభ్యంతరం పెట్టవలసినదేమీ లేదు. అయితే "భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరూ నా సోదరీసోదరులు...." అంటూ సాగే మన స్కూలు విద్యార్థుల ప్రతిజ్ఞ (ఇది ప్రతి రోజూ స్కూళ్ళలో జరుపుతారు) కులాలకు, మతాలకు అతీతంగా ఉన్న ప్రతిజ్ఞ. అయితే చాలా అరుదుగా మాత్రమే భిన్న మతాలకు చెందిన వారితో కలిసి రాఖీ పండుగ జరుపుతారు. ఇటీవల మణిపూర్‌లో జరిగిన అత్యంత విషాదకరమైన సంఘటనలు, ఇంకా కొనసాగుతున్న దాడులు ఒక ప్రత్యేకతను కలిగివున్నాయి. ఈ దాడులను మణిపూర్‌లో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం జమిలిగా దగ్గరుండి ప్రోత్సహించిన దాడులు. రాష్ట్ర పోలీసులు, కేంద్ర రిజర్వు ఆర్మీ దగ్గరుండి దాడులను పర్యవేక్షించాయి. కాని సుప్రీం కోర్టు గట్టిగా మందలించిన తర్వాత మాత్రమే మోడీ నామమాత్రంగా తన విచారాన్ని వ్యక్తం చేశారు. ఐతే, ఇప్పటికీ మణిపూర్ వెళ్ళడానికి ఆయనగారికి తీరుబాటు దొరకలేదు. పార్లమెంట్‌లో ఆ దుర్ఘటనలను ప్రస్తావించడానికి ఆయనకు నోరు రాలేదు.

ప్రధాని మోడీ, హోం మంత్రి అమిత్ షా ఇంకా బీజేపీ శ్రేణులు, ఆరెస్సెస్ గణాలు, బజరంగ్‌దళ్ బంధాలు, గోరక్షకులు, ఇంకా ఇంకా చాలా దళాలు రాఖీ పండుగను మాత్రం పెద్ద ఎత్తున జరుపుకోవడం ఖాయం. ముస్లిం పురుషుల "దుర్మార్గాల" నుంచి హిందూ స్త్రీలను కాపాడుకోవడం కోసమే ఈ పండుగ వచ్చిందని ఒక ప్రచారం కూడా చేస్తూంటారు. 2002లో గుజరాత్‌లో 3000 మంది ముస్లింలు నరమేధానికి బలైపోయిన సంగతి అందరికీ తెలుసు. అలా బలైనవారిలో అత్యధికులు మహిళలే. వారిని బలి తీసుకున్నది, అత్యాచారాలకు పాల్పడినది ఎవరు? హిందూత్వ దుండగులు కాదా? హిందూ మహిళలకు అవసరమైన రక్షణ తక్కిన మతాల మహిళలకు అక్కరలేదా? గత దశాబ్ద కాలంలో, ముఖ్యంగా మోడీ, యోగిల డబుల్ ఇంజన్ సర్కారు హయాంలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో మహిళలపై సాగిం చిన అత్యాచారాలు లెక్కలేనన్ని ఉన్నాయి. అత్యాచారాలకు బలైనవారిలో అత్యధికులు హిందూ మహిళలే (ముఖ్యంగా దళిత, బి.సి., గిరిజన తరగతులకు చెందినవారు). మరి ఈ మహిళలందరూ గతంలో తమ సోదరులకు రాఖీలు కట్టివుంటారు. అయినా వారికి రక్షణ ఎందుకు కరువైంది?

వెనకటికి ఒక అమాయకురాలైన మహిళ (పెద్ద కులానికి చెందిన మహిళ) తన ఇంటి పెరట్లో కొబ్బరి చెట్టుకు కాసిన బొండాలను ఎవరో దొంగలు ఎత్తుకుపోతున్నారని గమనించింది. తాను ధరించే మడిబట్టను ఎవరూ తాకరాదు గనుక అటువంటి ఒక మడిబట్టనే ఆ కొబ్బరి చెట్టుకు గనుక కడితే మడిబట్టను తాకకూడదు గనుక దొంగ వెనక్కిపోతాడని, తన చెట్టు కాపు భద్రంగా ఉంటుందని అనుకుందామె. ఆ విధంగానే ఒక మడిబట్టను కొబ్బరి చెట్టుకు కట్టింది. ఆ రాత్రి దొంగ రానే వచ్చాడు. కొబ్బరి బొండాలను జాగ్రత్తగా చప్పుడు చేయకుండా దింపాడు. ఆ మడిబట్టలోనే వాటినన్నింటినీ మూటగట్టాడు. చల్లగా జారుకున్నాడు. రాఖీ కట్టినంత మాత్రాన ఈ అగ్రవర్ణ, పురుషాధిక్య సమాజంలో, ముఖ్యంగా మనువాదాన్ని ప్రచారం చేసుకునే హిందూత్వ శక్తుల పాలనలో మహిళలకు రక్షణ దొరుకుతుందని నమ్మితే, మనదీ కొబ్బరి చెట్టుకు మడిబట్ట కట్టిన అమాయకురాలి గతే అవుతుంది. స్త్రీ చిన్నతనంలో తండ్రి రక్షణలో, వయస్సులో ఉన్నప్పుడు భర్త రక్షణలో, వృద్ధాప్యంలో కొడుకు రక్షణలో ఉండాలని మనువాదం చెప్పింది. స్త్రీకి స్వాతంత్ర్యం ఉండకూడదని నొక్కి చెప్పింది. ఎక్కడా స్త్రీలు తమను తాము కాపాడుకునేవిధంగా బల వంతులుగా తయారుకావాలని చెప్పలేదు. ఆరెస్సెస్ శాఖలు హిందూ స్త్రీలకు ఇతర మతాల వారి నుండి ప్రమాదం ఉందని పదే పదే చెప్తూనే వుంటాయి. కాని ఎక్కడా, ఎప్పుడూ ఆ స్త్రీలు తమ ఆత్మరక్షణ కోసం బలంగా ప్రతిఘటించే శక్తియుక్తులు సంపాదించుకోవాలని చెప్పవు. అటువంటి శిక్షణనూ ఇవ్వవు.

పురుషాధిక్యత, హిందూత్వ విద్వేష ప్రచారం, మహిళను ఒక సరుకుగా పరిగణించే నయ ఉదారవాద వినిమయతత్వం నేటి భారతీయ స్త్రీపై ముప్పేట దాడిని చేస్తున్నాయి. ఈ మూడు వైపుల దాడినీ మొత్తం సమాజం యావత్తూ ఐక్యంగా ప్రతిఘటిస్తే తప్ప మగువకు రక్షణ ఉండదు. అటువంటి ఐక్యతకు, ప్రజలు తమ విముక్తి కోసం సాగించే పోరాటాలకు విడదీయలేని బంధం ఉంది. వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటపు అనుభవాలు ఆ విషయాన్ని మనకు స్పష్టం చేస్తాయి. వెట్టి నుండి విముక్తి సాధించడానికి చేసిన పోరాటమే తెలంగాణ రైతు మహిళలను భూస్వాముల అత్యాచారాల నుండి విముక్తి చేసింది. ఆ పోరాటంలో మహిళలు ఎంత వీరోచితంగా పోరాడారో కామ్రేడ్ మల్లు స్వరాజ్యం అనుభవాలు మనకు తెలియజెప్తాయి. మహారాష్ట్ర ఆదివాసీల తిరుగుబాటు (గోదావరి లోయ ఆదివాసుల పోరాటం) వీర వనిత గోదావరి పెరులేకర్ నాయకత్వంలో నడిచింది. ఈ తరహా ఉద్యమాలు స్త్రీలలో ఆత్మస్థైర్యాన్ని నింపాయి. మరొకవైపు పురుషులలో మహిళల పట్ల గౌరవాభిమానాలను, మర్యాదను పెంచాయి. అటువంటి ఉద్యమాలను ఐక్యంగా నిర్వహించడానికి సంకేతంగా ఏదైనా పండుగ జరుపుకుంటే అర్థం చేసుకోవచ్చు. రాఖీ పండుగ నాడు కూడా అభ్యుదయ శక్తులు...కులాలతో, మతాలతో నిమిత్తం లేకుండా అందరూ దోపిడీ నుండి, పురుషాధిక్యత నుండి విముక్తికి ప్రతిన పూనుతూ రాఖీ కార్యక్రమం నిర్వహించవచ్చు. గతంలో యువ జన, మహిళా సంఘాలు సంయుక్తంగా ఈ తరహా కార్యక్రమాలు దేశ సమైక్యతకు ప్రమాదం వాటిల్లిన సందర్భాలలో నిర్వహించాయి. హిందూత్వ శక్తులు పురుషాధిక్యతను, విద్వేషాన్ని రెచ్చగొట్టేందుకు ఈ పండుగను వాడుకుంటాయి. దానికి భిన్నంగా మహిళా విముక్తి లక్ష్యంగా, లౌకిక సమైక్యతతో, పోరాట స్ఫూర్తితో అభ్యుదయ ఉద్యమాలు ఈ సందర్భాన్ని ఉపయోగించుకోవాలి.

- ఎం.వి.ఎస్. శర్మ

> ఒకవైపు ప్రజాసేవ పేరుతో ఐదేండ్లు పాలకులైన వారికి పెన్షన్లు, మరోవైపు 30 సంవత్సరాల పైబడి ఉద్యోగ సేవలందించిన వారికి నో పెన్షన్ ఇదేనా మీరు చెప్పే ఫ్రెండ్లీ ప్రభుత్వమంటే? రేపో మాపో పీఆర్సీ, ఐ ఆర్ ప్రకటన అనే లీకులు ఇస్తూ కాలం వెళ్ళదీస్తుంది నిజం కాదా! రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉద్యోగ, ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్(సమస్య)లను పరిష్కరించాలి. పీఆర్సీ కమిటీ వేయాలి. 1 జులై2023 నుంచి ఐఆర్ అమలు చేయాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సీపీఎస్‌ను రద్దు చేయడంలో ద్వంద్వ నీతిని వీడి ఓపిఎస్‌ను పునరుద్ధరించాలి.

ఫ్రెండ్లీ గవర్నమెంటే కదా! ఓపీఎస్‌పై కాలయాపనేలా?



మేకిరి దామోదర్
9573666650

ప్రభుత్వాలకు ప్రజలకు అనుసంధానంగా ఉంటూ, ప్రభుత్వ పథకాల(విధానాల)ను ప్రజలకు చేరవేస్తుండే వారే ప్రభుత్వ ఉద్యోగులు. ప్రజలకు ప్రభుత్వాలకు వారధిలా ఉంటూ ఎప్పటికప్పుడు ప్రభుత్వాల పనితీరుకు అద్దం పట్టే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగ, ఉపాధ్యాయుల పరిస్థితి నేడు దయనీయంగా ఉంది. రాబోయే నాలుగు నెలల్లో మన రాష్ట్ర ప్రభుత్వ గడువు, పదినెలల్లో కేంద్ర ప్రభుత్వ గడువు తీరిపోయి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తమ అపరిష్కృత సమస్యల సాధనకు ఇదే చివరి(తగిన) సమయమని ఉద్యోగులు భావిస్తున్నారు. ఈ తరుణంలోనే ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ఆందోళనబాట పడుతున్నాయి. ఆ మేరకు ఉమ్మడి ఐక్య ఉద్యమ కార్యక్రమాన్ని తీసుకొని దశల వారీగా ముందుకు వెళుతున్నాయి. ముఖ్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యా, ఉపాధ్యాయ, ఉద్యోగ వ్యతిరేక విధానాలను ఎండగడుతూ యుఎస్‌పిసి (ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ) పోరాట కార్యక్రమాలు చేస్తున్నది. మొదటి దశలో జూలై 18,19 తేదీల్లో మండల కేంద్రాల్లో బైక్ ర్యాలీలు తీసింది. అలాగే రెండవ దశలో ఆగస్టు12న జిల్లా కేంద్రాల్లో ర్యాలీలు, ధర్నాలు చేసింది. మూడో దశలో 1 సెప్టెంబర్ పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా చలో హైదరాబాద్ (ఇందిరాపార్కు వద్ద మహాధర్నా)ను యుఎస్‌పిసి నిర్వహించ తలపెట్టింది. దీనికంటే ముందే గతంలో అనేక ఉద్యమాలు, పోరాటాల మూలంగా సాధించుకున్న హక్కులను కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను పరిగణనలోకి తీసుకొని నేడు అన్ని సంఘాలు ఐక్యఉద్యమాలకు సంఘటితంగా సమస్యల సాధనకు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు వివిధ సంఘాల ఐక్యవేదిక నాయకుల వద్దకు యుఎస్‌పిసి చొరవ తీసుకొని వెళ్ళి కలిసింది.

ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ఉమ్మడి జేఏసీ ఏర్పాటు కోసం కలిసి రావాలని కోరడం జరిగింది. కాని నేటికీ వారు నిర్ణయం తెలపలేదని తెలుస్తోంది. సగటు ఉద్యోగ, ఉపాధ్యాయులు మాత్రం పెరిగి పోతున్న నిత్యావసర వస్తువుల ధరలు, ప్రభుత్వాల పన్నులు, సెస్సుల బాదుడుకు తోడుగా పెండింగ్లో ఉన్న ఏ ఒక్క సమస్య కూడా నేటికీ పరిష్కారం కాకపోగా, ఒకటో తారీఖునే వచ్చే వేతనాలు నెల చివరి వరకు రాక పోవడంతో అది ఒక డిమాండ్‌గా చేయాల్సిన దుర్భర పరిస్థితులు దాపురించాయని ఆందోళన చెందుతున్నారు. ప్రతి నెల మొదటి తేదీన వేతనాలు పడేలా ఉమ్మడి రాష్ట్రంలో పోరాడి సాధించుకున్న హక్కు గత కొన్నాళ్లుగా ఏనాడు, ఏ నెలలో పొందిన దాఖలాలు లేవు. ఉద్యోగులకు వేతనాలే ప్రధాన ఆదాయ వనరు గనుక ఆ పూచీకత్తుతో ఇంటికో, వాహనానికో, వ్యక్తిగత రుణమో, పిల్లల చదువుల కోసమో చేసిన అప్పుల ఈఎంఐలు చెల్లించకపోవడంతో బ్యాంకులో సిబిల్ స్కోర్ పడిపోతుంది. బయట అప్పు అడగలేక ఆత్మన్యూనతతో ఉద్యోగ, ఉపాధ్యాయులు కాలం వెళ్ళ దీస్తుంది నిజంకాదా!. తెలంగాణ ధనిక రాష్ట్రమని, మిగులు బడ్జెట్, ఫ్రెండ్లీ గవర్నమెంట్ అంటూ ప్రచార గొప్పలే కాని వాస్తవం అందుకు విరుద్ధంగా ఉంది. ఇది వాస్తవం కాదా! ట్రెజరీల్లో ఆమోదం పొందిన వివిధ రకాల బిల్లులు నెలల తరబడి పెండింగులో ఉన్నాయి. అంతేకాదు ఉద్యోగుల జీవితకాలం పొదుపు చేసుకున్న జిపిఎఫ్, టీఎస్జిఎల్ఐ క్లైములు, పెన్షనర్ బెనిఫిట్స్, పీఆర్సీ బకాయిలు తదితర బిల్లులు రావడం లేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక మొదటి పీఆర్సీ గడువు 30 జూన్ 2023 తో ముగిసినా.. పూర్తిస్థాయిలో ఆ ఒప్పందాలు అమలు జరగలేదు. గత పీఆర్సీ లోనే 22 నెలల ఆర్థిక ప్రయోజనాలు నష్టపోయిన తీరు, మిగిలిన బకాయిలు రాని అను భవంతోనైనా వెంటనే 1జులై 2023 నుండి మధ్యంతర భృతి సాధించుకోవడంతో పాటు, పీఆర్సీ కమిటీ వేసేలా ఒత్తిడి తేవాల్సి ఉంది. అధికారంలో ఎవరు ఉన్నా వారికి అనుకూలంగా వ్యవహరిస్తూ ఉద్యోగుల హక్కులకు భంగం కలిగిస్తున్న తీరు ఈమధ్య ఎక్కువవుతుందని సగటు ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆవేదన చెందుతూ, ఉద్యోగ సంఘాల నాయకులపై గుర్రుగా ఉన్నారు.

గత కాలంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకుల నిస్వార్థ సేవ, పోరాటాలు, త్యాగాల వల్ల సాధించుకున్న హక్కులు ఒక్కొక్కటిగా సంఘాల నాయకుల ఉదాసీన వైఖరి మూలంగా కోల్పోవాల్సి వస్తుందంటూ ఆవేదన చెందుతున్నారు. సంఘ నాయకులుగా, ఎమ్మెల్సీలుగా బాధ్యతల్లో ఉన్నవారు, ఉద్యోగ, ఉపాధ్యాయుల సమ స్యలను ప్రభుత్వ దష్టికి తీసుకు వెళ్లి పరిష్కరించాల్సిన వాళ్లు? వారి స్వార్థ ప్రయోజనాల కోసం ఉద్యోగ, ఉపాధ్యా యుల ఆత్మగౌరవాన్ని, పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను పణంగా పెట్టడం చూస్తుంటే బాధగా ఉందని పెన్షనర్లు, అనుభవజ్ఞులు నిర్ఘాంత పోవుచున్నారు. నాడు ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం పాలన (ఎన్టీఆర్ ముఖ్యమంత్రి) కాలములో ఉద్యోగ, ఉపాధ్యాయుల వ్యతిరేక విధానాలకు పాల్పడినప్పుడు ఉమ్మడి ఉద్యమం చేసి స్ట్రైక్‌ను (సమ్మెకు పిలుపునిచ్చి) ప్రకటించి న్యాయమైన హక్కలను సాధించుకుని సమస్యలను పరిష్కరించుకున్నారు. ఆ తరువాత కాంగ్రెస్ పార్టీ (ముఖ్య మంత్రి రాజశేఖర్ రెడ్డి) కాలంలో వారు అదేవిధంగా వ్యవహరిస్తే అదే తీరుగా ఉమ్మడి ఐక్య కార్యాచరణతో హక్కులను సాధించుకున్నారు. పెండింగ్ సమస్యలను పరిష్కరించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యోగ, ఉపాధ్యాయుల పాత్ర గణనీయమైనదని, మరువలేనిదని నాడు పలికిన ఉద్యమ నాయకులే నేడు పాలకులైన వేళ కూడా ఉద్యోగ, ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలను చూస్తుంటిమి కదా!అని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఒక్కతాటి పైకి వచ్చి ఉమ్మడి కార్యాచరణతో సాగాల్సిన సమయంలో మీనమేషాలు లెక్కిస్తూ, ఉదాసీనంగా ఉన్నారు. ఇది ప్రభుత్వాల మేలు కోసమా! ఉద్యోగుల బాగు కోసమా!! ఈ ద్వంద్వ విధానాలు ఎంత మాత్రం ఉద్యోగ, ఉపాధ్యాయులకు మేలు చేయవు గాక చేయవు.



ఒకవైపు ప్రజాసేవ పేరుతో ఐదేండ్లు పాలకులైన వారికి పెన్షన్లు, మరోవైపు 30 సంవత్సరాల పైబడి ఉద్యోగ సేవలందించిన వారికి నో పెన్షన్ ఇదేనా మీరు చెప్పే ఫ్రెండ్లీ ప్రభుత్వమంటే? రేపో మాపో పీఆర్సీ, ఐ ఆర్ ప్రకటన అనే లీకులు ఇస్తూ కాలం వెళ్ళదీస్తుంది నిజం కాదా! రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉద్యోగ, ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్(సమస్య)లను పరిష్కరించాలి. పీఆర్సీ కమిటీ వేయాలి. 1 జులై2023 నుంచి ఐఆర్ అమలు చేయాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సీపీఎస్‌ను రద్దు చేయడంలో ద్వంద్వ నీతిని వీడి ఓపిఎస్‌ను పునరుద్ధరించాలి. గత ఒప్పందంలోని పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి. బదిలీలు, పదో న్నతులు, హెల్త్‌కార్డులు.. ఇలా ఉద్యోగ, ఉపాధ్యాయుల సమ స్యలు గుట్టలు గుట్టలుగా పేరుకుపోతున్న వేళ.. ఇన్నాళ్ళ ఉద్యో గుల, ఉపాధ్యాయుల బాధ్యతాయుతమైన సేవల మూలంగా ప్రభుత్వానికి పేరు ప్రతిష్టలు,అవార్డులు వచ్చాయని మాటలు చెప్పడమే కాకుండా ఎన్నికలు సమీపిస్తున్న వేళ (నోటిఫికేషన్) రాకముందే అన్ని సమస్యలు పరిష్కరించేలా వెంటనే ఉత్తర్వులు విడుదల చేయాలి. అవి కార్యరూపం దాల్చాలి. ఉద్యోగ, ఉపాధ్యాయులను ప్రజల నుండి వేరు చేసేలా దేశంలోనే ఎక్కువగా జీతాలు ఇస్తున్నామనే ప్రచారం ప్రభుత్వాలకు ఏమాత్రం మంచిది కాదు. ఇప్పటికైనా ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం నాయకులు, ఎమ్మెల్సీలు మిమ్ముల్ని మోస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడంలో చొరవ చూపాలి. ఇది కనీస బాధ్యతని మరువరాదు. పాలకులు బేషజాలకు పోకుండా వెంటనే ఉద్యోగ,ఉపాధ్యాయుల సమావేశం ఏర్పాటు చేసి ధర్నాలు, ర్యాలీలకు వెళ్లకుండా చర్చల ద్వారా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాల్సిన కనీస బాధ్యతను గుర్తెరగాలి.

(సెప్టెంబర్ 1 పెంషన్ విద్రోహ దినం)

> ఇన్నాళ్ళ ఉద్యోగుల, ఉపాధ్యాయుల బాధ్యతాయుతమైన సేవల మూలంగా ప్రభుత్వానికి పేరు ప్రతిష్టలు,అవార్డులు వచ్చాయని మాటలు చెప్పడమే కాకుండా ఎన్నికలు సమీపిస్తున్న వేళ (నోటిఫికేషన్) రాకముందే అన్ని సమస్యలు పరిష్కరించేలా వెంటనే ఉత్తర్వులు విడుదల చేయాలి. అవి కార్యరూపం దాల్చాలి. ఉద్యోగ, ఉపాధ్యాయులను ప్రజల నుండి వేరు చేసేలా దేశంలోనే ఎక్కువగా జీతాలు ఇస్తున్నామనే ప్రచారం ప్రభుత్వాలకు ఏమాత్రం మంచిది కాదు.

తొలిమెట్టు తరహాలో 'ఉన్నతి'

హైస్కూల్ విద్యార్థులకు అమలు

- 6-9 తరగతి విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపే లక్ష్యం
- 82 మంది ప్రధానోపాధ్యాయులకు శిక్షణ పూర్తి
- నాలుగు విడుతల్లో 2500 మంది ఉపాధ్యాయులకు ట్రైనింగ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

తొలిమెట్టు తరహాలో విద్యాశాఖ మరో కార్యక్రమం ఉన్నతికి శ్రీకారం చుట్టింది. ఇప్పటివరకు ప్రాథమిక స్థాయి విద్యార్థులపై దృష్టిపెట్టిన విద్యాశాఖ ఇకపై ఉన్నత పాఠశాల విద్యార్థుల్లో అభ్యాసన సామర్థ్యాలు పెంపొందించాలని ఈ విద్యాసంవత్సరం 6 నుంచి 9 తరగతుల విద్యార్థులకు ఉన్నతి కార్యక్రమాన్ని రూపొందించింది. ఈ కార్యక్రమ అవశ్యకత, లక్ష్యాలు, విధివిధానాలు, వాచకాలు, బోధనా ప్రణాళికలు తదితర అంశాలపై పూర్తి అవగాహన కోసం ప్రధానోపాధ్యాయులు, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు శిక్షణ ఇప్పిస్తోంది. ఇప్పటికే హెచ్ఎంలకు అవసరమైన శిక్షణ పూర్తిచేయగా.. మరో నాలుగు విడుతల్లో ఉపాధ్యాయులకు ట్రైనింగ్ ఇప్పించనున్నారు.

కరోనా అనంతర పరిస్థితుల్లో విద్యార్థులు సామర్థ్యాలను సాధించడంలో వెనుకబడి ఉన్నట్టు వివిధ సర్వేలు చెబుతున్నాయి. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే విద్యార్థులు పై తరగతులకు వెళ్లడం తప్పితే.. వారిలో అభ్యసన సామర్థ్యాలు, అకడమిక్ పరంగా స్టాండర్డ్స్ పొందలేరు. వీటిని అధిగమించడానికి 'ఉన్నతి' కార్యక్రమం దోహదపడనుంది. ఇందుకోసం ఇప్పటికే రాష్ట్రస్థాయిలో హైదరాబాద్ జిల్లాకు చెందిన నలుగురు రిసోర్స్ పర్సన్‌లు శిక్షణ తీసుకోగా.. వారు జిల్లాలోని 182 హెడ్‌మాస్టర్లకు రెండు విడతల్లో ఈనెల 21 నుంచి 28 వరకు శిక్షణ ఇచ్చారు. జిల్లాలోని 16 మండలాల(24జోన్ల)కు సంబంధించి తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ మీడియం కలిపి 48 మంది టీచర్లు ట్రైనింగ్ పూర్తిచేసుకోగా.. వారంతా నాలుగు దశల్లో 2500 ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వనున్నారు. జిల్లాలోని వివిధ మండలాల్లో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో సబ్జెక్టుకు వంద మంది చొప్పున మొదటి విడత ఈనెల 29,30, సెప్టెంబర్ 01 తేదీల్లో, రెండో విడుత వచ్చే నెల 2,4,6 తేదీల్లో, మూడో విడుత 11,12,13 తేదీల్లో, నాలుగో విడుత 14,15,16 తేదీల్లో ఉర్దూ మీడియం వారికి ట్రైనింగ్ పూర్తి చేయనున్నారు. హైదరాబాద్ జిల్లాలో మొత్తం 182 ఉన్నత పాఠశాలలుండగా.. వీటి పరిధిలో 38 వేల మంది విద్యార్థులు విద్యనభ్య సిస్తున్నారు. అలాగే దాదాపు 2500 మంది ఉపాధ్యాయులు ఇందులో భాగస్వాములు కానున్నారు.

'ఉన్నతి' లక్ష్యం ఇదే..

పాఠశాల విద్య పూర్తయ్యేసరికి విద్యార్థులందరూ భాషలో మౌలిక సామర్థ్యాలను చదవడం, రాయడంతోపాటు సామర్థ్యాల వారీగా అభ్యసన ఫలితాలను సాధించడమే ఉన్నతి ఉద్దేశం. నాన్ లాంగ్వేజెస్‌లో పాఠానికి అవసరమైన పూర్వ భావనలు, పలు అంశాలపై అవగాహన కలిగించే ఆయా సబ్జెక్టులకు సంబంధించిన అభ్యసన ఫలితాలను పెంపొందించడమే ఈ కార్యక్రమ లక్ష్యం. అప్పుడే గుణాత్మక విద్యను సాధించనట్టుగా భావించవచ్చు.

ప్రణాళిక ప్రకారం ముందుకు..

ఉన్నతి కార్యక్రమం 6 నుంచి 9వ తరగతి విద్యార్థుల కోసం నిర్దేశించింది. ఇందులో భాగంగా విద్యార్థులకు ప్రారంభంలోనే బేస్ లైన్ టెస్ట్ నిర్వహిస్తారు. అందుకోసం ప్రశ్నాపత్రం రూపొందించి పిల్లల స్థాయిని గుర్తించి నమోదు చేస్తారు. అనంతరం స్థాయికి అనుగుణంగా బోధన ప్రణాళికలను రూపొందించుకుని వార్షిక ప్రణాళిక, పాఠ్య ప్రణాళిక, పీరియడ్ ప్రణాళిలను సిద్ధం చేసుకుంటారు. 45 నిమిషాల బోధనా పీరియడ్‌ను సోపానాల ప్రకారం అర్థవంతంగా పఠనోత్సవాన్ని నిర్వహిస్తారు. పిల్లల స్థాయికి అనుగుణంగా బోధనా ప్రక్రియలు, వ్యూహాలను రచించుకుంటారు. భాషా సబెక్టులతో పాటు నాన్ లాంగ్వేజెస్ బోధనలో కూడా కొంత సమయాన్ని ప్రతి పీరియడ్‌లో పిల్లలతో చదివించడానికి కేటాయిస్తారు. సబ్జెక్టుల వారీగా నిర్దేశించిన సామర్థ్యాలను పరీక్షించి పిల్లల ప్రగతిని ఒక రిజిస్టర్‌లో నమోదు చేస్తారు. హెచ్ఎంలు నెల వారీగా నిర్వహించే పాఠశాల స్థాయి సమీక్షా సమావేశానికి హాజరై పిల్లల ప్రగతిని చర్చిస్తారు. స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు, సమీక్షా సమావేశాల్లో ఉపాధ్యాయుల పనితీరును అంచనా వేసి వారికి మార్గదర్శనం చేస్తారు.

'ఉన్నతి' విజయవంతం కోసం కృషి చేస్తాం :

ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఉన్నతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేస్తాం. ఇందుకోసం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు శిక్షణ ద్వారా పూర్తి అవగాహన కల్పిస్తాం. విద్యార్థుల పరిస్థితిని అంచనా వేస్తూ.. నిరంతరం పర్యవేక్షించి ఉత్తమ ఫలితాలు సాధించేలా పనిచేస్తాం.

ఆర్.రోహిణీ, డీఈవో, హైదరాబాద్

సీఎంను కలిసిన చెన్నమనేని



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

వేములవాడ ఎమ్మెల్యే, వ్యవసాయరంగ ప్రభుత్వ ప్రధాన సలహాదారు డాక్టర్ చెన్నమనేని రమేశ్‌బాబు బుధవారం ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావును మర్యాద పూర్వకంగా కలిశారు. తనను ప్రభుత్వ సలహాదారుగా నియమించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా చెన్నమనేని మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో వ్యవసాయరంగం సంక్షోభాన్ని అధిగమించిందని అన్నారు.

రాఖీ శుభాకాంక్షలు

అన్నా చెల్లెళ్ళు, అక్కా తమ్ముళ్ల అనురాగ బంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ బంధన్ (రాఖీ పౌర్ణమి) పండుగ సందర్భంగా ప్రజలకు ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ బంధాలు, రక్త సంబంధాల్లోని ఔన్నత్యం, మానవ సంబంధాల్లోని పరమార్థాన్ని రాఖీ పండుగ తెలియజేస్తుందని అన్నారు.

బీజేపీతో రాజ్యాంగ పునాదులకే ప్రమాదం

- ముస్లింలీగ్, హిందూ మహాసభ, ఆర్ఎస్ఎస్‌తో మతవిద్వేషాలు
- లౌకిక భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి : '70ఏళ్ల సెక్యులరిజం- తీరుతెన్నులు' పై సదస్సులో ప్రొ. రాం పునియాని



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీజేపీ,ఆర్ఎస్ఎస్‌తో భారత రాజ్యాంగ పునాదులకే ప్రమాదం వాటిల్లిందని ప్రముఖ రచయిత, జెఎన్‌యు అధ్యాపకులు ప్రొ. రాం పునియాని అన్నారు. పక్కా పథకం ప్రకారం ఆయా సందర్భాలనుబట్టి మనుస్మృతి అమలు చేస్తున్నారని చెప్పారు. భవిష్యత్తులో ఈ ప్రమాదం దేశాన్ని కబళించకముందే లౌకిక శక్తులు ఒక్కటై వారి ఆగడాలను అడ్డుకోవాలని సూచించారు. స్వాతంత్ర్యానికి ముందు దేశాన్ని పాలించిన సంస్థానాదీశులు, రాజులు, స్వాతంత్ర్యోద్యమ నాయకులకు సైతం మతం ముసుగు తొడిగి బీజేపీ రాజకీయం చేశారని విమర్శించారు. ప్రజల మెదడుల్లో విషం నింపుతున్నారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీని ఓడించేందుకు కార్మిక, కర్షక, విద్యార్థి, ఆదివాసీ, మహిళలు, మేధావులు... దేశ క్షేమాన్ని ఆకాంక్షించే వర్గాలన్ని కలిసి ఒకేతాటిపైకి రావాలని ఆయన పిలుపునిచ్చారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రం, మన మంచి పుస్తకం ఆధ్వర్యంలో బుధవారం ఎస్వీకేలో "70 ఏళ్ల సెక్యులరిజం - తీరు తెన్నులు" అనే అంశంపై సదస్సు జరిగింది. ఎస్వీకే మేనేజింగ్ కార్యదర్శి ఎస్.వినయకుమార్ అధ్యక్షత వహించగా కొండూరు వీరయ్య సమన్వయం చేశారు. ముఖ్య వక్త ప్రొ.రాం పునియాని మాట్లాడుతూ, మతతత్వ శక్తుల కుటిల రాజకీయాలతో లౌకిక స్ఫూర్తికి జరుగుతున్న నష్టాన్ని వివరించారు.

స్వాతంత్ర్యానికి ముందు, తర్వాత భారతదేశంలో సమ్మిళిత సంస్కృతులున్నాయని చెప్పారు. కానీ, బీజేపీ ఆర్ఎస్ఎస్ ప్రచారం అందుకు భిన్నంగా ఉందన్నారు. భగత్ సింగ్, అంబేద్కర్, మహాత్మా గాంధీ సెక్యులరిజం కోసం పాటు పడితే...ముస్లిం లీగ్, హిందూ మహాసభ, ఆర్ఎస్ఎస్ మత విద్వేషాలు రేపాయని రాం పునియాని పేర్కొన్నారు. భారత తొలి ప్రధాని నెహ్రూ హయాంలోనే దేశంలో సాగునీటి ప్రాజెక్టులు, పరిశ్రమలు, విద్యా సంస్థలు, శాస్త్ర సాంకేతిక పరిశోధనా సంస్థలు ప్రారంభించారని గుర్తు చేశారు. నెహ్రూతో వల్లభాయ్ పటేల్ సోదర భావంతో ఉండేవారన్నారు. పూర్వం రాజ్యాల మధ్య యుద్ధం అధికారం, స్త్రీ వ్యామోహం కోసమే జరిగాయి తప్ప హిందు - ముస్లిం వైరం కాదని స్పష్టం చేశారు. శివాజీ అంగరక్షకుల్లో, సైన్యంలో మెజార్టీగా ముస్లింలే ఉన్నారని చెప్పారు. ఔరంగజేబు సైన్యాధ్యక్షుడు హిందువేనని ఆయన పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్‌కు మహిళలు, దళితులు, మైనార్టీలంటే గిట్టదని అందుకే ఆ వర్గాలపై దాడులు చేస్తున్నారని చెప్పారు. ఆవు, గుళ్ల చుట్టూ బీజేపీ రాజకీయం చేస్తున్నదని, లవ్ జిహాద్ అంటూ ముస్లింలపై మారణహోమం సృష్టిస్తున్నారని తెలిపారు.

లక్షల మంది ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు బీజేపీ కోసం పని చేస్తున్నారనీ, తప్పుడు వార్తలు, పాసిస్టు భావజాలంతో ప్రజల మెదడుల్లోకి విషం ఎక్కిస్తున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. దళిత, కార్మిక, ఆదివాసీ, మహిళా, విద్యార్థి, అభ్యుదయ శక్తులందరూ కలిసి ఫాసిస్ట్ రాజకీయాలను అడ్డుకోవాలని కోరారు. లౌకిక విలువలను విస్తతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, విప్లవ గీతాలు, సినిమాలు, డాక్యుమెంటరీలతో ప్రచారం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ప్రొ. రాం పునియాని పేర్కొన్నారు.

బీజేపీలోకి మాజీ మంత్రి కృష్ణయాదవ్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

మాజీ మంత్రి కృష్ణయాదవ్ బీజేపీలో చేరుతున్నట్టు ప్రకటించారు. ప్రస్తుతం బీఆర్ఎస్‌లో ఉన్న ఆయన తాను ఏడేండ్లుగా పార్టీ కోసం పనిచేసినా, సీఎం కేసీఆర్ గుర్తించలేదని అన్నారు. తాను, సీఎం కేసీఆర్ ఒకేసారి మంత్రులుగా పనిచేశామని గుర్తుచేశారు. ఈ మేరకు నాంపల్లిలో తన అనుచరులు, కార్యకర్తలతో సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. రెండు, మూడ్రోజుల్లో బీజేపీలో చేరతానని చెప్పారు.

విద్యుత్ ఉద్యోగుల పదోన్నతులు సమీక్షించండి : హైకోర్టు ఆదేశం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

తెలంగాణ ట్రాన్స్‌కో, జెన్‌కో, టీఎస్ఎస్పీడీసీఎల్, టీఎస్‌ఎన్పీడీసీఎల్ విద్యుత్ సంస్థల్లో 2014 జూన్ 2 నుంచి కల్పించిన పదోన్నతులను సమీక్షించాలని హైకోర్టు ఆదేశించింది. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు సంబంధించి పదోన్నతుల్లో రిజర్వేషన్లు, వాటివల్ల నష్టపోయిన బీసీ, ఓసీ ఉద్యోగుల సీనియార్టీ జాబితాను రూపొందించాలని పేర్కొంది. ఈ జాబితా ప్రకారం నష్టపోయిన బీసీ, ఓసి ఉద్యోగులకు పదోన్నతులు కల్పించవలసి ఉంది. అందుకు సంబంధించిన కోర్టు ధిక్కరణ కేసును హైకోర్టులో న్యాయమూర్తి అభినందన్ కుమార్ షావలి ధర్మాసనం విచారించింది. విద్యుత్ సంస్థల తరపు న్యాయవాది వీ ఉమాదేవి వాదనలు వినిపిస్తూ, యాజమాన్యాలు హైకోర్టు 2019లో జారీచేసిన ఉత్తర్వులను అమలుచేసే ప్రక్రియను ప్రారంభించినట్టు తెలిపారు. దానిలో భాగంగా విద్యుత్ సంస్థల్లో సుమారు 80 మంది సీనియర్ ఇంజినీర్లకు, అధికారులకు పదోన్నతుల రివెర్షన్లకు సంబంధించి నోటీసులు ఇవ్వడానికి మరో ఆరు నెలలు గడువు కావాలని కోరారు. పిటీషనర్ తరపు న్యాయవాది మహమ్మద్ అద్నాన్ వాదనలు వినిపిస్తూ ప్రతివాద న్యాయవాది కోర్టుకు తప్పుడు సమాచారం ఇస్తున్నారనీ, ఇప్పటికే ఆరుమాసాల గడువు తీసుకొని ఎలాంటి చర్యలు చేపట్టలేదని ధర్మాసనం దృష్టికి తెచ్చారు. ఇరువాదనలు విన్న ధర్మాసనం అక్టోబర్ 6వ తేదీ లోపు పదోన్నతులు సమీక్షించి హైకోర్టుకు నివేదిక సమర్పించాలని విద్యుత్ సంస్థలను ఆదేశించింది. కేసు పూర్వాపరాలు పరిశీలిస్తే... 2018లోనే హైకోర్టు డివిజన్ బెంచ్ అన్ని ప్రభుత్వ శాఖలను 2011 నుండి ఇచ్చిన పదోన్నతులు సమీక్షించి నష్టపోయిన బీసీ, ఓసి ఉద్యోగులకు ప్రమోషన్లు కల్పించాలని ఆదేశించింది.

అందులో భాగంగా షెడ్యూల్డ్ కులాల శాఖ ఆదేశానుసారం సచివాలయంలోని సాధారణ పరిపాలన శాఖ 2014 జూన్ 2 నుంచి ఇచ్చిన పదోన్నతులను సమీక్షించి అమలుచేసింది. విద్యుత్ సంస్థల్లో హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయకపోవడంతో తెలంగాణ విద్యుత్ బీసీ, ఓసీ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి కోర్టు ధిక్కరణ పిటీషన్ ధాఖలు చేసింది.

బహిరంగ ప్రకటన

ICICI Bank | బ్రాంచి ఆఫీసు: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మనహళ్లి, హెూసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు-560068.

దిగువ రుణగ్రహీతలు బ్యాంకు నుండి వారిచే పొందిన రుణ సదుపాయంలో అసలు మరియు వడ్డీని తిరిగిచెల్లించుటలో డిఫాల్టయిందుట ద్వారా వారి ఖాతాలు నాన్-పెర్ఫామింగ్ అసెట్ (ఎన్‌పిఏ)గా వర్గీకరించబడినవి. వారి గతంలో తెలిసిన చిరునామా పై సెక్యూరిటైజేషన్ అండ్ రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్-2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద వారికి నోటీసు జారీచేయబడినది. అయితే, వారికి బట్వాడా కానందున, ఈ బహిరంగ ప్రకటన రూపేనా ఇందుమూలంగా తెలియజేయబడుచున్నది.

క్ర. సం.	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/ (రుణ ఖాతా నంబరు)& చిరునామా	స్వాధీనంచేసుకున్న సెక్యూర్డ్ అసెట్ ఆస్తి చిరునామా	పంపిన నోటీసు తేదీ/ నోటీసు తేదీ నాటికి బకాయి మొత్తాలు	ఎన్‌పిఏ తేదీ
1.	ముజీబుల్లా ఖాన్/ నహీన్ ఉన్నీసా ఖాన్/ ఎల్‌బిహెచ్‌వైడి00004384559/ ఎల్‌బిహెచ్‌వైడి00004411500/ ఇ.నం.8-4-549-65, లేన్ 1వ పిజి కాలనీ రోడ్, నేతాజీ నగర్, ఎర్రగడ్డ, సతన్ నగర్, హైదరాబాద్-500018.	ఫతేనగర్ గ్రామం, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం, బ్లాక్ నం.4, వార్డు నం.8 వద్దగల సర్వే నం.74/పి& 75/పి యొక్క పార్కింగ్ పార్ట్, జనప్రియ మెట్రోపాలిస్ లో 43,398చ.గ.లు లేదా 36,340 చ.మీ.లకు సమానమైన విస్తీర్ణపు పూర్తి స్థలానికిగాను 41.25చ.గ.లు లేదా 34.54చ.మీ.లకు సమానమైన విడదీయలేని స్థలభాగంతోపాటు ఉమ్మడి ఏరియాలో వాటాతోసహా ఉమ్మడి ఏరియాతోసహా 1250చ.అ.ల విస్తీర్ణంతో, నాల్గవ అంతస్తులోని ఫ్లాట్ నం.6403, 6404 మొత్తం. మరియు సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నం.6405, దక్షిణం: లిఫ్టు& ఓపెన్ టు స్కై, తూర్పు: మెట్లకు దారి, పడమర: ఓపెన్ టు స్కై	29.05.2023/ Rs. 22,81,988.00/-	03/02/ 2023
2.	కర్నాటి జ్ఞానేశ్వర్/ కర్నాటి లక్ష్మమ్మ/ ఫ్లాట్ నం.120, హరిహరపురం, వనస్థలిపురం, బిఎన్ రెడ్డి నగర్, హైదరాబాద్-500070/ LBHYD00005287907	రిజిస్ట్రేషన్ సబ్-రిజిస్ట్రార్ ఎల్.బి.నగర్, జిహెచ్ఎంసి ఎల్.బి.నగర్ సర్కిల్ పరిధిలో రంగారెడ్డి జిల్లా, సరూర్‌నగర్ రెవెన్యూ మండలం, కర్మాన్‌ఘాట్ గ్రామం, శక్తి నగర్ వద్దగల బ్లాక్ నం.2, వార్డు నం.8, సర్వే నం.57(పాత), కొత్త నం.57/సి లోని ప్లాట్ నం.4 పై పూర్తి స్థలము 1000చ.గ.లుకుగాను 42.9చ.గ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థలభాగంతోపాటు స్టిల్ట్ ఫ్లోర్‌లో 100చ.అ.ల కార్ పార్కింగ్ ఏరియా మరియు ఉమ్మడి ఏరియాతో కలిపి 1060చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగియున్న "రేవతి రెసిడెన్సీ" యొక్క రెండవ అంతస్తులోని అసంపూర్తి ఫ్లాట్ నం.201 యొక్క మొత్తం భాగం మరియు సరిహద్దులు: పూర్తి స్థలానికి సరిహద్దులు: ఉత్తరం: 30' వెడల్పు రోడ్డు, దక్షిణం: పొరుగువారి స్థలము, తూర్పు: ప్లాట్ నం.3, పడమర: 40' వెడల్పు రోడ్డు. ఫ్లాట్‌కు సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై దక్షిణం: లిఫ్టు& ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: కారిడార్.	11.04.2023/ Rs. 35,51,302.00/-	02/02/ 2023
3.	తుషార్ అమర్ లాయ్/ టి. జయశ్రీ/ 6-3-1177/ఎ/31, హంసేన్ నగర్, బివిఎస్ మళ్ళా, కుందన్ బాగ్ కాలనీ, గ్రీన్ మిని మార్ట్ దగ్గర, బేగంపేట్, తెలంగాణ, హైదరాబాద్-500016/ LBHYD00005234982	రంగారెడ్డి, రాజేంద్రనగర్ సర్కిల్, హైదర్‌గూడ గ్రామం, సర్వే నం.107/ఇ, 107/ఇఎ& 107/ఇఇ లో "రాయల్ ఎన్‌క్లేవ్ ల్యాండ్"గా పేరుగల కాంప్లెక్స్ యొక్క 20చ.గ.ల విస్తీర్ణంతో విడదీయలేని స్థల భాగంతోపాటు 710చ.అ.ల ఆర్.సి.సి (ఉమ్మడి ఏరియా& కార్ పార్కింగ్ ఏరియాతో కలిపి) నిర్మాణ ఏరియా కలిగియున్న రెండవ అంతస్తు పై అసంపూర్తి నివాసిత ఫ్లాట్ నం.204 మొత్తం మరియు ల్యాండ్‌కు సరిహద్దులు: ఉత్తరం: వెండర్స్ ల్యాండ్, దక్షిణం: పొరుగువారి ల్యాండ్, తూర్పు: పొరుగువారి ల్యాండ్, పడమర: 30' వెడల్పు రోడ్డు. ఫ్లాట్‌కు సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: మెట్లు& 7' వెడల్పు దారి, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై.	22.06.2023/ Rs. 19,91,344.00/-	06/12/ 2022
4.	భాస్కర్ గద్దం/ అరుణ భాస్కర్ గద్దం/ ఫ్లాట్ నం-202, డి-బ్లాక్ మేరిగోల్డ్ సౌత్, బోపాల్ మెయిన్ రోడ్, అహ్మదాబాద్-380058/ LBHYD00005177430	4) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, ఘటకేసర్ మండలం, చౌదరిగూడ గ్రామపంచాయతి, కొర్రెముల గ్రామం వద్ద సర్వే నం.776 నుండి 779 లో 426చ.గ.ల పూర్తి విస్తీర్ణంనకుగాను 213చ.గ.ల విస్తీర్ణంతో ప్లాట్ నం.241 మరియు 200చ.గ.ల విస్తీర్ణంతో ప్లాట్ నం.240లో ల్యాండ్ విస్తీర్ణం 426చ.గ.లకుగాను 50చ.గ.ల విడదీయలేని భాగంతోపాటు ఉమ్మడి ఏరియా& కార్‌పార్కింగ్‌తోసహా 1120చ.అ.ల నిర్మాణ ఏరియా కలిగియున్న "హ్యాపీ హెూమ్స్" యొక్క రెండవ అంతస్తులోని ఫ్లాట్ నం.202 మొత్తం మరియు ఫ్లాట్‌కు సరిహద్దులు: ఉత్తరం: 6' వెడల్పు లేన్, దక్షిణం: 57' వెడల్పు రోడ్డు, తూర్పు: 25' వెడల్పు రోడ్, పడమర: ఫ్లాట్ నం.225 పార్ట్& 226పార్ట్, ఫ్లాట్‌కు సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: ఫ్లాట్ నం.201, లిఫ్టు& మెట్లు.	22.06.2023/ Rs. 27,84,638.00/-	08/02/ 2023
5.	యామర్తి పోత రాజు/ యామర్తి ఆషా రాజు/ సి-404, మే ఫ్లవర్ హైట్స్, మల్లాపూర్, తెలంగాణ, రంగారెడ్డి-500076/ LBHYD00001793867/ LBHYD00001802885	షెడ్యూలు-ఎ: రంగారెడ్డి జిల్లా, ఉప్పల్ మండలం, మల్లాపూర్ గ్రామం వద్దగల ఆవరణ నం.3-3-27/1 గల సర్వే నం.1/1 (ఎక.1-30గుంటలు) సర్వే నం.191 (ఎక.2-00)& సర్వే నం.2/1/1 (ఎక.0-12గుంటలు)తో పార్కింగ్ పార్ట్, ల్యాండ్ విస్తీర్ణం ఎక.4-11గుంటల ల్యాండ్ విస్తీర్ణం మొత్తం భాగం & సరిహద్దులు: ఉత్తరం: సర్వే నెం.2/1/2 (రోడ్డు), దక్షిణం: గ్రామం, పడమర: సర్వే నెం. 2/1/1 (పార్ట్), సర్వే నెం.189, సర్వే నెం. 190 & సర్వే నెం 191 (పార్ట్) షెడ్యూలు-బి: రంగారెడ్డి జిల్లా, ఉప్పల్ మండలం, మల్లాపూర్ గ్రామం వద్దగల సర్వే నం.లు1/1, 191& 2/1/1 ఆవరణ నం.3-3-27/1 యొక్క పార్కింగ్ పార్ట్ "మేఫ్లవర్ హైట్స్" పేరుగల నివాసిత అపార్టుమెంట్ లో సుమారు 200చ.గ.ల విస్తీర్ణంతో నం.సి-53& సి-53ఏ గల రెండు కార్ల రిజర్వుడ్ పార్కింగ్ మరియు 71.25చ.గ.లు విస్తీర్ణంతో సరాసరి విడదీయలేని స్థల భాగంతోపాటు 1425చ.అ.ల విస్తీర్ణంతో నిర్మాణ ఏరియా (అనగా.,1140చ.అ. నిర్మాణ ఏరియా& 285చ.అ. ఉమ్మడి ఏరియా)తో బ్లాక్ నం. "సి"లో నాల్గవ అంతస్తు పై అసంపూర్తి డీలక్స్ అపార్టుమెంట్ లో ఫ్లాట్ నం.404 యొక్క నిర్మాణ భాగం మొత్తం. జతపరచిన ప్లానులో ఎరుపు రంగులో మార్క్‌చేయబడినది& సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై& లిఫ్టు, దక్షిణం: ఫ్లాట్ నం.405, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై& 6' వెడల్పు కారిడార్.	30.06.2023/ Rs. 11,93,834.00/-	03/04/ 2023
6.	జైవంత్ నీరజ్ కాంబ్లీ/ జైవంత్ వెంకట్రమణ రాజశేఖర్ కాంబ్లీ/ 1405, 14వ అంతస్తు, వాసుదేవ బ్లూమ్ ఫీల్డ్ ఎలీవేషన్, ఖాజాగూడ, లాన్కో హిల్స్ దగ్గర, గచ్చిబౌలి, తెలంగాణ, హైదరాబాద్-500032/ LBHYD00003477943	ఆస్తి యొక్క షెడ్యూలు: రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, జిహెచ్ఎంసి పరిధి, శేరిలింగంపల్లి మండలం& సర్కిల్, మాదాపూర్ గ్రామం, పత్రికానగర్ వద్దగల సర్వే నం.78 లో ప్లాట్ నం.105 పై నిర్మించిన "గ్రందిదోస్"గా పేరుగల కాంప్లెక్స్‌లో 40చ.గ.లు లేదా 33.44చ.మీ. (385చ.గ.ల పూర్తి విస్తీర్ణంనకుగాను) విస్తీర్ణపు విడదీయలేని స్థల భాగంతోపాటు ఉమ్మడి ఏరియా& కార్ పార్కింగ్ ఏరియాతోకలిపి 1230చ.అ.ల పూర్తి నిర్మాణ ఏరియాతో నాల్గవ అంతస్తులోని అసంపూర్తి ఫ్లాట్ నం.401 యొక్క మొత్తం భాగం. కాంప్లెక్స్‌కు సరిహద్దులు: ఉత్తరం: వి. వెంకట్ రావు యొక్క ప్లాటు నం.104, దక్షిణం: ఏ.పి.ఐ.ఐ.సి ల్యాండ్, తూర్పు: పొరుగు వారి ప్లాటు, పడమర: 30'-0" వెడల్పు రోడ్డు. ఫ్లాట్‌కు సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: లిఫ్టు, మెట్లు& కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై, అనుబంధం-1-ఎ-1. రూఫ్ స్వభావం: ఆర్‌సిసి రకం నిర్మాణం: కాలం ఫ్రక్చర్-2. భవనము వయసు: కొత్త 3. పూర్తి సైటు విస్తీర్ణం: 40చ.గ.లు (పూర్తిగా 385చ.గ.లకుగాను) నిర్మాణ ఏరియా: ఉమ్మడి ఏరియా మరియు కార్‌పార్కింగ్ ఏరియాతో కలిపి 1230చ.అ.లు. 4. వార్షిక అద్దె విలువ: రూ.25,000/-, 5. వార్షికానికి మున్సిపల్ పన్నులు: రూ.25,000/- 6. బిల్డింగ్ యొక్క ఎంవి ఎక్జిక్యూంట్ అంచనా: రూ.24,60,000/-.	16.06.2023/ Rs. 55,08,204.00/-	03/02/ 2023
7.	అయాన్ కుమార్ మైతి/ నిలబాది సామంత మైతి/ ఫ్లాట్ నం.213, సవాలి హెవెన్స్, యెల్లారెడ్డిగూడ, తెలంగాణ, హైదరాబాద్-500073/ LBHYD00004932591	(రుణ పత్రం / ఆస్తి పత్రంలో వివరించినట్లు కవరుచేయబడిన) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, కీసర మండలం, రాంపల్లి గ్రామం& గ్రామపంచాయతి వద్దగల గ్రౌండ్ ఫ్లోర్‌లో ఆర్‌సిసి, 1100చ.ల. ఫ్లాట్ ఏరియాతో 130చ.గ.ల లేదా 108.68చ.మీ.ల విస్తీర్ణంతో సర్వే నం.లు 395, 396, 397& 398 పార్ట్‌లో ప్లాట్ నం.80పార్ట్ పై అసంపూర్తి నివాసిత ఇంటి యొక్క మొత్తం భాగం. మరియు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.లు86& 85, దక్షిణం: ప్లాట్ నం.లు80 పార్ట్, తూర్పు: ప్లాట్ నం.లు80పార్ట్, పడమర: 25' వెడల్పు రోడ్డు.	30.06.2023/ Rs. 28,89,317.00/-	20/03/ 2023
8.	కొటారు శ్రీ లక్ష్మి / తల్లూరి కార్తిక్/ ప్లాట్ నం.39, ఇ.నం.3-9-30, సరస్వతి నగర్, చింతకుంట, తెలంగాణ, హైదరాబాద్-500070/ LBHYD00005103344	(రుణ పత్రం / ఆస్తి పత్రంలో వివరించినట్లు కవరుచేయబడిన) రిజిస్ట్రేషన్ సబ్-డిస్ట్రిక్ట్: వనస్థలిపురం పరిధిలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, ఎల్.బి.నగర్ సర్కిల్ యొక్క బ్లాక్ నం.2, వార్డు నం.5 పరిధిలో రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్ రెవెన్యూ మండలం, సాహెబ్‌నగర్ కళాన్ గ్రామం వద్దగల బ్యాంకు కాలనీ దగ్గర, సర్వే నం.134 లో 787చ.అ.ల నిర్మాణ ఏరియా కలిగియున్న 125చ.గ.లు లేదా 104.51చ.మీ.ల విస్తీర్ణంతో ప్లాట్ నం.39 తూర్పు భాగం పార్ట్ పై అసంపూర్తి నివాసిత ఇంటి మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: 25అ.ల వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం.38, తూర్పు: ప్లాట్ నం.40, పడమర: ప్లాట్ నం.39 పడమర భాగం.	30.06.2023/ Rs. 32,62,041.00/-	03/04/ 2023
9.	సూకల రవి/ సూకల వెంకట లక్ష్మి/ ఫ్లాట్ నం.204, మారుతి హెూమ్స్, కొత్త మారుతి నగర్, చైతన్యపురి కాలనీ, హైదరాబాద్-500060/ LBHYD00003155511/ LBHYD00003155515/ LBHYD00005160163	ఆస్తి యొక్క షెడ్యూలు: రంగారెడ్డి ఈస్ట్, ఎల్.బి.నగర్, రిజిస్ట్రేషన్ జిల్లా రిజిస్ట్రార్ ఆఫీసు, ఎల్.బి.నగర్ సర్కిల్, రంగారెడ్డి జిల్లా, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉప్పల్ రెవెన్యూ మండలం, కొత్తపేట గ్రామం యొక్క న్యూ మారుతి నగర్, బ్లాక్ నం.5, వార్డు నం.1 వద్దగల ప్లాట్ నం.లు3&30 పై పూర్తి విస్తీర్ణం 962చ.గ.లకుగాను సర్వే నం.లు 17 నుండి 19, 42 నుండి 44 & 229లో ఉమ్మడి ఏరియా& కార్ పార్కింగ్‌తోసహా "మారుతి హెూమ్స్"గా పేరుగల 1130చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగియున్న 50చ.గ.లు లేదా 41.80చ.మీ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థలభాగంతోపాటు రెండవ అంతస్తులోని అసంపూర్తి ఫ్లాట్ నం.204 యొక్క మొత్తం భాగం మరియు సరిహద్దులు: ల్యాండ్‌కు సరిహద్దులు: ఉత్తరం: 30' వెడల్పు రోడ్డు, దక్షిణం: పొరుగువారి ల్యాండ్, తూర్పు: 30' వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నం.లు1&2. రెండవ అంతస్తులోని ఫ్లాట్ నం.204కు సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నం.203 & ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: మెట్లు& కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై	20.06.2023/ Rs. 29,39,767.00/-	06/04/ 2023
10.	చెరుకు అశోక్ కుమార్/ చెరుకు పెరిమల/ కైలాష్‌మతి ఎలక్ట్రానిక్స్ సెక్యూరిటీ సిస్టమ్స్/ రాధిక సి/ వనజ సి/ సి-202, హైమావతి అపార్టుమెంట్, స్ట్రీట్ నం.8, హబ్సిగూడ, సిరీస్ హాస్పిటల్ దగ్గర, జామె ఉస్మానియా, హైదరాబాద్-50007/ LBHYD00001707435	(రుణ పత్రం / ఆస్తి పత్రంలో వివరించినట్లు కవరుచేయబడిన) సబ్-రిజిస్ట్రార్ ఉప్పల్ పరిధిలోని రంగారెడ్డి జిల్లా, ఘటకేసర్ మండలం, బోడుప్పల్ గ్రామం& గ్రామపంచాయతి వద్దగల సర్వే నం.206& 207లో విస్తీర్ణం 150చ.గ.లు లేదా 125.4చ.మీ.ల విస్తీర్ణంతో ప్లాట్ నం.100 దక్షిణ భాగం & ప్లాట్ నం.101 ఉత్తర భాగం పై అసంపూర్తి ఇంటి మొత్తం భాగం. మరియు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.100 ఉత్తర భాగం, దక్షిణం: ప్లాట్ నం.101 దక్షిణ భాగం, తూర్పు: 25' వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నం.లు84&85.	21.06.2023/ Rs. 21,43,866.00/-	10/04/ 2023
11.	మార్లల్ల కృష్ణ కిషోర్/ మార్లల్ల రాధిక/ ఆర్‌కె కన్‌స్ట్రక్షన్స్, ఫ్లాట్ నం.: 1, ఆనంద్ బాగ్, ఓల్డ్ ఆఫీసు బిల్డింగ్ దగ్గర, హైదరాబాద్-500047/ LBHYD00001516548	ఎ- షెడ్యూలు ఆస్తి: రంగారెడ్డి జిల్లా, మల్కాజిగిరి మున్సిపాలిటీ& మండలం పరిధిలో ఆనంద్‌బాగ్, మల్కాజిగిరి వద్దగల 277.77చ.గ.లు లేదా 232.21చ.మీ.ల విస్తీర్ణంతో సర్వే నం.36లోని ప్లాట్ నం.5 పై నివాసిత భవనము యొక్క మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి ప్లాట్ నం.6 (బ్లాక్ నం.6), దక్షిణం: పొరుగువారి ప్లాట్ నం.4 (బ్లాక్ నం.4), తూర్పు: పొరుగువారి ప్లాట్ నం.8 (బ్లాక్ నం.8), పడమర: 20'-0" వెడల్పు రోడ్డు, ఫ్లాట్-1 వివరాలు: రంగారెడ్డి జిల్లా (గ్రౌండ్ +2) మరియు మల్కాజిగిరి మున్సిపాలిటీ పరిధిలో ఆనంద్‌బాగ్ మల్కాజిగిరి వద్దగల సర్వే నం.36 లో ప్లాట్ నం.5 పై మున్సిపల్ నం.24-145/2/5/ఎఫ్-1తో 277.77చ.గలు లేదా 232.21చ.మీ.ల విడదీయలేని స్థలభాగంతోపాటు ఉమ్మడి ఏరియాలుతోసహా 1175.00చ.అ.ల విస్తీర్ణంతో "శ్రీధర ఎంక్లేవ్" లోని మొదటి అంతస్తులో బ్లాక్ నం5, అసంపూర్తి ఫ్లాట్ నం.ఎఫ్-1 మొత్తం. మరియు సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: మెట్లు, పొరుగువారి ఫ్లాట్ నం.ఎఫ్-2, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: లాబి, బాల్కనీ& ఎంట్రెన్స్ (రోడ్ ఫేసింగ్). ఫ్లాట్ -2 వివరాలు: రంగారెడ్డి జిల్లా (గ్రౌండ్ +2 అంతస్తులు), మల్కాజిగిరి మున్సిపాలిటీ& మండలం పరిధిలో ఆనంద్‌బాగ్, మల్కాజిగిరి వద్దగల సర్వే నం.36 లో ప్లాట్ నం.5 పై మున్సిపల్ నం.24-145/2/5/61తో 277.77చ.గ.లు లేదా 232.21 చ.మీ.లకుగాను 77.77చ.గ.లు లేదా 65.01చ.మీ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థలభాగంతోపాటు ఉమ్మడి ఏరియాతోకలిపి 1500.00చ.అ.ల విస్తీర్ణంతో "శ్రీధర్ ఎంక్లేవ్"లో గ్రౌండ్ ఫ్లోర్‌లోని బ్లాక్ నం.5, ఫ్లాట్ నం.జి-1 యొక్క మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: ఎంట్రెన్స్, పార్కింగ్ స్పేస్, దారి (ఓపెన్ టు స్కై), దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై (రోడ్డు ఫేసింగ్), పార్కింగ్ స్పేస్. ఫ్లాట్ 3 వివరాలు: రంగారెడ్డి జిల్లా (గ్రౌండ్ +2 అంతస్తులు), మల్కాజిగిరి మున్సిపాలిటీ& మండలం పరిధిలో ఆనంద్‌బాగ్, మల్కాజిగిరి వద్దగల సర్వే నం.36 లో ప్లాట్ నం.5, మున్సిపల్ నం.24-145/2/5/ఎఫ్2తో 277.77చ.గ.లు లేదా 232.21చ.మీ.లకుగాను 50.00చ.గ.లు లేదా 41.8చ.మీ.ల విస్తీర్ణంతో సరాసరి విడదీయలేని స్థలభాగంతోపాటు ఉమ్మడి ఏరియాలుతోసహా 1175చ.అ.ల విస్తీర్ణంతో "శ్రీధర ఎంక్లేవ్" యొక్క గ్రౌండ్ ఫ్లోర్‌లోని బ్లాక్ నం.5, సంపూర్ణమైన నివాసిత ఫ్లాట్ నం.ఎఫ్-2 మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: మెట్లు, పొరుగువారి ఫ్లాట్ నం.ఎఫ్-1, దక్షిణం: ఓపెన్ టుస్కై, తూర్పు: ఓపెన్ టుస్కై, పడమర: లాబి, బాల్కని& ఎంట్రెన్స్ (రోడ్ ఫేసింగ్).	16.06.2023/ Rs. 31,65,067.00/-	08/08/ 2022
12.	గున్నాల నవీన్ నరహరి/ భారతి గున్నాల/ 301, లూక మీడో లేన్, అపెక్స్ నార్త్ కరోలినా, యుఎస్-27519/ LBHYD00004409910	రిజిస్ట్రేషన్ సబ్-డిస్ట్రిక్ట్, జడ్‌పిపి మరియు రిజిస్ట్రేషన్ జిల్లా హైదరాబాద్ ఈస్ట్, రంగారెడ్డి ఎంపిపి& హయాత్‌నగర్ రెవెన్యూ మండలం, ఎల్‌బి నగర్ మున్సిపాలిటీ పరిధిలో సాహెబ్‌నగర్ కళాన్ గ్రామం వద్దగల హరిహర పురం యొక్క సర్వే నం.202, వార్డు నం.5, బ్లాక్ నం.7లో మెయిన్ ప్లాట్ నం.9లో 378చ.గ.లు లేదా 316.01చ.మీ.ల విస్తీర్ణంతో ప్లాట్ నం.లు57&58 పై కొత్తగా నిర్మించిన ఇంటి మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: 40' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం.లు75&76, తూర్పు: 59, పడమర: 40అ,ల వెడల్పు రోడ్డు.	05.06.2023/ Rs. 50,19,720.00/-	03/01/ 2023
13.	గున్నాల నవీన్ నరహరి/ భారతి గున్నాల/2226 బెల్‌విండ్ డా॥ అపెక్స్ నార్త్ కరొలినా, యుఎస్-27539/ TBHYD00006276692	రిజిస్ట్రేషన్ సబ్-డిస్ట్రిక్ట్, జడ్‌పిపి మరియు రిజిస్ట్రేషన్ జిల్లా హైదరాబాద్ ఈస్ట్, రంగారెడ్డి ఎంపిపి& హయాత్‌నగర్ రెవెన్యూ మండలం, ఎల్‌బి నగర్ మున్సిపాలిటీ పరిధిలో సాహెబ్‌నగర్ కళాన్ గ్రామం వద్దగల హరిహర పురం యొక్క సర్వే నం.202, వార్డు నం.5, బ్లాక్ నం.7లో మెయిన్ ప్లాట్ నం.9లో 378చ.గ.లు లేదా 316.01చ.మీ.ల విస్తీర్ణంతో ప్లాట్ నం.లు57&58 పై కొత్తగా నిర్మించిన ఇంటి మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: 40' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం.లు75&76, తూర్పు: 59, పడమర: 40అ,ల వెడల్పు రోడ్డు.	05.06.2023/ Rs. 1,26,65, 591.00/-	03/01/ 2023
14.	సిహెచ్. కృష్ణా రెడ్డి/ సిహెచ్. శోభా రాణి/ ఫ్లాట్ నం.42, శ్రీనివాస్ రెడ్డి, పార్క్ నం.2, డా॥ ఏ.ఎస్.రావు నగర్ కాలనీ, కాప్రా, తెలంగాణ, హైదరాబాద్-500062/ LBHYD00001575753	షెడ్యూలు ఆఫ్ ఆస్తి: ఎస్‌ఆర్‌ఓ. మల్కాజిగిరి పరిధిలో రంగారెడ్డి జిల్లా, కీసర మండలం, కాప్రా గ్రామం& మున్సిపాలిటీ, శ్రీనివాస నగర్ వద్దగల 325చ.గ.లు లేదా 271.7చ.మీ.ల విస్తీర్ణంతో సర్వే నం.470 నుండి 472 లో ప్లాట్ నం.42 యొక్క మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: 25' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం.51, తూర్పు: ప్లాట్ నం.43, పడమర: ప్లాట్ నం.41.	31.05.2023/ Rs. 6,85,373.00/-	09/12/ 2022
15.	షేక్ ఇమాం/ సనా ముబీన్/ ఇ.నం.1-182/104, మాధవ్ నగర్ కాలనీ, మియాపూర్, శేరిలింగంపల్లి, హైదరాబాద్-500049/ LBHYD00005446146/ LBHYD00006418267/ LBHYD00005446555/ TBHYD00006416298	ఆస్తి యొక్క షెడ్యూలు: మాధవనగర్ కాలనీ, మియాపూర్ గ్రామం, శేరిలింగంపల్లి మండలం& మున్సిపాలిటి, రంగారెడ్డి జిల్లా, టి.ఎస్ వద్దగల 266.7చ.గ.లు లేదా 223.96చ.మీ.లకు సమానమైన విస్తీర్ణంతో సర్వే నం.44/2లో ప్లాట్ నం.104 మొత్తం భాగం మిరయు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.103, దక్షిణం: ప్లాట్ నం.105, తూర్పు: ప్లాట్ నం.116, పడమర: 40'-0" వెడల్పు రోడ్డు.	24.05.2023/ Rs. 2,29,45, 888.00/-	06/04/ 2023
16.	ఆర్. రామకృష్ణ ప్రసాద్/ షేక్ కరీమున్నిసా/ 8-2-269/19/213/ఎ, ఇందిరానగర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దగ్గర, బంజారాహిల్స్, తెలంగాణ, హైదరాబాద్ 500034/ LBHYD00002440056	రామ్‌నగర్, హైదరాబాద్ టిఎస్ వద్దగల సర్వే నం.180/2, 470.65చ.అ.ల విస్తీర్ణంతో ఎంసిహెచ్-1-6-228/7/2, 1-6-226/7/2ఎ యొక్క మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: రోడ్డు, దక్షిణం: రోడ్డు, తూర్పు: పొరుగువారి ఆస్తి, పడమర: రోడ్డు, షెడ్యూల్లు బి-ఆస్తి (ఫ్లాట్ ఆస్తి) ఇమిస్తాన్‌పూర్, రామ్‌నగర్, హైదరాబాద్, టి.ఎస్. వద్దగల సర్వే నం.180/2, ఆవరణ మున్సిపల్ నం.1-6-226/7/2 & 1-6-226/7/2/ఎ లో 470చ.గ.ల విస్తీర్ణంనకుగాను 40.00చ.గ.లు లేదా 33.41చ.మీ.ల విడదీయలేని స్థలభాగంతోపాటు 666చ.అ.ల నిర్మాణ ఏరియాతో "బ్లూస్టోన్ అపార్టుమెంట్స్" గా పేరుగల భవనము యొక్క మూడవ అంతస్తుపై ఫ్లాట్ నం.302 మొత్తం. మరియు ఫ్లాట్‌కు సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నం.301, దక్షిణం: కారిడార్, లిఫ్టు& మెట్లు, తూర్పు: కారిడార్, పడమర: ఓపెన్ టుస్కై	31.05.2023/ Rs. 8,79,451.00/-	21/01/ 2023
17.	పూనం రానా/ వికాస్ రానా/8-2-269/19/487, రెండవ అంతస్తు, రోడ్ నం.2, ఇందిరానగర్, బంజారాహిల్స్, హైదరాబాద్-500034/ LBHYD00004919351	షెడ్యూలు-3: ఆస్తి యొక్క షెడ్యూలు: సెల్లార్ లెవల్& అపార్టుమెంట్‌లో వినియోగించుటకు కోవర్డ్ స్కూటర్ పార్కింగ్ స్పేస్‌తో 13.95చ.గ.లు (అనగా., ప్రాజెక్టు యొక్క సదుపాయం& నాను-ఎక్స్‌క్లూసివ్ భాగం కొరకు వినియోగించు ఉమ్మడి ఏరియాలో సరాసరి భాగం యొక్క నానం-ఎక్స్‌క్లూసివుతోసహా) కామను ఏరియా 156.100చ.అ.ల సరాసరి ఉమ్మడి ఏరియా మరియు 22.20చ.అ.ల సర్వీసు ఏరియా మరియు ఎక్స్‌క్లూసివ్ బాల్కనీలు, 461.70చ.అ.ల కార్పెటు ఏరియా కలిగియున్న మరియు రంగారెడ్డి జిల్లా. ప్రస్తుతం మేడ్చలు -మల్కాజిగిరి జిల్లా పరిధిలో కీసర మండలం, కాప్రా గ్రామం వద్దగల సర్వే నం.లు 663, 667, 668 యొక్క భాగం మరియు 671 యొక్కభాగంలో షెడ్యూలు '1' పై నిర్మించిన "జనప్రియ లేకు ఫోర్ట్సు వద్ద సితార" పేరుగల ప్రాజెక్టులో బ్లాకు నం.ఎ1 లో 6వ అంతస్తులోని సంపూర్ణమైన అపార్టుమెంటు నం.ఎ1-623 యొక్క మొత్తం భాగం. మరియు సరిహద్దులు: ఉత్తరం: ఓపెను టు స్కై, దక్షిణం: ఫ్లాటు నం.ఎ1-622, తూర్పు: ఓపెను టు స్కై, పడమర: మెట్లకు దారి.	05.11.2023/ Rs. 16,05,719.00/-	25/06/ 2022
18.	జెగరి విఠల్/ డప్పు స్వర్ణలత/ ఇ.నం.8-2-682/32/256, 2వ అంతస్తు, రోడ్ నం.12, ఎన్.బి.నగర్, బంజారాహిల్స్, ఎన్‌బి కార్వర్టర్స్, తెలంగాణ, హైదరాబాద్-500034/ LBSNG00005697198	సంగారెడ్డి వద్ద జిల్లా రిజిస్ట్రారు పరిధిలో రీజియను సబు-డిస్ట్రిక్టు సదాశివపేటు, మల్కాపూరు గ్రామం, కొండాపూరం మండలం, జిల్లా సంగారెడ్డి, టి.ఎసు వద్దగల సర్వే నం.లు242/, 242/ఇ లో ఆరుసిసితో రూపు కవరుచేయబడిన 958.77చ.అ.ల ప్లింతు ఏరియాతో గ్రౌండు ఫ్లోరు పూర్తి విస్తీర్ణం 115.6చ.గ.లు లేదా 96.65చ.మీ.లుకుగాను నిర్మించిన ఆరుసిసి అసంపూర్తి ఇల్లు అనగా., ప్లాటు (ఖాళీ ప్లాటు దక్షిణ భాగం) విస్తీర్ణం 15.00చ.గ.లు లేదా 12.54చ.మీ. మరియు ప్లాట్ నం.1 (ఉత్తరం వైపు) విస్తీర్ణం 100.6చ.గ.లు లేదా 84.11చ.మీ.లు మొత్తం భాగం. సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి వైపు ఖాళీ ప్లాటు ఏరియా 223.88చ.గ.లు, దక్షిణం: సిహెచ్. వెంకటేశం ప్లాట్ నం.1/పార్ట్, తూర్పు: ఇతరుల ఓపెన్ ప్లాటు, పడమర: 30' వెడల్పు రోడ్డు అనగా., సంగారెడ్డి, కొండాపూర్ మండలం, మల్కాపూర్ గ్రామం వద్దగల సర్వే నం.లు242/& 242/ఇ లో ప్లాట్ నం.1 పార్ట్ (ఉత్తరం వైపు భాగం) మరియు ప్లాట్ (దక్షిణం వైపు భాగం).	14.06.2023/ Rs. 27,25,315.00/-	27/02/ 2023

నోటీసు అందుటకు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోబడుచున్నవి. పై రుణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారులు (వర్తించునట్లుగా) ఈ నోటీసు ప్రచురించబడిన తేది నుండి 60 రోజుల కాలవ్యవధిలోగా బకాయిని తిరిగి చెల్లించవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది లేనిచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 యొక్క నియమాల ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడుతాయి.

తేది: ఆగస్టు 31, 2023
ప్రదేశం: హైదరాబాద్

అధీకృత అధికారి,
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

ప్రయివేటుకు ఈవీ చార్జింగ్ కేంద్రాలు

తొలి విడతలో 615 కేటాయింపు

- పీపీపీ పద్ధతిలో ఏర్పాటు
- నిజమే...రెడ్కో చైర్మెన్ వై సతీష్‌రెడ్డి



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

పర్యావరణ పరిరక్షణ కోసం కర్బన ఉద్గారాలను తగ్గించేందుకు కాలుష్య రహితమైన ఎలక్ట్రిక్ వాహనాలను కొనుగోలు చేయమని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముమ్మర ప్రచారం చేస్తున్న విషయం తెలిసిందే. 2047 నాటికి దేశంలో పెట్రోల్, డీజిల్ వాహనాల స్థానంలో పూర్తిగా ఎలక్ట్రిక్ వాహనాలు రావాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నట్టు కేంద్రం ఇప్పటికే ప్రకటించింది. అయితే ఈ వాహనాల తయారీ, అమ్మకం, పునర్వినియోగం సహా అన్నింటినీ ప్రయివేటుకే అప్పగించాలని కేంద్రం నిర్ణయించింది. దానిలో భాగంగా ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 1,200 ఎకరాల విస్తీర్ణంలో మొబిలిటీ ఈవీ క్లస్టర్‌ను ఏర్పాటు చేసింది. దీనిలో పరిశ్రమలు స్థాపించేందుకు దేశ, విదేశీ సంస్థలు ఆసక్తి చూపుతున్నాయని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి కే తారకరామారావు పలుమార్లు చెప్పారు. తాజాగా ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ కేంద్రాలను ప్రయివేటుకే ఇవ్వాలని నిర్ణయించారు. ఇప్పటి వరకు ఈ చార్జింగ్ కేంద్రాలను జీహెచ్ఎంసీతో పాటు వేర్వేరు ప్రాంతాల్లో తెలంగాణ రాష్ట్ర పునరుత్పాదక శక్తి అభివృద్ధి సంస్థ (టీఎస్‌రెడ్కో) ఏర్పాటు చేసింది. ఇవి పూర్తిగా ప్రభుత్వ నిధులతో ఏర్పాటయ్యాయి. యాదగిరిగుట్టలో మాత్రం పీపీపీ పద్ధతిలో ఈవీ చార్జింగ్ కేంద్రం ఏర్పాటు చేశారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలో 150 చార్జింగ్ కేంద్రాలను రెడ్కో ఏర్పాటు చేసింది. వాటిలో 90 కేంద్రాలు అందుబాటులోకి వచ్చాయి. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 405 ఈవీ చార్జింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. క్షేత్రస్థాయిలో అన్ని ప్రయోగ దశలు దాటుకొని ఇవి విజయవంతంగా నడుస్తున్నాయి. 2025 నాటికి రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 3వేల ఈవీ చార్జింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే వీటిని ప్రభుత్వ పెట్టుబడులతో కాకుండా, ప్రయివేటు వ్యక్తులకే ప్రభుత్వ, ప్రయివేటు భాగస్వామ్యం (పీపీపీ) పద్ధతిలో ఇచ్చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

తొలి దశలో గ్రేటర్ హైదరాబాద్ మినహా అన్ని జిల్లా, మండల కేంద్రాలు, హైవేలపై 615 ఈవీ చార్జింగ్ కేంద్రాల ఏర్పాటు కోసం ప్రయివేటు వ్యక్తుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. స్థలాల ఎంపికను టీఎస్ రెడ్కోనే నిర్ణయించనుంది. ఇప్పటికే ఆ సంస్థ పలు ప్రభుత్వ శాఖలకు చెందిన ఖాళీ స్థలాలను సేకరించింది. తాజాగా ప్రయివేటు వ్యక్తులకు చెందిన సొంత స్థలాలతో పాటు రెడ్కో వివిధ ప్రభుత్వ శాఖల నుంచి సేకరించిన ఖాళీ స్థలాల్లో కూడా లీజు ప్రాతిపదికన పీపీపీ పద్ధతిలోనే చార్జింగ్ కేంద్రాల నిర్మాణం చేపట్టనున్నారు. వీటిలో ఫాస్ట్ అండ్ స్లో చార్జింగ్ కేంద్రాలను వేర్వేరుగా ఏర్పాటు చేస్తారు. దీనికి సంబంధించిన విధివిధానాలను ఇప్పటికే ఖరారు చేసినట్టు సమాచారం.

నిజమే...

రాష్ట్రవ్యాప్తంగా 615 ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ కేంద్రాలను పీపీపీ పద్ధతిలో నిర్మించాలని నిర్ణయిం చాం. దీనికోసం మా వైపు నుంచి స్థలాల సేకరణ పూర్తిచేశాం. ప్రయివేటు వ్యక్తుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నాం. ఎలక్ట్రిక్ వాహనాల కొనుక్కున్న వారు మారుమూల ప్రాంతాల్లో కూడా ఇబ్బంది పడకూడ దనే ఉద్దేశ్యంతోనే ప్రయివేటు భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తున్నాం. ఇక్కడి చార్జీలను స్థాపిత సామర్థ్యాలను బట్టి నిర్ణయిస్తాం. రాష్ట్రంలో ఎలక్ట్రిక్ వాహనాల తయారీ రంగానికీ, మౌలిక వసతుల కల్పనకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. ప్రజలు సహకరించాలి.



– టీఎస్‌రెడ్కో చైర్మెన్ వై సతీష్‌రెడ్డి



జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించండి

- మంత్రి మహేందర్‌రెడ్డికి విజ్ఞప్తి
- శుభాకాంక్షలు తెలిపిన ఫెడరేషన్ నేతలు

నవతెలంగాణ - హైదరాబాద్

రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రిగా డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు ఆయనకు అభినందనలు తెలియజేశారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య, కార్యదర్శి ఎస్ కే సలీమా, నాయకులు కె. పాండురంగారావు, జే. ఉదయ్ భాస్కర్ రెడ్డి తదితరులు మంత్రి మహేందర్ రెడ్డిని కలిసి బుధవారం పూలగుచ్ఛం అందజేసి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో దీర్ఘకాలికంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మంత్రికి వివరిస్తూ వినతిపత్రాన్ని అందజేశారు. ప్రధానంగా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్ కార్డులు, రైల్వే రాయితీ పాస్‌లు, పెన్షన్ స్కీమ్ తదితర 12 దీర్ఘకాలిక డిమాండ్లను మంత్రి దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మహేందర్‌రెడ్డి స్పందిస్తూ త్వరలోనే జర్నలిస్టుల సమస్యలపై దృష్టిపెట్టి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మరోసారి పూర్తిస్థాయిలో సమస్యలపై చర్చిద్దామని చెప్పారు. ఇందుకు ఫెడరేషన్ నేతలు అంగీకరించారు.

మెదక్‌లో సీటు దక్కేదెవరికి..?

అన్ని స్థానాల్లోనూ కాంగ్రెస్ నేతల పోటాపోటీ

- కీలక నాయకులకు తొలి జాబితాలో చోటు
- పటాన్‌చెరు, మెదక్, నర్సాపూర్‌లో బీఆర్ఎస్, బీజేపీ లీడర్లపై ఫోకస్
- వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్న గాంధీభవన్







నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సుదీర్ఘ రాజకీయ చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీలో టికెట్ల కొట్లాట ఒక ప్రహసనంలా మారింది. అభ్యర్థుల నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ పూర్తయినప్పటికీ తొలి జాబితాలో ఎవరికి అవకాశం దక్కుతుందో అనేది మాత్రం ఇప్పట్లో తేలేటట్టు లేదు. కీలక నాయకులకు మాత్రమే మొదటి జాబితాలో ఛాన్స్ రానుందంటున్నారు. నాలుగైదు నియోజకవర్గాల్లో బీఆర్ఎస్, బీజేపీ అసమ్మతి నేతలపై ఫోకస్ పెట్టినందున అక్కడ ఇంత కాలం పనిచేసిన ఆశావహులకు నిరాశ తప్పేలా లేదు. మరికొన్ని నియోజకవర్గాల్లో ముగ్గురు నలుగురు చొప్పున టికెట్లు ఆశిస్తున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో 10 అసెంబ్లీ నియో జకవర్గాలున్నాయి. ఇప్పటికే బీఆర్ఎస్ 9 మంది అభ్యర్థుల్ని ప్రకటించింది. కాంగ్రెస్ సైతం తొలి జాబితాను ప్రకటించేందుకు సిద్ధం చేసిందని చెబుతున్నారు. సెప్టెంబర్ రెండో వారం వరకు అభ్యర్థుల్ని పూర్తి స్థాయిలో ప్రకటించే అవకాశముంది. కాంగ్రెస్‌లో ప్రభుత్వం, పార్టీ పరంగా అనేక కీలక పదవుల్లో కొనసాగిన నాయకులున్నారు. పలు నియోజకవర్గాల్లో ఇప్పటికే టికెట్ రేసులో ఉన్న ఒకరిద్దరు నాయకులు ఇటీవల బీఆర్ఎస్‌లో చేరారు. సీఎం కేసీఆర్ సొంత జిల్లా కావడంతో వచ్చే ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలిచేందుకు కాంగ్రెస్ పెద్దలు ఇతర నాయకులపై ఫోకస్ పెట్టినట్టు తెలుస్తోంది. బీఆర్ఎస్, బీజేపీలోని అసమ్మతి నాయకుల్ని చేర్చుకుని టికెట్లు ఇచ్చేందుకు పరిశీలిస్తుండటంతో ఆ స్థానాల్లో అభ్యర్థుల ప్రకటన ఆలస్యమయ్యే అవకాశముంది.

తొలి జాబితాలో చోటెవ్వరికో..?

ఇటీవల గాంధీ భవన్‌లో టీపీసీసీ ఎన్నికల పరిశీలనా కమిటీ సమావేశం జరిగింది. వచ్చిన దరఖాస్తుదారుల్లో ఎవరికి ప్రజల్లో ఆదరణ ఉంది. ఆర్థిక, సామాజిక, రాజకీయ స్థితిగతులేంటనే విష యాలపై సూచన ప్రాయంగా ఆ సమావేశంలో చర్చించి నట్టు వార్తలు వచ్చాయి. 40 మందితో తొలి జాబితాను ప్రకటించే అవకాశమున్నందున అందులో ఉమ్మడి మెదక్ జిల్లాలో ఎవరికి చోటు లభిస్తుందనే అంశంపై ఆసక్తి నెలకొంది. జిల్లాలో సంగారెడ్డి నియోజకవర్గం నుంచి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నారు. ఆయన తిరిగి వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతూ దరఖాస్తు కూడా చేశారు. అయితే ఆయనకు తొలి జాబితాలో చోటు తప్పక ఉంటుందని ఆయన అనుచరులు చర్చించుకుంటున్నారు. అందోల్ నియోజకవర్గం నుంచి మాజీ ఉప ముఖ్యమంత్రి, ఏఐసీసీ పరిశీలకులుగా నియమించబడిన దామోదర రాజనర్సింహ పేరు కూడా ఉండే అవకాశముంది. వీరిద్దరితో జహీరాబాద్ ఎస్సీ రిజర్వుడ్ స్థానం నుంచి డాక్టర్ చంద్రశేఖర్‌కు ఛాన్స్ ఇస్తారంటున్నారు. ఆయన బీజేపీని వీడి ఇటీవలే కాంగ్రెస్‌లో చేరారు. అక్కడి నుంచి అనేక సార్లు ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా పనిచేసిన గీతారెడ్డి అరోగ్య సమస్యల వల్ల పోటీ చేసేందుకు ఇష్టపడటం లేదు. నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఉన్న నరోత్తం కూడా ఇటీవల బీఆర్ఎస్‌లో చేరిపోయారు. దాంతో చంద్రశేఖర్‌కు జహీరాబాద్ టికెట్ ఖరారు చేస్తారనే ప్రచారం జరుగుతోంది. మిగతా నియోజకవర్గాల్లో మాత్రం వడపోత తర్వాతనే అభ్యర్థుల్ని ప్రకటించే ఛాన్స్ ఉంది.

ఇతర పార్టీలపై ఫోకస్

ఉమ్మడి మెదక్ జిల్లాలో 2014 నుంచి బీఆర్ఎస్ పట్టుబిగించింది. అత్యధిక స్థానాల్లో బీఆర్ఎస్ గెలుస్తూ వస్తోంది. అయితే ఈ సారి ఎక్కువ స్థానాల్లో గెలిచేందుకు కాంగ్రెస్ అధిష్టానం పట్టుదలతో పావులు కదుపుతున్నది. జగ్గారెడ్డి, దామోదర, చంద్రశేఖర్‌తో పాటు మరో ఐదారు చోట్ల గెలిచి తీరుతామని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. అందుకే బీఆర్ఎస్, బీజేపీలో ఉన్న అసమ్మతి నేతల్లో ముఖ్యులపై గాంధీభవన్ దృష్టి సారించినట్టు తెలుస్తోంది. ఇప్పటికే బీఆర్ఎస్‌లో తన కొడుక్కు టికెట్ రాలేదన్న నెపంతో మైనంపల్లి హనుమంతరావు తిరుగుబాటుకు సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం పార్టీ నుంచి దూరం కాకపోయినా మంత్రి హరీశ్‌రావుపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేసిన హనుమంతరావు వారం రోజుల తర్వాత తన వైఖరి ప్రకటిస్తానని చెప్పారు. ఈ నేపథ్యంలో మెదక్ నుంచి కాంగ్రెస్ తరపున మైనంపల్లి రోహిత్‌కు టికెట్ ఇస్తారనే చర్చ నడుస్తోంది. రోహిత్‌కు టికెట్ ఇస్తే బీఆర్ఎస్ నుంచి భారీ స్థాయిలో వలసలు ఉండే అవకాశముంది. గెలిచి తీరుతామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. మరో పక్క దుబ్బాక నుంచి బీజేపీ ఎమ్మెల్యేగా ఉన్న రఘునందన్‌రావుపై కూడా కాంగ్రెస్ ముఖ్య నాయకులు ఫోకస్ పెట్టినట్టు చెబుతున్నారు. ఆయన కాంగ్రెస్‌లోకి వస్తే పటాన్‌చెరు నియోజకవర్గం నుంచి అవకాశం ఇస్తారనే గుసగుసలు వినిపిస్తున్నాయి. మరో పక్క నర్సాపూర్ టికెట్ విషయంలో బీఆర్ఎస్ మల్లగుల్లాలు పడుతోంది. సిట్టింగ్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి బీఆర్ఎస్ టికెట్ ఇవ్వకపోతే ఆయన్ను కాంగ్రెస్ వైపు తిప్పుకోవాలన్నది కాంగ్రెస్ పెద్దల ఆలోచన. ఒక వేళ మదన్‌రెడ్డికే బీఆర్ఎస్ టికెట్ వస్తే అప్పుడు సునీతా లక్ష్మారెడ్డికి కాంగ్రెస్ టికెట్ ఇవ్వొచ్చనే ప్రచారముంది.

టికెట్ టెన్షన్‌లో ఆశావాహులు

ఎప్పటి నుంచో పార్టీ కోసం పనిచేస్తూ సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల్లో ఉంటున్న కాంగ్రెస్ ఆశావహుల్లో టికెట్ వస్తుందా..? రాదా..? అనే టెన్షన్ కనిపిస్తోంది. పటాన్‌చెరు నుంచి టికెట్ ఆశిస్తున్న కాట శ్రీనివాస్ గౌడ్‌తో పాటు గత ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేసిన గాలి అనిల్‌కుమార్ కూడా పోటీలో ఉన్నారు. వీరిద్దరిలో ఎవరికి టికెట్ వస్తుందో అంతుచిక్కని పరిస్థితుల్లో మధ్యలో మూడో వ్యక్తిగా బీజేపీ ఎమ్మెల్యే పేరు పరిశీలిస్తుండటంతో ఆశావహుల్లో టెన్షన్ తీవ్రమైంది. మెదక్ నుంచి మైనంపల్లి రోహిత్‌కు టికెట్ ఇస్తే ఇన్నాళ్లుగా పార్టీ కోసం కష్టపడి పనిచేసిన మా సంగతేంటని మ్యాడం బాలకృష్ణ, శశిధర్‌రెడ్డి ప్రశ్నించే అవకాశముంది. నర్సాపూర్ టికెట్ కోసం గాలి అనిల్‌కుమార్ ఆశపడుతున్నారు. అక్కడ కూడా ఇతర పార్టీల నాయకులకు ఛాన్స్ ఇస్తే అనిల్‌కుమార్ తిరుగుబాటు చేసే అవకాశమూ లేకపోలేదు. నారాయణఖేడ్ నుంచి సంజీవరెడ్డి, మాజీ ఎమ్మెల్యే సురేష్‌షెట్కర్ ఇద్దరూ తీవ్రంగా టికెట్ కోసం ప్రయత్నిస్తున్నారు. రెండు గ్రూపుల్లో ఎవరికిచ్చినా మరో గ్రూపు సహకరించకపోవచ్చని చెబుతున్నారు. గజ్వేల్ నుంచి మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, సిద్దిపేట నుంచి సూర్యవర్మతో పాటు అర డజన్ మంది టికెట్ కోసం దరఖాస్తు చేశారు. దుబ్బాక నుంచి కత్తి కార్తిక గౌడ్ సేవా కార్యక్రమాలతో పాటు పార్టీ

మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన పట్నం మహేందర్ రెడ్డి

పలువురి శుభాకాంక్షలు





నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ, గనులు, భూగర్భవనరుల శాఖ మంత్రిగా ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి బాధ్యతలు స్వీరించారు. బుధవారం మధ్యాహ్నం రెండు గంటలకు డా. బీఆర్ అంబేద్కర్ సచివాలయంలోని మొదటి అంతస్తులో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. శాంతికుమారి, పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ కె. అశోక్‌రెడ్డి, డైరెక్టర్ బి రాజమౌళి సమక్షంలో మంత్రి ఛార్జ్ తీసుకున్నారు. అంతకు ముందు ఉదయం నుంచే ఆయనకు రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల నుంచి అభినందనల వర్షం కురిసింది. పూలగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలియజేశారు. వందలాది మంది అభిమానులు రంగారెడ్డి జిల్లా తాండూరు, కొడంగల్‌తోపాటు ఇతర ప్రాంతాల నుంచి బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి వచ్చారు. ఈ మేరకు సచివాలయంలోని మంత్రి చాంబర్‌ను ప్రత్యేకంగా అలంకరించారు. బాధ్యతల స్వీకరణకు ముందు చాంబర్‌లో ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. వేదపండితుల ఆశీర్వాదాల మధ్య కార్యక్రమం నిర్వహించారు. అనంతరం తొలి ఫైల్‌పై సంతకం చేశారు. వికారాబాద్ జెడ్పీ చైర్‌పర్సన్, మంత్రి భార్య పట్నం సునితా మహేందర్‌రెడ్డి, కుటుంబ సభ్యులతో కలిపి మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, వి. శ్రీనివాస్‌గౌడ్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, మల్లారెడ్డి ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి, ఎమ్మెల్యేలు పట్నం నరేందర్ రెడ్డి, మంచిరెడ్డి కిషన్ రెడ్డి, టి.ప్రకాష్‌గౌడ్, కాలే యాదయ్య, మాధవరం కృష్ణారావు, బాల్క సుమన్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మెన్ అల్లం నారాయణ, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి బసవపున్నయ్య, సీనియర్ జర్నలిస్టులు రమేశ్ హజారీ, మారుతిసాగర్, తదితరులు హాజరయ్యారు. ఇదిలావుండగా సమాచార శాఖ అదనపు డైరెక్టర్ నాగయ్య కాంబ్లె, జాయింట్ డైరెక్టర్లు డీఎస్ జగన్, శ్రీనివాస్, వెంకటరమణ, సీఐఈ రాధాకిషన్, మీడియా అకాడమీ కార్యదర్శి వెంకటేశ్వర్‌రావు, మంత్రి ప్రమాణ స్వీకారం ఫోటోను ప్రత్యేకంగా తయారు చేయించి మంత్రికి అందజేశారు. అలాగే వరంగల్ చారిత్రక వేయిస్తంభాల ఆలయం ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ మంత్రి మహేందర్‌రెడ్డిని ఆశీర్వదించారు.

పక్కపక్కనే రంగారెడ్డి జిల్లా మంత్రుల ఛాంబర్లు

రంగారెడ్డి జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులకు సచివాలయంలో పక్కపక్కనే చాంబర్లు కేటాయించడం కూడా బాధ్యత స్వీకరణ కార్యక్రమంలో చర్చనీయాంశమైంది. రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా ఉన్న పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డికి కూడా మొదటి అంతస్తులో ఇప్పటికే చాంబర్ ఉంది. ఇప్పుడు సబితారెడ్డికి పట్నం మహేందర్‌రెడ్డి అల్లుడైన సంగతి తెలిసిందే. మంత్ర సబిత చాంబర్ తర్వాతి చాంబర్‌ను కేటాయించారు దీంతో ఆ జిల్లా వాసులు సంతోషం వ్యక్తం చేశారు. అత్తా, అల్లుళ్లకు పక్కపక్కనే చాంబర్లు ఇవ్వడం యాధృచ్ఛికమేనని, ఇందులో విశేషమేమీ లేదని చెప్పుకోవడం గమనార్హం.

టీవీవీపీ అటానమస్ హోదాను రద్దు చేయాలి

- వైద్యారోగ్యశాఖలో విలీనం చేయాలి:టీయుఎంహెచ్ఇయూ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ వైద్య విధాన పరిషత్ అటానమస్ హోదాను రద్దు చేసి వైద్యారోగ్యశాఖలో విలీనం చేయాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (టీయుఎంహెచ్ఇయూ- సీఐటీయూ అనుబంధం) డిమాండ్ చేసింది. ఈ మేరకు యూనియన్ గౌరవాధ్యక్షులు భూపాల్, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండీ ఫసియొద్దీన్, కె.యాదానాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వి.మరియమ్మ, రాష్ట్ర కమిటీ సభ్యులు భైరపాక శ్రీనివాస్, రాష్ట్ర కమిటీ సభ్యురాలు భూలక్ష్మి వైద్యారోగ్యశాఖ కార్యదర్శి ఎస్.ఏ.ఎం.రిజ్వీని కలిసి వినతిపత్రం సమర్పించారు. టీవీవీపీని రద్దు చేసి డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ సర్వీసెస్‌గా మార్చాలనీ, ఉద్యోగులకు 010 పద్దు కింద ట్రెజరీ ద్వారా జీతాలు ఇవ్వాలనీ, డిపార్ట్‌మెంట్ ప్రమోషన్ కమిటీ (డీసీపీ) ఏర్పాటు చేసి వెంటనే 317 జీవోతో నిమిత్తం లేకుండా పదోన్నతులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ప్రమోషన్ లేని కేటగిరీలకు కూడా ఆ సౌకర్యం కల్పించాలనీ, కాంట్రాక్ట్ సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తేదీన జీతాలు ఇవ్వాలనీ, కాంట్రాక్ట్ సిబ్బందికి సమాన పనికి – సమాన వేతనం ఇవ్వాలని కోరారు. టీవీవీపీ పరిధిలో 174 ఆస్పత్రుల్లో 5,184 మంది రెగ్యులర్, 1,095 మంది కాంట్రాక్ట్, 2,029 మంది అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు పని చేస్తున్నారని తెలిపారు. అనేక సంవత్సరాల నుంచి పని చేస్తున్నప్పటికీ వీరికి 010 పద్దు ద్వారా ట్రెజరీ జీతాలు లేవనీ, హెల్త్ కార్డులు ఇవ్వడం లేదనీ, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేదనీ, సకాలంలో జీతాలు రాని పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఉమ్మడి ప్రభుత్వ నిర్ణయంతో నష్టం

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి ప్రభుత్వం వీవీపీకి అటానమస్ హెూదా కల్పించి వైద్యారోగ్యశాఖలో భాగం కాకుండా చేయడంతో ఉద్యోగులు తీవ్రంగా నష్టపోయారని రిజ్వీ దృష్టికి తీసుకెళ్లారు. తెలంగాణ వచ్చాక కూడా అటానమస్ హెూదా రద్దు చేయకపోవడంతో ఇతర ప్రభుత్వ ఉద్యోగులు పొందుతున్న సౌకర్యాలకు పరిషత్ ఉద్యోగులు నోచుకోవడం లేదని తెలిపారు.

పాతబస్తీలో దారుణం

- యువతిపై నకిలీ బాబా లైంగికదాడి

నవతెలంగాణ - ధూల్ పేట్

హైదరాబాద్ పాతబస్తీలోని బండ్లగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటుచేసుకుంది. మంత్రాల పేరుతో 21 ఏండ్ల యువతిపై ఓ నకిలీ బాబా లైంగికదాడికి పాల్పడ్డాడు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇన్‌స్పెక్టర్ తెలిపిన వివరాల ప్రకారం.. భవానీ నగర్ ప్రాంతానికి చెందిన బాధిత యువతికి 3 నెలల కిందట పెండ్లయింది. కాగా, ఆమెకు ఆరోగ్యం బాగాలేదని గత నెల బండ్లగూడ ప్రాంతానికి చెందిన బాబా మదర్ ఖాన్ దగ్గరకు అత్తమామలు తీసుకెళ్లారు. దాంతో అతడు ఇంటికి వచ్చి చూసి ఆమెకు దెయ్యం పట్టిందని, తన ఇంటికి ఆమెను తీసుకురావాలని చెప్పాడు. అలా వెళ్ళిన యువతికి మంత్రం చేస్తానని మాయమాటలు చెప్పి ఆమె కళ్లకు గంతలు కట్టి గదిలో బంధించి ఆమెపై లైంగికదాడికి పాల్పడ్డాడు. దాంతో కుటుంబ సభ్యులు భవాని నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సంఘటన బండ్లగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుందని వారిని అక్కడికే పంపించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. నకిలీ బాబా ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. ఎస్ఐ శాకీర్ అలీ దర్యాప్తు చేస్తున్నారు.

స్మైల్ ప్లీజ్ !

- విక్రమ్ ల్యాండర్‌ని ఫొటో తీసిన ప్రజ్ఞాన్ రోవర్
- విడుదల చేసిన ఇస్రో



బెంగళూరు : విక్రమ్ ల్యాండర్ ఫొటోను ప్రజ్ఞాన్ రోవర్ క్లిక్ మనిపించింది. రోవర్‌లోని నావిగేషన్ కెమెరాలు బుధవారం ఉదయం ఈ చిత్రాన్ని తీశాయని ఇస్రో తెలిపింది. చంద్రయాన్-3లోని నావిగేషన్ కెమెరాలను లేబరేటర్ ఫర్ ఎలక్ట్రో ఆప్టిక్స్ సిస్టమ్స్ (ఎల్ఇఒఎస్) అభివృద్ధిపరిచిందని ఇస్రో వెల్లడించింది. చంద్రుని ఉపరితలంపై దిగిన కాసేపటికి బయటకు వచ్చిన ప్రజ్ఞాన్ రోవర్ చంద్రుడిపై తిరుగుతోంది. ఫొటోలు తీస్తూ, తనకు అప్పగించిన ప్రయోగాలను నిర్వహిస్తోంది. చాస్ట్ (చంద్రుని ఉపరితలంపై థెర్మోఫిజికల్ ప్రయోగం), ఐఎల్ఎస్ఏ (ఇన్‌స్ట్రుమెంట్ ఫర్ లూనార్ సెస్మిక్ యాక్టివిటీ)లను మోహరించడం ల్యాండర్ చిత్రంలో కనిపిస్తోంది. ల్యాండర్‌లోని నాలుగు పేలోడ్‌లలో ఈ రెండు ఉన్నాయి. చాస్ట్ పేలోడ్‌తో దక్షిణ ధృవం వద్ద చంద్రుని ఉపరితలంపై గల మట్టి ఉష్ణోగ్రతలను లెక్కిస్తారు. ల్యాండ్ అయిన ప్రదేశంలో నేల కంపించిన తీవ్రతను గణించడం ఐఎల్ఎస్ఏ లక్ష్యంగా వుంది. ఈ ప్రాంతంలో సల్ఫర్ వుందని రోవర్‌లోని ఎల్ఐబిఎస్ పరికరం మంగళవారం ధ్రువీకరించింది. ఆర్బిటర్లలోని పరికరాల వల్ల గతంలో ఇది సాధ్యం కాలేదని ఇస్రో పేర్కొంది.

2న ఆదిత్య ప్రయోగం

ఆదిత్య ఎల్-1 ప్రయోగంపై దేశ ప్రజల్లో ఆసక్తి పెరిగింది. సెప్టెంబర్ రెండున 11.50 గంటలకు శ్రీహరి కోట నుంచి పిఎస్ఎల్‌వి సి-57 రాకెట్ ద్వారా ఆదిత్యఎల్-1 ప్రయోగించనున్నారు. 15 లక్షల కిలోమీటర్ల దూరంలోని లాగ్రా సియు1(ఎల్1) అనే చోట హాలో కక్షలో ఉపగ్రహం చేరి సూర్యుడుపై పరిశోధనలు చేయనుంది. ఇందుకుగాను నాలుగు నెలలకు పైగా సమయం పడుతుంది. ఏపిఎస్ఎల్‌వి-సి57 ఆదిత్య ఎల్1 మిషన్ ప్రయోగానికి సన్నాహాలు జరుగుతున్నాయని... లాంచ్ రిహార్సల్ - వెహికల్ అంతర్గత తనిఖీలు పూర్తయ్యాయి' అని ట్విట్టర్‌లో ఇస్రో పోస్ట్ చేసింది. సూర్యుడిని అధ్యయనం చేసే లక్ష్యంతో ప్రారంభించబడిన భారతదేశపు మొట్టమొదటి సోలార్ మిషన్ ఆదిత్య-ఎల్1. ఈ ప్రయోగాన్ని వీక్షించేందుకు ఇప్పటికే ఆన్‌లైన్‌లో దరఖాస్తులు వెల్లువెత్తాయి.

ఆశలన్నీ ఐఆర్‌పైనే!

పీఆర్సీ కమిటీ కోసం ఎదురుచూపు

- అసెంబ్లీలో, స్వాతంత్ర్య దినోత్సవంలో కేసీఆర్ హామీ
- సీపీఎస్‌ను రద్దు చేయాలంటూ ఉద్యోగుల డిమాండ్
- త్వరలో సంఘాలతో సీఎం భేటీ?
- ఉద్యమబాటలో ఉపాధ్యాయులు





నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల వేతన సవరణ కమిషన్ (పీఆర్సీ) కమిటీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. మధ్యంతర భృతి (ఐఆర్)ని ప్రకటించాలని కోరుతున్నారు. ఈ ఏడాది జూన్ 30తో మొదటి పీఆర్సీ గడువు ముగిసింది. జులై ఒకటి నుంచి కొత్త వేతనాలు అమలు కావాలి. కానీ రాష్ట్ర ప్రభుత్వం పీఆర్సీ కమిటీని ఇంత వరకు నియమించలేదు. అయితే పీఆర్సీ కమిటీ వేస్తామనీ, ఐఆర్ ప్రకటిస్తామని ఇటీవల నిర్వహించిన అసెంబ్లీ సమావేశాల్లో, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారు. దీంతో ఉద్యోగులు, ఉపాధ్యాయుల ఆశలన్నీ ఐఆర్‌పైనే ఉన్నాయి. అక్టోబర్ నాలుగున రాష్ట్రంలోని ఓటర్ల తుదిజాబితాను ఎన్నికల కమిషన్ ప్రకటిస్తుంది. ఆ తర్వాత ఎప్పుడైనా అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశమున్నది. ఈలోపు ఐఆర్ ప్రకటిస్తారని ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఆశిస్తున్నారు. సీఎం కేసీఆర్ సైతం ఆర్థిక శాఖ అధికారులతో ఐఆర్‌పై సంప్రదించినట్టు తెలిసింది.

ఎన్నికల్లో ప్రయోజనమే కీలకం...

ఎంత శాతం ఇస్తే రాష్ట్ర ఖజానాపై ఎంత భారం పడుతుందన్న లెక్కలు ఆర్థిక శాఖ అధికారులు వేసినట్టు సమాచారం. 2023-24 బడ్జెట్‌లో ప్రభుత్వం ఉద్యోగుల జీతభత్యాలకు రూ.38,627.52 కోట్లు కేటాయించింది. ప్రతినెలా జీతాలు, పెన్షన్లకు కలిపి రూ.4,500 కోట్లు ఖర్చవుతున్నది. అయితే ఒక శాతం ఐఆర్ ఇస్తే నెలకు రూ.30 కోట్లు ప్రభుత్వంపై అదనంగా భారం పడనుంది. ఈ లెక్కన నెలకు ఐదు శాతానికి రూ.150 కోట్లు, పది శాతానికి రూ.300 కోట్లు, 15 శాతానికి రూ.450 కోట్లు ఖర్చవుతాయి. అయితే సెప్టెంబర్ నుంచి అమలు చేయాలా? లేక అక్టోబర్ నుంచి అమలు చేయాలా? అన్న దానిపై సమాలోచనలు జరుగుతున్నాయి. ఏదైనా అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ప్రయోజనం కలిగేలా సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకుంటారని నిపుణులు చెప్తున్నారు. అంటే ఎన్నికలకు ముందే ప్రకటించిన ఐఆర్‌తో కలిపి ఉద్యోగులు, ఉపాధ్యాయులు కొత్త వేతనాలు తీసుకోవాలి. అప్పుడే బీఆర్ఎస్ అనుకున్నట్టుగా ఎన్నికల్లో లాభం కలుగుతుంది. ఈ నేపథ్యంలో వచ్చేనెలలోనే ఐఆర్ ప్రకటించి అక్టోబర్‌లో పెరిగిన వేతనాలు పొందుతారంటూ సీఎం ప్రకటించే అవకాశమున్నది. అంతకుముందు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులతో కేసీఆర్ సమావేశమవుతారని తెలుస్తున్నది. ఆ తర్వాతే ఐఆర్‌పై నిర్ణయం తీసుకుంటారని సమాచారం. ఇంకోవైపు పీఆర్సీ కమిటీ ఏర్పాటుకు సంబంధించి ప్రభుత్వం కసరత్తును ప్రారంభించినట్టు తెలిసింది. అందుకోసం సీనియర్ ఐఏఎస్ అధికారుల పేర్లను పరిశీలిస్తున్నట్టు సమాచారం.

పీఎఫ్‌ఆర్డీఏను రద్దు చేయాలంటున్న ఉద్యోగులు

'పాత పెన్షన్ పునరుద్ధరణ పట్ల సానుకూల దృక్పథంతో ప్రభుత్వం ఉంది. ఆలోచించి నిర్ణయం తీసుకుంటుంది.'అంటూ అసెంబ్లీలో సీఎం కేసీఆర్ ప్రకటించారు. దీనిపై సీపీఎస్ ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేశాయి. సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలంటూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటి వరకు రాజస్థాన్ ఛత్తీస్‌ఘడ్ జార్ఖండ్, పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్, కర్నాటక రాష్ట్రాలు సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్‌ను అమలు చేస్తున్నాయి. అయితే సీపీఎస్‌ను రద్దు చేయాలంటూ ఉద్యోగుల నుంచి వచ్చిన వినతుల నేపథ్యంలో ఆర్థిక శాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేస్తున్నట్టు లోక్‌సభలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించడం పట్ల ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ డెవలప్‌మెంట్ అథారిటీ (పీఎఫ్‌ఆర్డీఏ) చట్టాన్ని రద్దు చేయాల్సిందేనని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. దేశవ్యాప్తంగా 84 లక్షల మంది సీపీఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఓపీఎస్ పరిధిలోకి వస్తారు. తెలంగాణలో 1.72 లక్షల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ప్రయోజనం కలుగుతుంది. అందువల్ల కేంద్రం నిర్ణయం తీసుకోకుంటే బీఆర్ఎస్ ప్రభుత్వం సీపీఎస్‌ను రద్దు చేసి దక్షిణాదిలో తొలిరాష్ట్రంగా నిలవాలని వారు కోరుతున్నారు. సీపీఎస్‌ను రద్దు చేస్తే రాష్ట్ర ప్రభుత్వానికి అదనంగా భారం పడదు. ఇంకోవైపు రాష్ట్ర ప్రభుత్వం, ఉద్యోగులకు చెందిన రూ.16,500 కోట్లు ఎస్‌పీఎస్ ట్రస్టులో ఉన్నాయి. సీపీఎస్‌ను రద్దు చేస్తే ఆ సొమ్మును రాష్ట్ర ప్రభుత్వమే సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించుకోవడానికి వీలవుతుందని విద్యావేత్తలు చెప్తున్నారు.

యూఎస్‌పీసీ ఆధ్వర్యంలో 1న చలో హైదరాబాద్

సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయులు ఉద్యమబాట పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు ఉపాధ్యాయ సంఘాలు ఉద్యమ కార్యాచరణను ప్రకటించాయి. అందులో భాగంగా ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీసీ) ఆధ్వర్యంలో దశలవారీ పోరాట కార్యక్రమాన్ని నిర్వహించింది. మండల, జిల్లా స్థాయిలో నిరసనలు చేపట్టింది. వచ్చేనెల ఒకటిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నది. పీఆర్సీ కమిటీని వేయాలనీ, జులై ఒకటి నుంచి ఐఆర్ మంజూరు చేయాలనీ, ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు, నియామకాలు చేపట్టాలనీ, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలనీ, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేసి ఆ వ్యవస్థను రద్దు చేయాలనీ, 317 జీవో బాధితులకు న్యాయం చేయాలనీ, సీఎం కేసీఆర్ హామీ మేరకు 5,571 పీఎస్‌హెచ్ఎం పోస్టులను మంజూరు చేయాలనీ, ఎన్‌ఈపీని రద్దు చేయాలనీ, ఐటీ మినహాయింపు పరిమితిని పెంచాలనీ, రూ.398 స్పెషల్ టీచర్ల సర్వీసుకు నోషనల్ ఇంక్రిమెంట్ ఇవ్వాలనీ, 2004, సెప్టెంబర్ ఒకటికి ముందు నియామకమైన ఉపాధ్యాయులకు ఓపీఎస్ ఇవ్వాలనీ, ట్రెజరీల్లో ఆమోదం పొంది ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లులంటినీ సత్వరమే చెల్లించాలనీ, పండితులు, పీఈటీలకు పదోన్నతులు కల్పించాలి'అంటూ యూఎస్‌పీసీ డిమాండ్ చేస్తున్నది. వచ్చేనెల ఒకటిన పెన్షన్ విద్రోహదినం పాటిస్తున్నట్టు ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి (జాక్టో) ప్రకటించింది. పాఠశాల స్థాయిలో నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరు కావాలనీ, భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేయాలని కోరింది.



జయహో..ప్రజ్ఞానంద...

చెన్నై విమానాశ్రయంలో ఘన స్వాగతం

చెన్నై: అజర్ బైజాన్‌లో జరిగిన ఫిడే ప్రపంచకప్ రన్నరప్‌గా నిలిచిన 18ఏళ్ల ప్రజ్ఞానందకు చెన్నై ఎయిర్‌పోర్ట్‌లో ఘన స్వాగతం లభించింది. తమిళనాడు ప్రభుత్వ అధికారులు, కళాకారులు, విద్యార్థులు, అభిమానులు పూలు చల్లుతూ, అభినందనలు తెలుపుతూ స్వాగతం పలికారు. విమానాశ్రయం నుంచి బయటకు వచ్చిన ప్రజ్ఞానందను చూసేందుకు అభిమానులు, మీడియా సభ్యులు అత్యధిక సంఖ్యలో విచ్చేశారు. అలాగే ప్రజ్ఞానందకు స్వీట్లు, బొకేలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రజ్ఞానంద మాట్లాడుతూ.. తనను ఆహ్వానించడానికి ఇంతమంది రావడం చాలా సంతోషంగా ఉందని, ఇది నిజంగా నమ్మశక్యం కావడం లేదన్నాడు. క్రికెట్ స్టార్లకు మాత్రమే ఇంతటి గౌరవం దక్కుతుందని, తనకు ఆ విధమైన ప్రశంసలు, అభిమానులు రావడం ఆనందంగా ఉందని పేర్కొన్నాడు. తాను పాల్గొనే ప్రతి టోర్నమెంట్‌కు తన తల్లి నాగలక్ష్మి హాజరయ్యేదని, ఎక్కడ బసచేసినా భోజనాన్ని తయారుచేసే బాధ్యతను ఆమె తీసుకొనేదని అన్నాడు. జర్మనీలోని డ్యూసెల్‌డార్ఫ్‌లో జరిగిన ఫిడే ప్రపంచ ర్యాపిడ్ టీమ్ ఛాంపియన్‌కు, అజర్‌బైజాన్‌లోని బాకు వేదికగా జరిగిన ప్రపంచకప్ చెస్ ఛాంపియన్‌షిప్‌లకు ఆమె చేతి వంట సాంబారు అన్నం మాత్రమే తిన్నానని అన్నాడు.

ర్యాంకింగ్స్‌లోనూ పైపైకి..

ప్రపంచకప్ చెస్ రన్నరప్‌గా నిలిచిన ప్రజ్ఞానంద కెరీర్‌లోనే అత్యధిక రేటింగ్స్ సాధించాడు. రన్నరప్‌గా నిలవడంతో 2727.2 పాయింట్లు సొంతం చేసుకున్నాడు. అంతేకాదు లైవ్ రేటింగ్స్‌లో టాప్ 20 ర్యాంక్‌లో నిలిచాడు. టైటిల్ నెగ్గిన కార్ల్‌సన్ టాప్ ర్యాంక్‌లో కొనసాగుతున్నాడు. ప్రజ్ఞానంద భారత సీనియర్ గ్రాండ్‌మాస్టర్ విశ్వనాథన్ ఆనంద్, చదరంగం లెజెండ్ గ్యారీ కాస్పరోవ్‌ల నుండి ప్రశంసలు పొందాడు. ట్విటర్



వేదికగా కాస్పరోవ్ 'కష్టమైన ఎత్తులతో ప్రత్యర్థి ముందు దృఢంగా ఉంటాడు' అని పేర్కొన్నాడు.

తమిళనాడు సీఎం స్టాలిన్ ప్రశంసలు..

రూ.30 లక్షల చెక్కు అందజేత

తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌ను ప్రజ్ఞానంద తన కుటుంబసభ్యులతో కలిసి కలిశాడు. ఈ సందర్భంగా స్టాలిన్ ప్రజ్ఞానందను ప్రశంసలతో ముంచెత్తారు. తమిళనాడుతోపాటు యావత్ దేశం గర్వించేలా గొప్ప ప్రదర్శన కనబర్చావంటూ కొనియాడారు. అలాగే ప్రోత్సాహకంగా రూ.30 లక్షల చెక్కును అందించి మెమెంటోను బహుకరించారు. తమిళనాడు యువజన సంక్షేమం, క్రీడాశాఖ ఉదయనిధి స్టాలిన్ కూడా ప్రజ్ఞానందను శాలువాతో సత్కరించారు.



శభాష్ ప్రణయ్

హైదరాబాద్: కోపెన్‌హగన్ వేదికగా జరిగిన ప్రతిష్ఠాత్మక ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో కాంస్య పతకంతో మెరిసిన యువ షట్లర్ హెచ్ఎస్ ప్రణయ్ అభినందనల జల్లు కురుస్తూనే ఉన్నది. కాంస్య పతకంతో హైదరాబాద్‌లో అడుగుపెట్టిన ప్రణయ్‌ను జాతీయ బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్, గురుసాయిదత్, గోపీ తల్లి సుబ్బరావమ్మ సన్మానం చేసి చిరు సత్కారం చేశారు. ప్రపంచ బ్యాడ్మింటన్ టోర్నీలో పతకంతో దేశానికి, రాష్ట్రానికి పేరు, ప్రఖ్యాతలు తీసుకురావడం గర్వకారణమని సుబ్బరావమ్మ పేర్కొన్నారు. అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ అందిస్తున్న ప్రోత్సాహం మరువలేనిదని ఆమె అన్నారు. సన్మాన కార్యక్రమంలో సీనియర్ కోచ్ రాజేందర్, అనిల్ పాల్గొన్నారు.

పెగూలా, వోండ్రుసోవా శుభారంభం

అన్‌సీడెడ్ చేతిలో ఓడిన గార్సియా

యుఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ

న్యూయార్క్: యుఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ మహిళల సింగిల్స్‌లో 2వ సీడ్ సబలెంకా(రష్యా), 3వ సీడ్ పెగూలా(అమెరికా), 9వ సీడ్ వోంద్రుసోవా(చెక్) శుభారంభం చేయగా.. 7వ సీడ్ గార్సియా(ఫ్రాన్స్) తొలిరౌండ్‌లోనే ఇంటిదారి పట్టింది. మంగళవారం రాత్రి జరిగిన తొలిరౌండ్ పోటీల్లో పెగులా 6-2, 6-2తో జియోర్గి(ఇటలీ), వోంద్రుసోవా 6-3, 6-0తో హాన్స్(కొరియా)పై సునాయాసంగా విజయం సాధించారు. ఇక గార్సియా(ఫ్రాన్స్) 4-6, 1-6తో వాంగ్(చైనా) చేతిలో ఓటమిపాలైంది.

మరో పోటీలో 17వ సీడ్ కీస్(అమెరికా) 6-2, 6-4తో ఆర్యంకా రస్(నెదర్లాండ్స్)పై, 25వ సీడ్ ప్లిస్కోవా(చెక్) 6-1, 6-4తో రూసే(జర్మనీ)పై, కెనిన్(అమెరికా) 7-6(7-2), 6-4తో బోర్డన్(జర్మనీ)పై గెలిచారు. ఒక 12వ సీడ్ క్రేజీకోవా(చెక్) 4-6, 6-7(3-7)తో అన్‌సీడేడ్ బ్రోంజెట్టి(ఇటలీ) చేతిలో ఓటమిపాలైంది.



అల్కరాజ్ సునాయాసంగా..

ఇక పురుషుల సింగిల్స్‌లో టాప్‌సీడ్ కార్లోస్ అల్కరాజ్(స్పెయిన్) శుభారంభం చేశాడు. బుధవారం జరిగిన తొలిరౌండ్ పోటీలో అల్కరాజ్ 6-2, 3-2తో ఆధిక్యతలో ఉన్న దశలో కూఫర్(జర్మనీ) గాయం కారణంగా మ్యాచ్‌నుంచి వైదొలిగాడు. ఇతర పోటీల్లో 5వ సీడ్ సిన్నర్(ఇటలీ) 6-3, 6-1, 6-1తో హంట్మన్(జర్మనీ)పై, 26వ సీడ్ ఎవాన్స్(బ్రిటన్) 6-4, 6-2, 7-5తో గలన్(కొలంబియా)పై సునాయాసంగా నెగ్గి రెండోరౌండ్‌లోకి ప్రవేశించారు. ఇక స్విట్జర్లాండ్‌కు చెందిన వావ్రింకా 7-6(7-5), 6-2, 6-4తో నిషియోకా(జపాన్)పై గెలుపొందగా.. ఐదుసెట్ల హోరాహోరీ పోరులో హుర్కరాజ్, చైనాకు చెందిన యు గెలిచారు. హుర్కరాజ్(పోలండ్) 4-6, 5-7, 7-6(7-5), 6-3, 6-1తో హుస్టర్(స్విట్జర్లాండ్)పై, చైనాకు చెందిన యు 3-6, 6-4, 2-6, 6-4, 6-2తో లాజోవిక్(క్రొయేషియా)పై నెగ్గి ముందుకు దూసుకెళ్లారు. ఇక 13వ సీడ్ డి-మేనర్(ఆస్ట్రేలియా) 6-2, 3-6, 6-1, 7-5తో సికాటోవిక్(కజకిస్తాన్)పై నెగ్గి రెండోరౌండ్‌లోకి ప్రవేశించారు.

బాబర్, ఇఫ్తికార్ సెంచరీలు

నేపాల్‌పై 238పరుగుల తేడాతో పాకిస్తాన్ గెలుపు

ఆసియాకప్ క్రికెట్ టోర్నీ



ముల్తాన్(పాకిస్తాన్): ఆసియా కప్ 2023లో పాకిస్తాన్ జట్టు శుభారంభం చేసింది. బుధవారం జరిగిన గ్రూప్-ఏ తొలి లీగ్ మ్యాచ్‌లో పాకిస్తాన్ జట్టు 238పరుగుల తేడాతో నేపాల్‌పై ఘన విజయం సాధించింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన పాక్ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి 342 పరుగులు చేసింది. కెప్టెన్ బాబర్ అజామ్(151) రికార్డు సెంచరీకి తోడు ఇఫ్తికార్(109నాటౌట్) శతకంతో కదం తొక్కాడు. పాకిస్తాన్ జట్టు 124పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడ్డ వీరిద్దరూ కలిసి 5వ వికెట్‌కు 218పరుగులు జతచేశారు. ఛేదనలో నేపాల్ జట్టు 23.4ఓవర్లలో 104పరుగులకు ఆలౌటైంది. షాదాబ్‌కు నాలుగు, షాహిన్, రవూఫ్‌కు రెండేసి వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ బాబర్‌కు లభించగా.. నేడు శ్రీలంక-బంగ్లాదేశ్‌ల మధ్య మ్యాచ్ జరగనుంది.

రికార్డుల బాబర్..

పాకిస్తాన్ జట్టు కెప్టెన్ బాబర్ అజామ్ నేపాల్‌పై సెంచరీ చేసి పలు రికార్డులను తన ఖాతాలో వేసుకున్నాడు. నేపాల్‌పై బాబర్ అజామ్ 109బంతులు ఆడి 10 బౌండరీల సాయంతో కెరీర్‌లో 19వ సెంచరీని నమోదు చేశాడు. దాంతో వన్డేల్లో అత్యధిక సెంచరీలు చేసిన ప్లేయర్ల జాబితాలో 15వ స్థానానికి చేరుకున్నాడు. ఈ క్రమంలో డేవిడ్ వార్నర్(19 సెంచరీలు) రికార్డును సమం చేశాడు. సయీద్ అన్వర్(20) తర్వాత పాక్ తరఫున అత్యధిక వన్డే శతకాలు బాదిన పాకిస్తాన్ ఆటగాడిగానూ నిలిచాడు. అలాగే అత్యంత వేగంగా 19 సెంచరీలు చేసిన ప్లేయర్‌గా చరిత్ర సష్టించాడు. బాబర్‌కు 19సెంచరీలు సాధించేందుకు కేవలం 102 ఇన్నింగ్స్‌లు మాత్రమే తీసుకున్నాడు. ఈ క్రమంలో దక్షిణాఫ్రికా ఆటగాడు హషీమ్ ఆమ్లా (104 ఇన్నింగ్స్‌ల్లో) పేర ఉన్న రికార్డును చెరిపేసాడు.

స్కోర్‌బోర్డు..

పాకిస్తాన్ ఇన్నింగ్స్: ఫకర్ జమాన్ (సి)ఆసిఫ్ (బి)కరణ్ 14, ఇమామ్ (రనౌట్) 5, బాబర్ (సి)సందీప్ (బి)సోంపాల్ 151, రిజ్వాన్ (రనౌట్) దిపేంద్ర 44, అఘా సల్మాన్ (సి)కుశాల్ బుర్టెల్ (బి)లమిచ్చెనె 5, ఇఫ్తికార్ (నాటౌట్) 109, షాదాబ్ (బి)సోంపాల్ 4, అదనం 10. (50 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి) 342పరుగులు.

వికెట్ల పతనం: 1/21, 2/25, 3/111, 4/124, 5/338, 6/342

బౌలింగ్: సోంపాల్ 10-1-85-2, కరణ్ 9-0-54-1, గుల్షన్ 4-0-35-0, రాజ్‌వన్షి 10-0-48-0, లమిచ్చెనె 10-0-69-1, దేశ్‌పాండే 6-0-40-0, కుశాల్ 1-0-10-0

నేపాల్ ఇన్నింగ్స్: కుశాల్ (సి)రిజ్వాన్ (బి)షాహిన్ అఫ్రిది 8, ఆసిఫ్ (సి)ఇఫ్తికార్ (బి)నసీమ్ 5, రోహిత్ (ఎల్‌బి)షాహిన్ అఫ్రిది 0, ఆరిఫ్ (బి)హరీస్ రవూఫ్ 26, సోంపాల్ (సి)రిజ్వాన్ (బి)రవూఫ్ 28, గుల్షాన్ (సి)ఫకర్ జమాన్ (బి)షాదాబ్ 13, దిపేంద్ర (బి)నవాజ్ 3, కుశాల్ మల్లా (సి)ఇఫ్తికార్ (బి)షాదాబ్ 6, సందీప్ (బి)షాదాబ్ 0, కరణ్ (నాటౌట్) 7, లలిత్ (ఎల్‌బి)షాదాబ్ 0, అదనం 8. (23.4ఓవర్లలో ఆలౌట్) 104పరుగులు.

వికెట్ల పతనం: 1/10, 2/10, 3/14, 3/73, 5/82, 6/90, 7/91, 8/91, 9/104, 10/104

బౌలింగ్: షాహిన్ అఫ్రిది 5-0-27-2, నసీమ్ షా 5-0-17-1, రవూఫ్ 5-1-16-2, షాదాబ్ 6.4-0-27-4, నవాజ్ 2-0-13-1.


ఎన్నికల భద్రతపై పోలీసులకు శిక్షణ

సీఈఓ వికాస్‌రాజ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రానున్న అసెంబ్లీ ఎన్నికలకు సన్నాహకంగా రాష్ట్ర పోలీసు అధికారులకు ఒకరోజుపాటు సమగ్ర శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు ప్రధాన ఎన్నిల అధికారి వికాస్ రాజ్ తెలిపారు. ఎన్నికల ప్రక్రియను సజావుగా, సురక్షితమైనదిగా నిర్ధారించడానికి, కీలకమైన భద్రతా మాడ్యూళ్లపై వారి అవగాహనను పెంపొందించే లక్ష్యంతో బుధవారం ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయంలో ఈ శిక్షణను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతికత యొక్క డైనమిక్ స్వభావాన్ని గుర్తుచేశారు. ఎన్నికలకు సంబంధించిన సంఘటనల గురించి మీడియా విస్తృతంగా కవరేజ్ చేయడంతో దిద్దుబాటు చర్యలను వేగంగా అమలు చేయడంలో వచ్చే ఇబ్బందిని ఆయన వివరించారు. ఎన్నికల సమయంలో భద్రతను కాపాడుకోవడానికి పోలీసు అధికారులు కొత్త వ్యూహాలు, సాంకేతికతలను స్వీకరించడానికి ఈ శిక్షణ కీలకమైన అవకాశాన్ని అందించిందని చెప్పారు. డీజీపీ అంజనీ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల రోజున నగదు లేదా మద్యం అక్రమ రవాణా కోసం అనుమానిత వాహనాల తనిఖీల నుండి పోలింగ్ స్టేషన్ల నిర్వహణ వరకు వివిధ భద్రతా సంబంధిత అంశాలపై వివరించారు. ఎన్నికలను శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు మంచి పద్ధతులు, పారదర్శకత పాటించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా దాదాపు 700 మంది పోలీసు సిబ్బందిని మార్చినట్టు తెలిపారు. ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, కర్నాటక, ఒరిస్సా రాష్ట్రాలతో కూడిన అంతర్ రాష్ట్ర సరిహద్దుల్లో దాదాపు 80-85 చెక్‌పోస్టుల ఏర్పాటును ఆయన హైలైట్ చేశారు. క్లోజ్-సర్క్యూట్ కెమెరాలతో అనుసంధానించిన ఆ చెక్ పాయింట్లు భద్రతా చర్యలను బలోపేతం చేయడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. చెక్ పోస్ట్‌ల్లో ఇతర శాఖలకు సంబంధించిన అధికారులతో కలిసి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పశ్చిమ బెంగాల్‌కు చెందిన సీఈఓ ఆరిజ్ అఫ్తాబ్ ఎన్నికలకు ముందున్న సన్నాహక పనులపై వివరణాత్మక ప్రదర్శనను అందించారు. పోలింగ్ బూత్‌ల వర్గీకరణ, వల్నరబిలిటీ అసెస్‌మెంట్‌ల గురించి ఆయన చర్చించారు, క్రిటికల్ అసెస్‌మెంట్‌లను నొక్కిచెప్పారు. తమిళనాడు సీఈఓ తిరు సత్యబ్రత సాహూ, సీనియర్ పోలీసు అధికారులకు సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్ (సీఏపీఎఫ్) అవసరాలు, ఇండక్షన్, డిప్లాయిమెంట్ మరియు డి- ఇండక్షన్ గురించి అవగాహన కల్పించారు. రాష్ట్ర పోలీసుల మోహరింపు వ్యూహాలను ఆయన పరిశోధించారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ), వ్యయ పర్యవేక్షణకు సంబంధించిన సంబంధిత సమస్యలపై దృష్టి సారించే శాంతిభద్రతల నిర్వహణను వివరించారు. అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సంజయ్ కుమార్ జైన్, అదనపు డీజీపీ మహేష్ భగత్, హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర , రాచకొండ పోలీస్ కమిషనర్ డీఎస్ చౌహాన్, అదనపు ప్రధాన ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, జాయింట్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సర్ఫ్రాజ్ అహ్మద్, మొత్తం 33 జిల్లాల పోలీసు సూపరింటెండెంట్, అదనపు ఎస్పీలు ఈ సమావేశానికి హాజరయ్యారు.

సైంధవ్‌లో పవర్‌ఫుల్ రోల్



ఆర్య

హీరోగా వెంకటేష్ నటిస్తున్న 75వ చిత్రం 'సైంధవ్'. శైలేష్ కొలను దర్శకత్వంలో నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్ పై వెంకట్ బోయనపల్లి నిర్మిస్తున్నారు. 8 మంది కీలక నటీనటుల చుట్టూ ఈ సినిమా కథ సాగుతుంది. ఇప్పటివరకు 7 పాత్రలను పరిచయం చేశారు. లేటెస్ట్‌గా బుధవారం సినిమాలోని మరో కీలక పాత్రను రివీల్ చేశారు. తెలుగు ప్రేక్షకులకు బాగా సుపరిచితుడైన కోలీవుడ్ స్టార్ ఆర్య ఈ చిత్రంలో మరో ముఖ్యమైన పాత్రలో నటిస్తున్నారు. మానస్‌గా ఫస్ట్ లుక్ పోస్టర్‌లో ఆర్య మెషిన్‌గన్‌తో ఫెరోషియస్‌గా కనిపిస్తున్నారు. ఇతర ప్రధాన పాత్రలను పరిచయం చేస్తూ రిలీజ్ చేసిన గ్లింప్స్‌లో వెంకటేష్, నవాజుద్దీన్ సిద్ధిఖీ, శ్రద్ధా శ్రీనాథ్, రుహాని శర్మ, ఆండ్రియా జెరెమియా, సారా, జయ ప్రకాష్ కనిపించారు. ఈ సినిమాని అన్ని దక్షిణాది భాషలతో పాటు హిందీలో క్రిస్మస్ సందర్భంగా డిసెంబర్ 22న రిలీజ్ చేస్తున్నారు.



కార్తికేయ, నేహాశెట్టి

కలెక్షన్లు పెరుగుతున్నాయ్

కార్తికేయ, నేహా శెట్టి జంటగా నటించిన చిత్రం 'బెదురులంక 2012'. లౌక్య ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ మీద రవీంద్ర (బెన్నీ) బెనర్జీ ముప్పనేని నిర్మించిన ఈ సినిమాకు క్లాక్స్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రం గత వారం విడుదలై విజయవంతంగా ప్రదర్శించబడుతోంది. ఈ సందర్భంగా చిత్రయూనిట్ బుధవారం నిర్వహించిన విజయోత్సవ సభకు హీరో శ్రీ విష్ణు, దర్శకుడు అజయ్ భూపతి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. హీరో కార్తికేయ మాట్లాడుతూ, 'కలెక్షన్లు డే బై డే పెరుగుతూనే ఉన్నాయి. మేం నమ్మి తీసుకున్న నిర్ణయాన్ని ప్రేక్షకులు సమర్థించడం, సపోర్ట్ చేయడం అనేది నాకు పెద్ద సక్సెస్ అనిపిస్తుంది. గత నాలుగైదేళ్లుగా ఎన్నో రకాల పాత్రలు చేస్తున్నాను. ఇప్పుడు ఇన్నాళ్లకు నేను నమ్మింది జరిగింది. నాకు పెద్ద రిలీఫ్ అనిపించింది' అని తెలిపారు.'కార్తికేయ ఎప్పటికప్పుడు కొత్త కొత్త పాత్రలు చేస్తూనే ఉన్నాడు. తనకి పెద్ద హిట్ పడాలని అనుకున్నాను. ఇప్పుడు ఈ సినిమాతో హిట్ కొట్టేశాడు' అని హీరో శ్రీ విష్ణు అన్నారు.

దర్శకుడు అజయ్ భూపతి మాట్లాడుతూ, 'కార్తికేయకు హిట్ వస్తే నాకు కూడా హిట్ వచ్చినట్టే. క్లాక్స్‌కు ఇంత మంచి హిట్ రావడం ఆనందంగా ఉంది' అని చెప్పారు. "నాకు రెండో హిట్ వచ్చినందుకు ఎంతో హ్యాపీగా ఉంది. ఆదరిస్తున్న ప్రేక్షకులకు కృతజ్ఞతలు' అని నాయిక నేహా శెట్టి అన్నారు.



శ్రీలీల, బాలకృష్ణ

గణపతి బప్ప మోరియా

త్వరలో రాబోతున్న వినాయక చవితి పండగ సంబురాలు బాలయ్య అభిమానులకు ఈ బుధవారంతోనే స్టార్ట్ అయ్యాయి. బాలయ్య తాజా చిత్రం 'భగవంత్ కేసరి'లోని గణేష్ ఆంథమ్ ప్రోమోను మేకర్స్ రిలీజ్ చేశారు. గణపతి బప్ప మోరియా అంటూ సాగే గణేష్ ఆంథమ్ గూస్‌బంప్స్ తెప్పిస్తుంది. ఈపాట ప్రోమోలో బాలకృష్ణ, శ్రీలీల.. బాబాయ్, అమ్మాయిగా కనిపించారు. అలాగే బిడ్డా ఆస్తలేదు.. సప్పుడు గట్టిగా చేయమను అని బాలయ్య అన్నదానికి శ్రీలీల సైతం మా చిచ్చా ఒచ్చిండు కొట్టర కొట్టు అంటూ ఊరమాస్ లెవల్లో డైలాగ్ చెప్పింది. దర్శకుడు అనిల్ రావిపూడి ప్రతి సినిమాలో ఒక యూనిక్ పాయింట్ ఉంటుంది. తమన్ సంగీతం అందించిన ఈ పాటను సెప్టెంబర్ 1న రిలీజ్ చేయనున్నారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, హరీష్ పెద్ది నిర్మిస్తున్న ఈ చిత్రంలో కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తుండగా, బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్ ఓ కీలక పాత్ర పోషిస్తున్నారు. దసరా కానుకగా అక్టోబర్ 19న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.


వినూత్న కథ

సాయి ధన్సిక, విమలారామన్, గణేష్ వెంకట్రామన్ ముఖ్య పాత్రధారులుగా తెరకెక్కిన చిత్రం 'అంతిమ తీర్పు'. శ్రీసిద్ధి వినాయక మూవీ మేకర్స్ పతాకంపై డి.రాజేశ్వరరావు నిర్మిస్తున్నారు. ఎ.అభిరామ్ దర్శకుడు. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం త్వరలోనే విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ నేపథ్యంలో ఈ చిత్ర ట్రైలర్‌ను హీరో శ్రీకాంత్ తన నివాసంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా నిర్మాత మాట్లాడుతూ, 'వినూత్న కథాంశంతో రూపొందిన చిత్రమిది. ప్రేక్షకులు కోరుకునే అన్ని అంశాలు ఇందులో ఉన్నాయి. సాయిధన్సిక నటన సినిమాకు హైలైట్‌గా నిలుస్తుంది. పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ పూర్తి చేసి త్వరలోనే చిత్రాన్ని విడుదల చేస్తాం' అని తెలిపారు.



నవచిత్రం

బంధాలకు ప్రతీకగా డుమ్మారే డుమ్మా



రామ్, సయీ మంజ్రేకర్

రామ్ పోతినేని, బోయపాటి శ్రీను కాంబోలో రాబోతున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'స్కంద'-ది ఎటాకర్. ఈ సినిమా నుంచి బుధవారం 'డుమ్మారే డుమ్మా..' అంటూ సాగే పాటను మేకర్స్ రిలీజ్ చేశారు. తమన్ డిఫరెంట్ సిట్యువేషన్స్‌కి డిఫరెంట్ ట్రాక్‌లను స్కోర్ చేశారు. లేటెస్ట్‌గా సెలబ్రేషన్స్ వైబ్‌లతో ఈ పాటని నింపారు. ఇది పల్లె అందాన్ని, కుటుంబ సభ్యుల మధ్య గొప్ప బంధాన్ని చూపిస్తోంది. ప్రతి భావోద్వేగాన్ని, ప్రతి సందర్భాన్ని జరుపుకోవడానికి ఉన్న ప్రాముఖ్యతను ప్రజెంట్ చేస్తోంది. అలరించే ట్యూన్‌లానే విజువల్స్ కూడా ఆకట్టుకునేలా ఉన్నాయి.

ఈ పాటకు కళ్యాణ చక్రవర్తి త్రిపురనేని సాహిత్యం అందించగా, అర్మాన్ మాలిక్, అయ్యన్ ప్రణతి ఆహ్లాదకరంగా పాడారు. ఈ పాటలో రామ్, సయీ మంజ్రేకర్‌తో పాటు శ్రీకాంత్, గౌతమి కూడా సందడి చేశారు. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస చిట్టూరి నిర్మిస్తున్న ఈ సినిమా తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో సెప్టెంబర్ 15న రిలీజ్ కానుంది.

మెప్పించే రాజా.. రమ్యం

విగ్నేష్ రెడ్డి గవి, శ్రీ ఆశ్రిత జంటగా నటిస్తున్న సినిమా 'రాజా రమ్యం'. విలేజ్ డ్రామా కథతో ఈ చిత్రాన్ని దర్శకుడు ప్రనిల్ గౌరీ పాగ రూపొందిస్తున్నారు. గావి ఫిలిమ్స్, సిల్లీ మాంక్స్ స్టూడియోస్ పై కోకొండ జయచందర్ రెడ్డి, సంజయ్ రెడ్డి, అనిల్ పల్లాల నిర్మిస్తున్నారు. తాజాగా ఈ చిత్రం నుంచి 'ఏమి పాపం..' అనే లిరికల్ సాంగ్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. ఈ పాటకు సంగీత దర్శకుడు చరణ్ అర్జున్ సాహిత్యాన్ని అందించడంతో పాటు పాడటం విశేషం. హార్ట్ టచింగ్ లిరిక్స్, ట్యూన్‌తో సాగే ఈ పాట అందర్నీ విశేషంగా అలరించడం ఖాయం. ప్రస్తుతం షూటింగ్ తుది దశలో ఉన్న ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందు కొచ్చేందుకు సిద్ధమవుతోంది.



విగ్నేష్ రెడ్డి గవి, శ్రీ ఆశ్రిత

మొక్కలు నాటి సంరక్షించాలి : కార్పొరేటర్ సుజాతా నాయక్



నవతెలంగాణ - హస్తినాపురం

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, సంరక్షించుకోవాలని హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాతా నాయక్ అన్నారు. డివిజన్ పరిధిలోని జిల్లా పరిషత్ రోడ్ దేవకమ్మ తోట వద్ద హరితహారంలో భాగంగా బుధవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణతోపాటు భవిష్యత్ తరాలకు సంపూర్ణ ఆరోగ్యం, రక్షణ ఉంటుందని..వృక్ష సంపద విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి నాయకులు రాజు గౌడ్, గొడ్డలి కృష్ణ, దయ్యాల వెంకటేష్, మమతా మల్లేష్ గౌడ్, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఫండాల రాజశేఖర్ గౌడ్, మర్యాద రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఆర్ఎస్‌జేసీ వైస్ చైర్మెన్‌గా యాదవ రెడ్డి



నవతెలంగాణ - చైతన్యపురి

నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్(ఎన్ హెచ్ ఆర్ఎస్‌జేసీ) తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్‌గా వంగూరి యాదవ రెడ్డి నియామకం అయ్యారు. నియోజకవర్గ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ బుధవారం యాదవ రెడ్డిని కలిసి, శాలువా కప్పి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా యాదవ రెడ్డి మాట్లాడుతూ యూత్, చిల్డ్రన్స్, స్టూడెంట్స్, వర్కర్స్, ఉద్యోగులు, మహిళలు, పబ్లిక్‌కు హక్కులపై అవగాహన కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. 20 సంవత్సరాలుగా హ్యూమన్ రైట్స్ కమిషన్ లలో పని చేసినట్లు తెలిపారు. గతంలో జస్టిస్ సుభాషన్ రెడ్డి ఆధ్వర్యంలో పనిచేసి ఎంతోమందికి అండగా ఉన్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో గొడుగు శ్రీనివాస్, జగిని రమేష్, కొండ్ర శ్రీనివాస్, దుబ్బాక శేఖర్, పెంబర్తి శ్రీనివాస్, శ్రీమన్నారాయణ, కంచర్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చట్ట సభల్లో మాకు అవకాశం కల్పించాలి

- తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సిల్మర్తి శేఖం



నవతెలంగాణ -నాగోల్

చట్ట సభల్లోకి వెళ్లేందుకు ఎరుకల, గిరిజనులకు అవకాశం కల్పించాలని, అప్పుడే ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదుగుతామని తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సిల్మర్తి శేఖర్ అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడిచిపోతున్నా నేటికీ ఏ రాజకీయ పార్టీ కూడా ఎరుకల, గిరిజన సమాజాన్ని గుర్తించి. అవకాశాలు కల్పించలేక పోయారన్నారు. దీంతో ఆర్థికంగా, సామాజికంగా, చదువుల్లో కూడా వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఏడు లక్షల మంది ఎరుకల, గిరిజనులు ఉన్నప్పటికీ అన్ని రాజకీయ పార్టీలు ఇతర తెగల వారైనా లంబాడీ వారికి అవకాశాలు కల్పిస్తూ.. ఎరుకల, గిరిజనులకు అవకాశాలు కల్పించకపోవడం విచారకరమన్నారు. నేటికీ కులవృత్తిని నమ్ముకుని ఎంతోమంది జీవనం గడుపుతున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయం అంతంత మాత్రమే కొనసాగుతుండడంతో ఎరుకల, గిరిజనులు తయారు చేసిన వస్తువులకు ఆదరణ లేకపోవడంతో ఆర్థిక ఇబ్బందులతో పట్టణ ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారని చెప్పారు. కుల వృత్తినే నమ్ముకున్న తగిన ప్రోత్సాహం, ఆదరణ కరువై కుటుంబ పోషణ భారమైపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. నేటికీ ఎంతో మందికి పక్కా ఇళు లేక పూరి గుడిసెల్లోనే నివసిస్తున్నారని తెలిపారు. నిరు పేదలైన ఎరుకల, గిరిజనులకు డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించాలని కోరారు. ఇప్పటికైనా మా ఎరుకల, గిరిజన జాతిని గుర్తించి.. రాజకీయంగా సీట్లను కేటాయించి, చట్ట సభల్లోకి పంపించాలని కోరారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

- ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సాల్మన్ జోసెఫ్



నవతెలంగాణ- చైతన్యపురి

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే.. ప్రమాదాలను అరికట్టవచ్చని ఎల్బీనగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సాల్మన్ జోసెఫ్ అన్నారు. ఎల్బీనగర్ శివగంగా కాలనీ లోని నారాయణ పాఠశాలలో బుధవారం ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనంపై వెళ్లేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్, కారులో ప్రయాణిం చేటప్పుడు సీట్ బెల్ట్ ధరించాలన్నారు. సిగ్నల్స్ వద్ద రెడ్ లైట్ పడినప్పుడు తప్పనిసరిగా ఆగాలని సూచించారు. వేగంగా వాహనాన్ని నడపవద్దని కోరారు. హెల్మెంట్, సీట్ బెల్ట్ ధరించేలా మీ తల్లీదండ్రులకు తెలియపరచాలని విద్యార్థులకు సూచించారు. తర్వాత లా అండ్ ఆర్డర్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రవి ప్రసాద్, ప్రిన్సిపల్ హరి ప్రసాద్, ఏవో రాధ, ఏడీ నరేష్, సిహెచ్. రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

వ్యాపారం పేరుతో మోసం



- 10 కార్లు స్వాధీనం..ఇద్దరు వ్యక్తులు అరెస్ట్
- పరారీలో మరో ఇద్దరు
- రూ. కోటీ 20 లక్షల విలువ గల సొత్తు స్వాధీనం





నవతెలంగాణ - వనస్థలిపురం


విలాసవంతమైన జీవితం అనుభవించాలనే దురుద్దేశంతో ఓ నలుగురు వ్యక్తులు ఐపీఎల్ బెట్టిం గులు, ఇతరత్రా బిజినెస్‌లో పెట్టుబడులు పెట్టి నష్టపోయారు. దీంతో వారు కొత్త పద్ధతిలో వ్యాపారం పేరుతో మోసాలకు తెరలేపారు. ఈ నలుగురిలో ఇద్దరి వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.కోటీ 20లక్షల విలువ గల 10 కార్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. వనస్థలిపురం సీఐ జలంధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... చింతలగుంట బట్టు జానయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. శంకులోల్లు నాగరాజు.. దుర్గా నగర్ కాలనీ రోడ్ నెం-2 కర్మంఘాట్, బైరమాల్ గూడలో శివప్రకాష్ ట్రావెల్స్ అనే సెల్ఫ్ డ్రైవింగ్ కార్స్ బిజినెస్ చేస్తూండేవాడు. ఈ క్రమ ంలో సుమారు 10 మంది దగ్గర కార్లను కిరాయికి తీసుకొని సెల్ఫ్ డ్రైవింగ్ బిజినెస్ చేస్తూ యజ మానులకు ప్రతి నెలా కిరాయి డబ్బులు ఇస్తుండేవాడు. కానీ తక్కువ టైంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో ఐపీఎల్ బెట్టింగులు, ఇతర బిజినెస్‌లు పెట్టి డబ్బులు పోగొట్టుకున్నాడు. ఈ క్రమంలో బెక్కమ్ వెంకటేష్..బేతవోలు గ్రామం, సూర్యాపేట జిల్లా వడ్డీ వ్యాపారస్తుడి దగ్గర 10 శాతం వడ్డీ లెక్కన కిరాయికి తీసుకున్న కార్లను నాగరాజు తాకట్టు పెట్టాడు. కార్ల యజమానులను మోసం చేస్తూ వచ్చాడు. వనస్థలిపురం పోలీసులకు వచ్చిన ఫిర్యాదు మేరకు నాగరాజును అదుపులోకి తీసుకొని విచారించారు. తర్వాత బెక్కమ్ వెంకటేష్‌ను కూడా అరెస్ట్ చేసి 10 కార్లను రికవరీ చేశారు. పరారీలో ఇద్దరు వ్యక్తులు ఉన్నట్లు తెలిపారు. వారి గురించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉందన్నారు. అనంతరం ఈ కేసులో సమర్థవంతంగా పని చేసిన వనస్థలిపురం ఎస్ఐ నర్సింగ్ రాథోడ్, సిబ్బందిని వనస్థలిపురం ఏసీపీ అభినందించినారు.

కారు ఎత్తుకెళ్లిన ఇద్దరు వ్యక్తులు రిమాండ్

నవతెలంగాణ - నాగోల్

నాగోల్ ఫ్లైఓవర్ పై ఆదివారం రాత్రి ఓ కారు డ్రైవర్‌పై దాడి చేసి, కారు ఎత్తుకెళ్లిన ఇద్దరు వ్యక్తులను నాగోల్ పోలీసులు బుధువారం పట్టుకొని రిమాండ్‌కు తర లించారు. పోలీసుల కథనం ప్రకారం.. చాంద్రాయన్ గుట్ట ప్రాంతానికి చెందిన ఆజాం కార్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఆదివారం రాత్రి బోడుప్పల్ నుండి చాంద్రాయన్ గుట్టకు వెళ్తున్నాడు. నాగోల్ ఫ్లైఓవర్ వద్దకు రాగానే ఓ వ్యక్తి కారు ఆపి నాకు ఒక పర్సు దొరికిందని అందులో ఉన్న నెంబ రుకు ఫోన్ చేసి అందజేయాలని కోరాడు. దీంతో ఆజాద్ ఆ వ్యక్తికి ఫోన్ చేసి సమాచారం అందించగా..ఆ పార్సిల్ తనదేనని పది నిమిషాల్లో అక్కడికి చేరుకుని తీసు కుంటానని చెప్పాడు. దీంతో కారు డ్రైవర్ ఆజాం అతని కోసం ఎదురుచూస్తుండగా మరో ఇద్దరు వ్యక్తులు బైక్ పై వచ్చి ఆజాంపై దాడి చేసి డబ్బులను డిమాండ్ చేశారు. డబ్బులు లేవని చెప్పడంతో కారు తీసుకుని పారిపోయారు. బాధితుడు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు దర్యాప్తులో భాగంగా సీసీటీవీ ఫుటేజీల ద్వారా నేరస్తులను గుర్తించారు. మంగళవారం నాగోల్ బ్రిడ్జి వద్ద గల శ్రీ వైష్ణవి బార్ ప్రాంతంలో విచారించగా.. నిందితులు జి.మహేష్, బండి మనోజ్ కుమార్‌లని తెలిసింది. వెంటనే వారిని పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వారి వద్ద నుండి ఒక కారు, బైక్‌లను సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేశారు.

సమాజ సేవలో ముందుండాలి : నిరాజ్ సింగ్



నవతెలంగాణ - సంతోష్ నగర్

యువత సమాజసేవలో ముందుండాలని ఇంటర్నే షనల్ హ్యూమన్స్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ ఆర్గనైజేషన్ నేషనల్ ప్రెసిడెంట్ నిరాజ్ సింగ్ అన్నారు.వార్షికోత్సవంలో భాగంగా వివిధ రాష్ట్రాల నాయకులు, అధ్యక్షులు హాజర య్యారు. ఈ సందర్భంగా మెమెంటోలు, సర్టిఫికెట్లు అందజేస్తూ శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనం తరం ప్రెసిడెంట్ నిరాజ్ సింగ్ మాట్లాడుతూ యువత అని రంగాల్లో రాణించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు అనేక సంక్షేమ ఫలాలు అందిస్తున్నాయని కొనియా డారు. యువత రాబోయే తరాలకు గుర్తుండాలంటే.. నిరు పేదలకు సహాయ సహకారాలు అందిస్తూ అండగా ఉండా లని కోరారు. ఈ కార్యక్రమంలో రామ్ నారాయణ, ఈశ్వర్, సునీల్, మహమ్మద్ ఆరిఫ్ ఖాన్ పాల్గొన్నారు.



మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్‌గుల్ గ్రామంలో చేపట్టిన హనుమాన్ దేవాలయ నిర్మాణం కోసం ది భాగ్యనగర్ రైతు సేవా సహకార సంఘం బ్యాంక్ చైర్మన్ మర్రి నరసింహారెడ్డి బుధవారం 1లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - బడంగ్‌పేట్

సెప్టెంబర్ 1న మహా ధర్నా

- ఉపాధ్యాయ సంఘం పోరాట కమిటీ రాష్ట్ర కార్యదర్శి గాలయ్య

నవతెలంగాణ - వనస్థలిపురం / తుర్కయంజాల్

ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీయూ) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న హైదరాబాదులో ధర్నా చౌక్ వద్ద నిర్వహించనున్న మహా ధర్నాను జయప్రదం చేయాలని ఉపాధ్యాయ సంఘం పోరాట కమిటీ రాష్ట్ర కార్యదర్శి ఈ. గాలయ్య కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన మాట్లాడుతూ పీఆర్‌సీ కమిటీ వేసి వెంటనే ఐఆరు ఇవ్వాలన్నారు. సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని, ఎన్పీఎస్ రద్దు చేయాలని కోరారు. ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు కల్పించాలన్నారు. పండిట్, పీఈటీల పోస్టులు అప్గ్రేడేషన్ చేయాలన్నారు. 317 జీవోలోని బాధితులకు న్యాయం చేయాలని కోరారు. హైదరాబాద్ ఇంద్రా పార్క్ ధర్నా చౌక్ వద్ద మహాధర్నా కార్యక్రమాన్ని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని జిల్లా ఉపాధ్యక్షులు బి. రాములయ్య, కల్పన అబ్దుల్లాపూర్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏ. చంద్రయ్య , కే మహిపాల్‌లు కోరారు.

ప్రసిద్ధ హాస్పిటల్‌లో అరుదైన శస్త్ర చికిత్స



నవతెలంగాణ- సిటీబ్యూరో

ప్రసిద్ధ హాస్పిటల్‌లో డాక్టర్లు సూర్యప్రకాశ్, భార్గవ్‌ల ఆధ్వర్యంలో బుధవారం అరుదైన శస్త్ర చికిత్స చేశారని హాస్పిటల్ ఎండీ చైతన్య రాజు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ ఎల్బీనగర్‌కు చెందిన అనంతోజు సముద్రమ్మ (77) కడుపు నొప్పితో హాస్పిటల్‌లో అడ్మిట్ అయిందన్నారు. ఆమెకు వివిధ రకాల పరీక్షలు చేయగా..కడుపులో కణితి ఉందని తేలిందన్నారు. వెంటనే ఆపరేషన్ చేసి 12 కిలోల కణితిని బయటకు తీసినట్లు చెప్పారు. ప్రస్తుతానికి ఆమె ఆరోగ్యం నిలకడగానే ఉందన్నారు. అనంతరం సముద్రమ్మ కుటుంబ సభ్యులు హాస్పిటల్ యజమానానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, నర్సులు, సముద్రమ్మ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

'సెప్టెంబర్ 3న పద్మశాలి శంఖరావం'



నవతెలంగాణ - ఎల్బీనగర్

సెప్టెంబర్ 3న సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో పద్మశాలి శంఖరావం నిర్వహించనున్నట్లు తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి రవిరాల సంధ్యారాణి తెలిపారు. ఎల్బీనగర్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో పద్మశాలీలకు దక్కాల్సిన రాజకీయ వాటా దక్కాలి అన్నారు. దానికోసం 3న నిర్వహించే శంఖరావంకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం శంఖరావం బ్రోచర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మచ్చ ప్రభాకర్, ముఖ్య కార్యదర్శి చిక్క భారతి, ఉపాధ్యక్షురాలు గర్దాసు చంద్రకళ, గౌరవ ఉపాధ్యక్షురాలు వర్దలీల, ఉమా శ్రీనివాస్, మాధవి పాల్గొన్నారు.

నారాయణ ఈ టెక్నో స్కూల్‌లో రక్షా బంధన్



నవతెలంగాణ- సంతోష్ నగర్

చంపాపేట్‌లోని నారాయణ ఈ టెక్నో స్కూల్‌లో బుధవారం ఘనంగా రక్షా బంధన్‌ను నిర్వ హించారు. ఈ సందర్భంగా పిల్ల లు ఎంతో ఉత్సాహంతో రాఖీలు కట్టుకున్నారు. తర్వాత రక్షా బంధన్ ప్రాముఖ్యతను తెలుసు కున్నారు. అనంతరం మిఠాయిల తో వారి ఆనందాన్ని పంచుకు న్నారు. ఈ కార్య క్రమంలో ఏజీ ఎం హేమంబర్, డీజీఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం హేమంబర్, పీఆర్ఐ రవి ప్రసాద్, ప్రిన్సిపల్ రోహిణి, వైస్ ప్రిన్సిపల్స్ భాగ్యలక్ష్మి, ఎ. గీత తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ గేమ్స్‌లో

సత్తా చాటిన లార్డ్స్ స్కూల్ విద్యార్థులు



నవతెలంగాణ-మీర్‌పేట్

తెలంగాణ రాష్ట్ర స్కూల్ గేమ్ ఫెడరేషన్‌లో జిల్లెలగూడ లార్డ్స్ హై స్కూల్ విద్యార్థులు అండర్ 14 విభాగంలో సత్తా చాటారు. ముగ్గురు విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికయ్యారు.ఈ సందర్భంగా లార్డ్స్ విద్యాసంస్థల చైర్మన్ సిద్దాల బీరప్ప మాట్లాడుతూ మా విద్యాసంస్థల్లో విద్యార్థులకు చదువుతోపాటు ఆటలు, ఇతర ఽ ఆక్టివిటీస్ తప్పనిసరిగా నేర్పిస్తామని అన్నారు. విద్యార్థుల మానసిక, శారీరక స్థితిగతులను ఆటలు మాత్రమే మారుస్తాయని చెప్పారు. లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్లో విద్యకు ఎంత స్థానం ఉంటుందో ఆటపాటలకు అంతే స్థానం ఉంటుందని పేర్కొన్నారు.

మంత్రి సబితా ఇంద్రారెడ్డిని

భారీ మెజార్టీతో గెలిపిస్తాం

రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కర్రే కృష్ణ

నవతెలంగాణ - బడంగ్‌పేట్

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు కర్రే కృష్ణ అన్నారు. ఈ మేరకు బుధవారం మంత్రి సబితా ఇంద్రారెడ్డిని ఆమె నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ మంత్రి సబితా ఇంద్రారెడ్డితోనే బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి జరిగిందన్నారు. నియోజకవర్గాన్ని తన కుటుంబంలాగా చూసుకునే మంత్రికి అండగా ఉంటామన్నారు. ఆయనతో పాటు నాయకులు హనుమంతరావు, రఘుపతి, నవీన్ తదితరులు ఉన్నారు.

స్థలం కేటాయించాలని మంత్రికి వినతి



నవతెలంగాణ - మీర్ పేట్

ఆర్యవైశ్య సంఘం భవనానికి స్థలం కేటాయించాలని కోరుతూ బాలాపూర్ ఆర్యవైశ్య సంఘం ట్రస్ట్ సభ్యులు బుధవారం రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాలాపూర్ ఆర్యవైశ్య సంఘం, వాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానం నిర్మాణ కమిటీ ట్రస్టు చైర్మన్ తేరేటిపల్లి శ్రీనివాస్ గుప్తా, అధ్యక్షులు శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ..మహేశ్వరం నియోజవర్గం బాలాపూర్ మండల పరిధిలో అత్యధికంగా ఆర్యవైశ్యులు నివాసం ఉంటున్నారని తెలిపారు. అందుకు గానూ ఆర్యవైశ్య సంఘం భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ విషయంపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో ప్రధాన కార్యదర్శి ఇరువెంటి సురేష్ గుప్తా, కోశాధికారి గందే వెంకటేశ్వర్లు గుప్తా తదితరులు పాల్గొన్నారు.

శిలాఫలకాలు సరే.. పనులెప్పుడు మరి

- మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాఘవేందర్ రెడ్డి



నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గంలో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి.. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఒకే రోజు 65 అభివృద్ధి పనులకు శిలాఫలకాలు వేయడం భాగానే ఉంది కానీ పనులు ఎప్పుడు మొదలు పెడతారని మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ప్రశ్నించారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న అల్మాస్ గూడలోని యూత్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తన అనుచరులతో కలిసి బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని హడావుడిగా ఒకే రోజు 65కు పైగా వివిధ అభివృద్ధి పనులకు రూ.12కోట్లా 30లక్షల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారన్నారు. నాలుగు సంవత్సరాల కాలంగా చేయని అభివృద్ధి.. కేవలం ఈ మూడు నెలల్లో ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. గతంలో కూడా మంత్రి ఎన్నికల సమయంలో ఇదే విధంగా హడావుడిగా దాదాపు వందకు పైగా శంకుస్థాపనలు చేశారని గుర్తుచేశారు. కానీ అప్పటి అభివృద్ధి పనులే ఇప్పటికీ పూర్తికాలేదన్నారు. చెరువుల సుందరీకరణ, ట్రంక్ పైపు లైన్ నిర్మాణం, నాళాల విస్తీర్ణ పనులు చేపట్టి దాదాపు ఏడాది గడుస్తున్నా ఇప్పటికీ పూర్తికాలేదన్నారు.అభివృద్ధి పేరుతో మంత్రి సబితా ఇంద్రారెడ్డి మరోసారి ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు.ఈ సమావేశంలో ఏదుళ్ళ ప్రతాప్ రెడ్డి, సామ ప్రభాకర్ రెడ్డి, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాలపై అవగాహన ఉండాలి



- సహాయ సంచాలకులు డాక్టర్. విదిశ

నవతెలంగాణ - ధూల్ పేట్

ప్రజల దైనందిన జీవితంలో వినియోగించే వస్తువులపై భారతీయ ప్రామాణిక సంస్థ (బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్) ప్రమాణాలపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ హైదరాబాద్ శాఖ సహాయ సంచాలకులు డాక్టర్.విదిశ అన్నారు. సిటీ కళాశాల స్టాండర్డ్ క్లబ్, భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో హాల్ మార్కింగ్, ఐఎస్ఐ మార్క్‌లపై నిర్వహించిన అవగాహనా సదస్సులో ఆమె ప్రధాన వక్తగా పాల్గొని మాట్లాడారు. భారతదేశంలో వస్తు ఉత్పత్తి వినియోగానికి సంబంధించి పాటించాల్సిన ప్రమాణాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. భారత ప్రామాణిక సంస్థ సర్టిఫికేషన్ ప్రాముఖ్యత, ఆవశ్యకతను వివరిస్తూ.. దేశ వ్యాప్తంగా అనేక పరిశ్రమలలో తయారయ్యే వస్తు విభాగాలకు బీఐఎస్ జారీచేసే నాణ్యతా ప్రమాణాల కోడ్స్ గురించి వివరించారు. బంగారం, వెండి నాణ్యతా ప్రమాణాల హాల్ మార్కింగ్ గురించి జాగ్రత్త వహించాలని సూచించారు. ప్రిన్సిపాల్ ఆచార్య పి.బాల భాస్కర్ మాట్లాడుతూ.. స్టాండర్డ్ క్లబ్ ల ద్వారా నేర్చుకున్న జ్ఞానాన్ని మార్కెట్లో వివిధ రకాల వస్తువులు కొనుగోలు చేసేటప్పుడు అన్వయించుకోవాలని కోరారు. తదనంతరం విద్యార్థులకు వివిధ వస్తువుల ప్రమాణాలను గుర్తించడంలో పోటీలు నిర్వహించి, పదివేల రూపాయల నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిటీ కళాశాల స్టాండర్డ్ క్లబ్ మెంటర్ డాక్టర్ వై.వాసుదేవ రెడ్డి, భౌతికశాస్త్ర విభాగ అధిపతి డాక్టర్.వినోదిని, తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల ఫోరం అధ్యక్షులు అంబు రాథోడ్, డాక్టర్. పర్వతాలు, డాక్టర్. చిన్నికృష్ణ, డాక్టర్. లక్ష్మీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

బొడ్రాయి ఉత్సవాలకు దండెం బ్రదర్స్ విరాళం



నవతెలంగాణ- అబ్దుల్లాపూర్ మెట్

పెద్దఅంబర్‌పేటలో నాభిశిల, పోత లింగన్నల స్వామి విగ్రహాల పున:ప్రతిష్ట కోసం దండెం బ్రదర్స్.. దండెం నరసింహారెడ్డి, దండెం కృష్ణారెడ్డి,(కౌన్సిలర్) దండెం రాంరెడ్డి (టీపీసీసీ కార్యదర్శి)లు వారి తల్లీదండ్రుల జ్ఞాపకార్థం బుధవారం రూ.లక్షా యాభై ఐదు వేలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యనిర్వాహక సభ్యులు దండెం రాంరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక పండుగలని అన్నారు. పెద్ద అంబర్ పేటలో సెప్టెంబర్ 2 నుంచి 5వ తేదీ వరకు జరిగే బొడ్రాయి, పోత లింగన్న స్వామి పర్వదిన ఉత్సవాలను పట్టణ ప్రజలు ఘనంగా నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. ఎన్నో ఏండ్ల నుంచి మా తల్లీదండ్రుల పేరు మీద అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ..తమ వంతు బాధ్యతగా సేవా కార్యక్రమాలు చేస్తామని అన్నారు.

హామీల అమలులో రాష్ట్ర సర్కార్ విఫలం



నవతెలంగాణ - బడంగ్ పేట్

గత ఎన్నికల హామీలను అమలు చేయడంలో సీఎం కేసీఆర్ ఘోరంగా విఫలమయ్యారని మహేశ్వరం నియోజక వర్గం టీడీపీ ఇంచార్జి ఎడ్ల మల్లేష్ ముదిరాజ్ అన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు బుధ వారం ఆర్డీఓ కార్యాలయం కందుకూరు, బాలాపూర్ మం డల తహశీల్దార్ మాధవిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లేష్ ముదిరాజ్ మాట్లాడుతూ పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు, నిరుద్యోగ భృతి, రైతులకు రుణ మాఫీ, పంట బీమా, ధరణిలో ఉన్న లోపాలు, మహిళా సంఘాలకు వడ్డీ రాయితీని బ్యాంక్ ఖాతాలో జమ చేయాలన్నారు. ఈ హామీలన్నీ నెరవేర్చకపోతే తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల అధ్యక్షులు బాలరాజు, మహేశ్వరం మండలం అధ్యక్షులు నరేష్ నేత, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కృష్ణ యాదవ్, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు సవెందర్ చౌహన్, కొమరేష్, శ్రీనివాస్, వెంకటయ్య పాల్గొన్నారు.

రాఖీ పండుగ సందర్భంగా మహిళలకు ఆర్టీసీ బంపర్ ఆఫర్


కే. కవిత

నవతెలంగాణ-బోడుప్పల్

రాఖీ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ ఆర్టీసీ మహిళలకు బంపర్ ఆఫర్ ప్రకటించినట్లు ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కే. కవిత తెలిపారు. ఆమె ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో బుధవారం మాట్లాడుతూ.. రాఖీ పండుగ రోజు ఆర్టీసీ బస్సులలో ప్రయాణించిన మహిళలు తమ టికెట్ వెనుకాల తన పేరు, ఫోన్ నెంబరు రాసి బస్టాండ్‌లలో ఏర్పాటు చేసిన బాక్సులలో వేయాలని తెలిపారు. అనంతరం తీసే లక్కీ డ్రాలో గెలిచిన మహిళలకు విలువైన బహుమతులను అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి మహిళా వినియోగించుకొని లబ్ధిపొందాలని డిపో మేనేజర్ సూచించారు.

చిల్కానగర్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని వినతి



నవతెలంగాణ-ఉప్పల్

చిల్కానగర్ డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత జోనల్ కమిషనర్ పంకజను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. డివిజన్‌లోని మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్, బీరప్ప గడ్డలోని శివరేజ్ పైప్ లైన్ వేసిన ప్రాంతంలో సీసీ రోడ్లు, సీనియర్ సిటిజన్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. వెంటనే పనులకు నిధులు కేటాయిస్తామని జోనల్ కమిషనర్ హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎద్దుల కొండల్ రెడ్డి, శ్యామ్ ఉన్నారు.

స్వయం ఉపాధితో యువత ఎదుగుదల



నవతెలంగాణ-బోడుప్పల్

స్వయం ఉపాధితో యువత ఎదుగుదల సాధ్యమైతుందని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి అన్నారు. బుధవారం కార్పొరేషన్ పరిధిలోని సరస్వతీ నగర్‌లో శ్రీ మల్లికార్జున రాయల్ ఎన్ ఫీల్డ్ సర్వీసు సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. యువతకు విద్యను అభ్యసించడం ఒక్కటే మార్గం కాదని, తనలో స్వయం ఉపాధికి కావాల్సిన నైపుణ్యం కూడా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పులకండ్ల హేమలత జంగారెడ్డి, పీర్జాదిగూడ కార్పొరేటర్ కౌడె పోచయ్య, నాయకులు పులకండ్ల జంగారెడ్డి, తాల్క శత్రజ్ఞ, పులకండ్ల కీర్తన్ రెడ్డి, శ్రీహరి గౌడ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

'సమస్యలు పరిష్కరించే వరకూ ఉద్యమిస్తాం'



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రజా సమస్యలను పరిష్కరించే వరకు ఉద్యమిస్తామని బీజేపీ నాయకులు గడ్డం సాయి కిరణ్ అన్నారు. బుధవారం కాప్రా సర్కిల్ పరిధిలోని సాయి ప్రియ కాలనీ, అశోక్ నగర్, ఎల్లారెడ్డి గూడ, దాబా గార్డెన్, కట్ట మైసమ్మ రోడ్డుతోపాటు పలు కాలనీల్లో పర్యటించారు. ఆయ కాలనీవాసులు సమస్యలను సాయికిరణ్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 6 నెలలకు పైగా రోడ్డుపై వీధి దీపాలు లేక, ఉన్న కొన్ని దీపాలు వెలుగకా కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. ప్రభుత్వం వెంటనే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంతకుముందు సమస్యలను పరిష్కరించాలని డిప్యూటీ కమిషనర్ ముకుందరెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో రాగి వెంకట్ రెడ్డి, పారుపల్లి హనుమంతరావు, మంజునాథ, విజయ్ కిరణ్, సిద్ధార్థ నిధీష్ మల్లికార్జున, తరుణ్ సింగ్, ఉదయ్, పీసరి శంకర్, ఆవుల సుధాకర్, సుదర్శన్ రెడ్డి, గడ్డం వెంకట్ సాయి, రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అభివృద్ధికే పట్టం కడతారు



- జవహర్ నగర్ మేయర్ మేకల కావ్య

నవతెలంగాణ-జవహర్‌నగర్

బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే జవహర్ నగర్‌లో అద్భుతమైన ప్రగతి పనులు సాగుతున్నాయని, ప్రజలు అభివృద్ధి పనులకే ప్రజలు పట్టం కడతారని మేయర్ మేకల కావ్య అన్నారు. బుధవారం కార్పొరేషన్‌లోని 7వ డివిజన్ పాపయ్య కాలనీలో కార్పొరేటర్ మెట్టు ఆశాకుమారి సొంత నిధులతో డ్రయినేజీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. కార్పొరేషన్‌లో గతంలో ఎప్పుడూ లేని విధంగా రూ.125 కోట్లతో మౌలిక వసతులు కల్పిస్తూ ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. మంత్రి మల్లారెడ్డి జవహర్ నగర్‌ను తన గుండెకాయ అన్నారని..అందులో భాగంగానే అభివృద్ధి చేసి నిరుపించారని తెలిపారు. ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పారు. బీఆర్ఎస్ మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రగతి పనుల్లో ప్రజల భాగస్వామ్యం అభినందనీయమన్నారు. సీసీ రోడ్డు వేయాలని పాపయ్య కాలనీవాసులు కోరడంతో త్వరలోనే వేస్తామని మేయర్ హామీచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జిట్టా శ్రీవాణి శ్రీనివాస్ రెడ్డి, 7వ డివిజన్ అధ్యక్షుడు మెట్టు వెంకన్న, కాలనీవాసులు సంజయ్ శర్మ, ప్రసాద్ శర్మ, బబ్లూ, మహేందర్ కుమార్, కాలనీవాసులు పాల్గొన్నారు.

'విద్యార్థులు క్రీడాఖ్యాతిని చాటి చెప్పాలి'



నవతెలంగాణ-ఉప్పల్

సర్ మౌంట్ విద్యార్థులు తమ క్రీడాఖ్యాతిని జాతీయ స్థాయితో పాటు ప్రపంచ స్థాయికి చాటి చెప్పాలని సర్ మౌంట్ పాఠశాల చైర్మెన్ విజయేందర్ రెడ్డి అన్నారు. జార్ఖండ్‌లో జరిగిన వాకో ఇండియన్ కరాటే ఛాంపియన్ షిప్‌లో సర్ మౌంట్ విద్యార్థి అవినాష్ గోల్డ్ మెడల్ సాధించడంతో అతడిని పాఠశాల యాజమాన్యం బుధవారం సన్మానించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని కోరారు. తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రామాంజనేయులు, సెక్రటరీ మహిపాల్, మేడ్చల్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్, అవినాష్‌కు అభినందనలు తెలిపారు.

ఆలయాల అభివృద్ధికి కృషి : భద్రారెడ్డి



నవతెలంగాణ-ఘట్కేసర్

నియోజవర్గంలోని ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మెన్ డాక్టర్ చామకూర భద్రారెడ్డి అన్నారు. ఘట్కేసర్ మున్సిపల్ 16వ వార్డులో ఎల్లమ్మ ఆలయ పున: నిర్మాణానికి రూ.4 లక్షలు అందజేస్తామని హామీ ఇచ్చారు. మొదటి విడతగా లక్ష రూపాయలు బుధవారం అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పావనీజంగ య్య యాదవ్ , వైస్ చైర్మెన్ మాధవరెడ్డి, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు బండారు శ్రీనివాస్ గౌడ్ ,కౌన్సిలర్లు ఆంజనేయులుగౌడ్, మల్లేష్, జహంగీర్, నరేష్ యాదవ్, నర్సింగ్ రావు , రవీందర్, మాజీ సహకార చైర్మెన్ శ్రీనివాస్ గౌడ్ తదితరులున్నారు.

ఫిర్యాదులను..

సిటిజెన్ చార్ట్ ప్రకారం పరిష్కరించాలి

- మేయర్ గద్వాల్ విజయలక్ష్మి
- గోషామహల్, రెడ్‌హిల్స్, మెహదీపట్నం వార్డు కార్యాలయాల ప్రారంభం



నవతెలంగాణ-సిటీబ్యూరో

వార్డు కార్యాలయంలో సమస్యలపై వచ్చిన ఫిర్యాదులు సిటిజెన్ చార్ట్ ప్రకారం పరిష్కరించాలని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధికారులను ఆదేశించారు. చింతల్ బస్తీలో ఏర్పాటు చేసిన రెడ్ హిల్స్ వార్డు కార్యాలయంతో పాటు, మెహదీపట్నం గోషామహల్ వార్డు కార్యాలయాలను బుధవారం మేయర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ జీహెచ్ఎంసీ పరిధిలోని 150 వార్డులకు గాను కొన్ని అనివార్య కారణాల వలన 14వార్డులో వార్డు కార్యాలయాలను ప్రారంభించలేకపోయామని అలాంటి ప్రాంతాలల్లో వార్డు కార్యాలయాలను ప్రారంభించడం జరిగిందన్నారు. దీంతో 150 వార్డు కార్యాలయాలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను విన్నవించెందుకు హెడ్ ఆఫీస్, జోనల్, డీ.సీ కార్యాలయాలు వెళ్లేవారని, ఇప్పుడు ప్రజల ముంగిట్లో పరిపాలనకు వార్డు కార్యాలయాలు ఏర్పాటు అయ్యాయన్నారు. వార్డు కార్యాలయలకు వచ్చే ఫిర్యాదు దారులను కోపగించుకోకుండా మర్యాదగా వ్యవహరించాలని, అంతేకాకుండా ఇతర శాఖలకు, వార్డుకు సంబంధించిన సమస్యల పై విన్నపాలను స్వీకరించి పరిష్కారానికి సంబంధించిన శాఖకుగానీ, వార్డుకు సిఫార్స్ చేయాలని అధికారులను ఆదేశించారు. పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా నగరంలో ఏర్పాటు చేసిన వార్డు కార్యాలయంలో ప్రజల సమస్యల పై మంచి స్పందన వస్తోందని మేయర్ అన్నారు. వార్డు కార్యాలయంలో శానిటేషన్, ఎంటమాలజీ, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, యూసీడీ, యూబీడీ, జలమండలి, ఎలక్ట్రిసిటీలతో పాటు వార్డు పరిపాలన అధికారి బాధ్యుడుగా ఉంటారని మేయర్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ వెంకటేష్ దెత్రె, గోషామహల్ కార్పొరేటర్ లాల్ సింగ్, డీ.సీ.లు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభను వెలికి తీయడానికే క్రీడా పోటీలు

- సన్ ఫ్లవర్ వేదిక్ పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సరితాకుమార్



నవతెలంగాణ-శామీర్‌పేట

విద్యార్థులలో క్రీడా నైపుణ్యాన్ని ప్రతిభను పెంపొందించడానికి క్రీడా పోటీలు దోహదపడుతాయని సన్ ఫ్లవర్ వేదిక్ పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సరితాకుమార్ అన్నారు. తూంకుంట మున్సిపాలిటీ దేవరయాంజల్ పరిధిలోని సన్‌ఫ్లవర్ వేదిక్ పాఠశాలలో ఈ నెల 28, 29 తేదీలలో క్రీడా పోటీలు నిర్వహించారు. బుధవారం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. "ఖేల్ దివస్" కార్యక్రమానికి ఆతిథ్యం ఇవ్వడానికి "సన్ ఫ్లవర్ వేదిక్ పాఠశాల" సిద్ధమైందని తెలిపారు. ఈ పోటీలలో 20 పాఠశాలల నుంచి 1203 మంది ఔత్సాహిక విద్యార్థులు పాల్గొన్నారని పేర్కొన్నారు. ఈ క్రీడా పోటీలతో శారీరక ధృఢత్వం పెరిగి ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ పోటీలలో అనేక రకాల క్రీడలను ప్రదర్శించారు. బాస్కెట్ బాల్, పుట్ బాల్ ఔత్సాహికులు తమ జట్టు కృషితో పాటు చురుకుదనాన్ని ప్రదర్శించారు. రన్నింగ్ రేస్, రిలేలు, విద్యార్థుల పరుగు పందెల పరాక్రమాన్ని ముందుకు తెచ్చాయి. లాంగ్ జంప్, హై జంప్, షాట్‌పుట్ ఈ వెంట్లలో పాల్గొన్న విద్యార్థులు అద్భుతమైన సామర్థ్యాలతో ప్రేక్షకులను ఆశ్చర్యపరిచారు. టెన్నిస్ నైపుణ్యం ఈ పోటీలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. టెన్నిస్ మ్యాచ్ ఆటగాళ్లు శారీరక ధృఢత్వాన్ని మాత్రమే కాకుండా ప్రత్యర్థుల ఎత్తుగడలను వ్యూహరచన చేస్తూ వారి మానసిక ధృఢత్వాన్ని కూడా ప్రదర్శించడం ప్రత్యేక ఆకర్షణగా నిలించిది. కేవలం వ్యక్తిగత ప్రదర్శన మాత్రమే కాకుండా జట్టు కృషిని, స్నేహాన్ని, ఐక్యత భావాన్ని పెంపొందించాయన్నారు. విద్యార్థి సమగ్ర వికాసంలో క్రీడల ప్రాముఖ్యతను వివరించారు. క్రీడలు క్రమశిక్షణ, పట్టుదలతో పాటు జట్టు సమిష్టి కృషి విలువలను పెంపొందిస్తాయ న్నారు. విద్యార్థుల ప్రతిభను ప్రదర్శించడానికి, జీవిత నైపుణ్యాలను నేర్చుకోవడానికి వేదికగా నిలుస్తాయని" అన్నారు..



చెవి మెషిన్లను పంపిణీ చేసిన కౌన్సిలర్



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని 17వ వార్డు కౌన్సిలర్ అర్చనా సందీప్ గౌడ్ ఆధ్వర్యంలో డాక్టర్ దీన్ దయాల్ ఈఎన్టీ కేర్ సెంటర్ వారి సహకారంతో వార్డులో చెవి వినికిడి సమస్యలు ఉన్న వారికి రూ.50 వేలు విలువ చేసే సిగ్నియా చెవి మెషిన్లు ఉచితంగా అందజేశారు. కోరిన వెంటనే చెవి మిషన్లు పంపిణీకి ముందుకు వచ్చిన ఈఎన్టీ కేర్ సెంటర్ వారికి కౌన్సిలర్ అర్చన ధన్యవాదాలు తెలిపారు. వార్డు పరిధిలో చెవి మెషీన్లు కొనలేని పేదలకు మరిన్ని మెషిన్లు పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేశారు.

వెంటేనే స్పందించి రూ.10 వేలు విలువ చేసే సిగ్నియ చెవి మెషిన్‌లను 5మందికి అందజేశారు. ఈ సందర్భంగా ప్రజలు ఉచిత హెల్త్ క్యాంపులు పెట్టి కృషి చేసిన కౌన్సిలర్ అర్చనా సందీప్ గౌడ్‌కు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మహేష్ యాదవ్, బాబు గౌడ్, ఆర్పీలు బాలమణి, జయమ్మ, అనిత పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం



నవతెలంగాణ-మేడ్చల్

సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం లాంటిదని మేడ్చల్ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు చీర్ల దయానంద యాదవ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని గౌడవెల్లికి చెందిన ఎస్.జంగయ్యకు రూ. 1లక్షా 25వేలు, పి.దుర్గయ్యకు రూ. 1లక్షా 25వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంత్రి మల్లారెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం మల్లారెడ్డి మాట్లాడుతూ.. గౌడవెల్లికి చెందిన ఇద్దరు వికలాంగుల కాలు బాగుకోసం జర్మనీ టెక్నాలజీతో పద్ధతితో బాగు చేయడానికి ఎమ్మెల్యే నిధుల నుండి రూ. 2లక్షల 50వేల చెక్కును ఇద్దరికీ ఇచ్చామని చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల్ అధ్యక్షులు దయానంద్ యాదవ్, మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ రాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు గోమారం శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ జగన్ రెడ్డి, వార్డు సభ్యులు సుదర్శన్ రెడ్డి, సంతోష్ భాను, రాజగోపాల్ రెడ్డి, శివ కుమార్, యుగపతి, సాయి కుమార్, విగ్నేష్ యాదవ్, శ్రీనివాస్ ఉన్నారు.

కుల వివక్షతను వీడాలి : తహశీల్దార్



నవతెలంగాణ-మేడ్చల్

కులవివక్షతను వీడాలని తహశీల్దార్ శైలజ అన్నారు. బుధవారం మేడ్చల్ మండల పరిధిలోని డబిల్‌పూర్‌లో సర్పంచ్ గీతాభాగ్య రెడ్డి అధ్యక్షతన పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువు మాట్లాడుతూ పౌర హక్కుల దినోత్సవాన్నిసద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ కుల వివక్షతను వీడి ముం దుకుసాగాలన్నారు. దళితులు మంచి గా చదివి ఉన్నత శిఖరాలకు చేరాలన్నారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధన్‌రాజ్ నాయక్, జిల్లా కోఆప్షన్ సభ్యుడు గౌస్, ఎంపీపీ రజిత రాజమల్లారెడ్డి, జెడ్పీటీసీ శైలజ విజయనందారెడ్డి, తహశీల్దార్ శైలజ, ఎంపీడీఓ పద్మావతి, కోఆప్షన్‌లు తులసి, గంగారామ్, భాగ్యరెడ్డి, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీకర్ రెడ్డి, దళిత కమిటీ కన్వీనర్ వెంకటేష్ తదితరులున్నారు.

మంత్రి హామీని అమలు చేయాలి

- తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి బి.శోభారాణి



నవతెలంగాణ-సిటీబ్యూరో

మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి బి.శోభారాణి డిమాండ్ చేశారు. బుధవారం వినాయకనగర్‌లో మల్కాజిగిరి మండల అంగన్‌వాడీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బి.శోభారాణి మాట్లాడుతూ.. సీఎం 2022లో అసెంబ్లీలో అంగన్‌వాడీ టీచర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.2 లక్ష రూపాయలు, హెల్పర్లకు రూ.లక్ష ఇస్తామని చెప్పినట్టు గుర్తు చేశారు. ఈ నెల 18వ తేదీన మహిళా శిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ఐసీడీసెల్‌లోని యూనియన్లను అన్నింటినీ పిలిపించి వారి సమస్యలను పరిష్కరిస్తామని, పీఆర్సీ ఇస్తామని, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.2లక్షలు టీచర్లకు, హెల్పర్లకు రూ.లక్ష ఇస్తామని, వేధింపులను అరికడతామని, పని భారం తగ్గిస్తామని ఈ చర్చల సందర్భంగా చెప్పినట్టు గుర్తు చేశారు. ఆ తర్వాత టీచర్లకు రూ.లక్ష, హెల్పర్స్‌కు రూ.50 వేలు ఇస్తామని చెప్పడం దుర్మార్గం అన్నారు. మంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, లేదంటే సమ్మెకు వెళ్తామని హెచ్చరించారు. సమ్మె నోటీస్‌ను రాష్ట్ర కమిషనర్, జిల్లా కలెక్టర్‌కు ఇచ్చినట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని కోరారు. సమావేశంలో మండల నాయకులు ఆశారాణి, రాణి, సునీత, రమాదేవి, మీనాక్షి, అనురాధ, టీచర్లు పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమమే లక్ష్యం : ఎమ్మెల్యే బేతి



నవతెలంగాణ-ఉప్పల్

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముందుకెళ్తామని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి అన్నారు.

బుధవారం ఉప్పల్ సర్కిల్ పరిధిలోని రామంతాపూర్‌లో రూ.38.3 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు కార్పొరేటర్ బండారు శ్రీవాణితో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాజకీయాలకు తావు లేకుండా అన్ని డివిజన్లను అభివృద్ధి పథంలో నడిపిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేందర్, డీఈ నాగమణి, ఏఈ శ్వేత, జలమండలి మేనేజర్ రవీందర్ స్థానిక కాలనీలవాసులు, బీఆర్ఎస్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర రెడ్డి, బద్దం భాస్కర్‌రెడ్డి గరిక సుధాకర్, జేసీబీ రాజు, వేముల చిన్న, డాన్ శీను, కొంగల శ్రీధర్, దాచేపల్లి శ్రీధర్, విజయలక్ష్మి, స్థానిక కాలనీల వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపనలకే పరిమితం అవుతున్న అభివృద్ధి

ఉప్పల్ సర్కిల్ పరిధిలోని జీహెచ్ఎంసీ అధికారుల అలసత్వంతో అభివృద్ధి పనులు టెంకాయలు కొట్టడం, శంకుస్థాపనలకు పరిమితం అవుతున్నాయని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రామంతపూర్‌లోని డ్రయినేజీ వ్యవస్థకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు అధికారులను ప్రశ్నించారు. సమస్యలపై అధికారులకు ఫోన్లు చేసినా స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు స్పందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఘనంగా పిట్టల నరేష్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు

-హాజరైన ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-ఉప్పల్

చిల్కానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తెలంగాణ మలిదశ ఉద్యమకారులు పిట్టల నరేష్ ముదిరాజ్ పుట్టినరోజు సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యులు భేతి సుభాష్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి పిట్టల నరేష్ శాలువాతో సత్కరించారు. కేక్‌కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. బండారి లక్ష్మారెడ్డి హాజరై శుభాకాక్షలు తెలిపారు. కార్యక్రమంలో జగదీష్, మోహన్, రమేష్, చిల్కానగర్ డివిజన్ అధ్యక్షులు నర్సింగరావు, మధుసూదన్, రవీందర్‌రెడ్డి, రవీందర్ ముదిరాజ్, బాల్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులున్నారు.

'రోడ్ల అభివృద్ధికి తగిన కృషి చేస్తా'



నవతెలంగాణ-ఘట్కేసర్

కాలనీలో సీసీ రోడ్ల అభివృద్ధికి తగిన కృషి చేస్తానని ఘట్కేసర్ మున్సిపల్ వైస్ చైర్మెన్ పలుగుల మాధవరెడ్డి అన్నారు. మున్సిపాలిటీలోని 9వ వార్డు ఈడబ్ల్యూఎస్ కాలనీలో మంత్రి మల్లారెడ్డి రూ.10 లక్షల వ్యయంతో వేస్తున్న సీసీ రోడ్డు పనులు బుధవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి గ్రామాలను, మున్సిపాలిటీలను చక్కగా అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గోపాల్‌రెడ్డి, ఎస్సీసెల్ ఉపాధ్యక్షులు బండారి రామదాసు, గవర్నమెంట్ అభివృద్ధి సెల్ డైరెక్టర్ అబ్బాగోని మీనా గౌడ్, ఈడబ్ల్యూఎస్ కాలనీ మైనారిటీ అధ్యక్షులు నజీర్, బాబు, వేణు, కాలనీవాసులు పాల్గొన్నారు.

బీఎల్ఆర్‌ను కలిసిన పలు కాలనీల ప్రజలు

నవతెలంగాణ-కాప్రా

సైనిక్‌పురిలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని కేసీఆర్, మల్లికార్జున నగర్ కాలనీల ప్రజలు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవా, సామజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాని తెలిపారు. ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరింత సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇంద్రయ్య, అధ్యక్షుడు రాంబాబు, ఉపాధ్యక్షుడు రాంబాబు, ప్రధాన కార్యదర్శి లింగస్వామి, పరశురాం, రాజు, వెంకటేశ్వర్లు బోపయ్య శ్రీనివాస్ ఉన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులు అందజేత



నవతెలంగాణ-కాప్రా

అనారోగ్యంతో ఆస్పత్రుల్లో చికిత్స పొందిన పలువురికి సీఎం సహాయనిధి నుంచి మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కులను బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అందజేశారు. బుధవారం సైనిక్‌పురిలోని బీఎల్ఆర్ కార్యాలయంలో చర్లపల్లి డివిజన్ నాగార్జున నగర్‌కు చెందిన నగేష్‌కు చెక్కును అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. కార్యక్రమంలో మహేశ్, సత్తిరెడ్డి, రమేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

'అన్ని వర్గాలకూ అందుబాటులో ఉంటా'



నవతెలంగాణ-కాప్రా

2. Smt. Vijaya Laxmi, W/o. Sri M. Deepak Kumar, Aged about 44 years, Occupation: Business, the Subject Suit Documents fabricated by him, R/o. H.No.18-7-720/38/2B, Sriramnagar Colony, Gowlipura, Charminar. Hyderabad. (Respondent/Defendant No.9)
3. Sri. A. Yadagiri,S/o. Sri. Babaiah, Aged about 56 years, Occupation: Govt. Employee, R/o. H.No.13-6-438/3, Satyanarayana Colony, Gudimalkapur, Hyderabad, T.S. ..(Respondent/Defendant No.10)
4. Sri. M. Vidya Sagar, S/o. Late Sri. M. Ramchander, Aged about 49 years, Occupation: Advocate, R/o. H.No.13-6-616/1, Karwan, Hyderabad (Respondent/Defendant No.12)
5. Sri. J.Ravinder, S/o. Sri. J. Kashiram, Aged about 49 years, Occ: Business, R/o.13-6-616/1, Karwan, Hyderabad. T.S. (Respondent/Defendant No.13)

Please take notice that, the Petitioner/Plaintiff had filed the above suit for seeking perpetual injunction against you Respondents/Defendants and others. Hence you all are required to appear before the Hon'ble IX Junior Civil Judge Court, at City Civil Courts, Hyderabad, either in person or through an authorised Advocate, on 8thday of September 2023, at 10.30 a.m., as otherwise the said Suit and its Interlocutory Application would be adjudicated in accordance with law in your absence.

//BY ORDER OF THE HON'BLE IX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, HYDERABAD//

Sd/-
For M/s. **B.SHASHIDHAR,** Advocates.
COUNSEL FOR THE PETITIONER/PLAINTIF.1

IN THE COURT OF THE I ADDL. JUNIOR CIVIL JUDGE -Cum- IX ADDL. METROPOLITAN MAGISTRATE: RANGA REDDY DISTRICT: AT: KUKATPALLY.
O.S.NO. 1473 OF 2022

BETWEEN:-
Mohd. Samiuddin @ Mohd Sameeuddin Safdar Rep. By his GPA holder, Puskuri Venkateshwara Rao ....PLAINTIFF.

AND

Md.Gaffar Khan AND OTHERS. .....DEFENDENTS.

To
D1). Sri. Md. Gaffar Khan, S/o. Hyder Ali Khan, Aged 65 years, Occ: Business, R/o. BHEL Quarters, Ramchandrapuram, Hyderabad.
D2). Sri. Muvva Sathyanarayana, S/o. Venkateshwar Rao, Aged 45 Years, Occ: Business, R/o. MIG Quarters, HUDA Colony, Madeenaguda, Hyderabad.
D3). Sri. Varaprasad Rao, S/o. N.Subba Rao, Aged 63 Years, Occ Business, R/o. H.No. 28/121C, Allwin Colony, Miyapur, Hyderabad.
D4). Sri. V.Kanaka Raju, S/o. Late. Sri. Venkata Subba Raju, Aged 68 years, Occ: Business,R/o. MIG Quarters, HUDA Colony, Madeenaguda, Hyderabad.
D5). Sri. S.H. Maheshlal, S/o. S.P. Heeralal, Aged 40 years, Occ: Business, R/o. H.No. 4-6-197, Bollaram, Secunderabad.
D6). Sri. S.H.Kishan lal, S/o. S.P.Heeralal, Aged 56 Years, Occ: Business, H.No. 6-9-345/BA, Machabollaram, Secunderabad.
D7). Sri. S.H.Prakshlal, S/o.S.P. Heeralal, Aged 44 Years, Occ: Business, H.No. 1-2-94/A, Bollaram, Secunderabad.

Please take notice that the Plaintiff filed the above suit O.S. No. 519 of 2020 against Defendants for Perpetual Injunction. The said suit re-numbered as O.S. No. 1473 of 2022 and stands posted on 08-09-2023 for your appearance and W.S. Therefore, you should be present in person or through Advocate on the aforesaid date at 10-30 A.M. at Hon'ble I Additional Junior Civil Judge -Cum- Metropolitan Magistrate court at Kukatpally. Otherwise, you will be set exparte on the said day and the Suit will be decided on merits.

SCHEDULE OF PROPERTY

All that Piece and parcel of land in Plot No. 7 admeasuring 1100 Sq. Yards or 919.60 Sq. metres, in Survey No. 224, Situated at Near HIG (BHEL) in Block No.1 of Madeenaguda Village, Seri Lingampally Mandal and Municipality, Ranga Reddy District, and bounded by:- **North**: 30 Feet wide Road, **South** : 30 Feet wide Road, **East** : Plot No. 8, **West** : 40 Feet wide Road.

By Order of the Court.
M.NAVANEETHA RAO, KOTILINGAM
Advocates,
O/at. Flat No. 202, Gokul enclave, Opp: Govt. Jr. College, Main Road, Kukatpally, Hyderabad - 500 072

IN THE COURT OF THE HON'BLEIX JUNIOR CIVIL-JUDGE:: CITY CIVIL COURTS ::AT: HYDERABAD
ORIGINAL SUIT NO.108 OF 2023
AND
IA. No. 55 of 2023
IN
ORIGINAL SUIT NO.108 OF 2023

Between:
Sri Uddaraju Rama Jogi Raju. ... Petitioner/Plaintiff

A N D

Sri Ashok Jaiswal alias Sri Mohammed Anwar and others. ... Respondents/Defendants

To,
The Respondents/Defendants No. 7, 9, 10, 11, 13, 14 & 15.

1. Sri S.V.Raghava Reddy, S/o. Sri S.Ramachandra Reddy, Aged about 49 years, Occupation: not mentioned by him in the Subject Suit Documents fabricated by him, R/o. Flat No.601, Veda Apartments, # 152/B, S.R. Nagar, Hyderabad - 500038. (Respondent/Defendant No.7)
2. Smt. Patnam Swapna, W/o. Sri Patnam Subba Rao, Aged about: 42 years, Occupation: Housewife, The Subject Suit Documents fabricated by him, R/o.H.No.13-6-460/36, Mahesh Nagar, Shivbhagh, Gudimalkapur,Hyderabad. (Respondent/Defendant No.9)
3. Sri. Sri Patnam Subba Rao, S/o. Sri Patnam Subbaiah, Aged about: 50 years, Occupation: Business, The Subject Suit Documents fabricated by him, R/o.H.No.13-6-460/36, Mahesh Nagar, Shivbhagh, Gudimalkapur, Hyderabad. ...(Respondent/Defendant No.10)
4. Sri. A. Yadagiri,S/o. Sri. Babaiah, Aged about 56 years, Occupation: Govt. Employee, R/o. H.No.13-6-438/3, Satyanarayana Colony, Gudimalkapur, Hyderabad, T.S. (Respondent/Defendant No.11)
5. Sri. M. Vidya Sagar, S/o. Late Sri. M. Ramchander, Aged about 49 years, Occupation: Advocate, R/o. H.No.13-6-616/1, Karwan, Hyderabad. (Respondent/Defendant No.13)
6. Sri. J. Ravinder, S/o. Sri. J. Kashiram, Aged about 49 years, Occ: Business, R/o.13-6-616/1, Karwan Hyderabad, T.S. (Respondent/Defendant No.14)
7.Sri. G. Sudershan Yadav, S/o. Sri. G. Satthaiah, Aged about 49 years, Occ: Business, R/o.13-6-250/3/17/2, Vishewshwar Nagar, Karwan, Hyderabad,T.S. (Respondent/Defendant No.15)

Please take notice that, the Petitioner/Plaintiff had filed the above suit for seeking perpetual injunction against you Respondents/Defendants and others. Hence you all are required to appear before the Hon'ble IX Junior Civil Judge Court, at City Civil Courts, Hyderabad, either in person or through an authorised Advocate, on 8th day of September 2023, at 10.30 a.m., as otherwise the said Suit and its Interlocutory Application would be adjudicated in accordance with law in your absence.

//BY ORDER OF THE HON'BLE IXJUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, HYDERABAD//

Sd/-
For M/s. **B.SHASHIDHAR,** Advocates.
COUNSEL FOR THE PETITIONER/PLAINTIF.

ఎమ్మెల్యేను కలిసిన బస్తీవాసులు



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీమాగంటి గోపినాథ్‌ను మహాత్మానగర్ బస్తీవాసుల కలిసి గృహలక్ష్మి, దళితబంధు, డబుల్ బెడురూమ్ వంటి పథకాలకు దరఖాస్తు చేసుకున్న రసీదులు ఎమ్మెల్యేకు అందజేసినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సహాయం అందజేయాలని బస్తీ అధ్యక్షులు కె.ఆనంద్‌కుమార్ కోరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్క రికి న్యాయం జరుగుతుం దని, కుల, మతాలకు రాజకీయాలకు సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బస్తీకమిటీ సభ్యులు ఈ.శంకర్, పెద్దకుర్మయ్య, కనకయ్య, సుగుణ, పోషమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

న్యూ కృష్ణా నగర్ బస్తీ సమస్యలు తీరుస్తా : ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



నవతెలంగాణ-అంబర్‌పేట

కృష్ణానగర్ బస్తీసమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. బుధవారంగోల్నాక డివిజన్ పరిధిలోని న్యూ కృష్ణా నగర్ బస్తీ వాసులు అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌ని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మర్యాదపూర్వకంగా కలిసి తమ బస్తీలో సీసీ రోడ్లు, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, వరద నీటి కాలువను శుద్ధి చేయించాలని, బస్తీ సరిహద్దులో ప్రహరీ నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బస్తీ పెద్దలు, నాయకులు, కార్యకర్తలు, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో అభివృద్ధి చెందిన దేవాలయాలు





- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-జూబ్లీహిల్స్/బేగంపేట

రాష్ట్రం ఏర్పాటు అనంతరం దేవాలయాలు ఎంతో అభివృద్ధి చెందాయని, రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. బుధవారం అమీంపేట డివిజన్‌లోని కనకదుర్గమ్మ దేవాలయం, గురుమూర్తి నగర్‌లోని వినాయక దేవాలయాల నూతన పాలక మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమాలలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఆయా ఆలయాల నూతన కమిటీ సభ్యులతో దేవాదాయ శాఖ అధికారులు ప్రమాణం చేయించారు.మంత్రి మాట్లాడుతూ, ఆల యాలకు వచ్చే భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురికా కుండా అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. అధికారులు, అర్చకులతో సమన్వ యం చేసుకుంటూ ఆలయ అభివృద్ధికి పాటుపడాలన్నారు. కనకదుర్గమ్మ, వినాయక ఆలయాలలో ప్రభుత్వం, దాతల సహకారంతో భక్తులకు అనేక సౌకర్యాలు కల్పించడం, అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని వివరించారు. పాలకమండలి సభ్యులుగా భగవంతుడికి సేవ చేసుకొనే అవకాశం లభించిందని, సద్వినియోగం చేసుకో వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు హన్మంతరావు, ఈఓ నరేందర్ రెడ్డి, కనకదుర్గమ్మ ఆలయ కమిటీ సభ్యులు వెంకట సాయి , సత్యనారాయణ, లత, వివేక్ నాద్, శ్రీలక్ష్మి, అరుణ, మోహన్ నాయుడు, ఆకుల రాజు, పియూష్ గుప్తా, వినాయక ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవల కోసమే వార్డ్ కార్యాలయాలు

- సికింద్రాబాద్ పార్లమెంటుకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఒక్క రూపాయి నిధులైనా తెచ్చారా?
- కావాలనే ప్రభుత్వంపై విపక్షాల దుష్ప్రచారం : మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్





నవతెలంగాణ-అంబర్‌పేట

ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలి, త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలనే సదుద్దేశంతో ప్రభుత్వం జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో వార్డు ఆఫీసులను ఏర్పాటు చేసిందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వెల్లడించారు. బుధవారం నల్లగొండ డివిజన్ పరిధిలోని తిలక్ నగర్ లో వార్డు ఆఫీస్, అంబర్ పేట నియోజకవర్గ పరిధిలోని తిలక్ నగర్ లో అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తో కలిసి వార్డు ఆఫీస్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలు వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన తమ సమస్యల పరిష్కారం కోసం వేరు వేరు ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని, వార్డు ఆఫీస్ వ్యవస్థ వలన జీహెచ్ఎంసీ పరిధిలోని వాటర్ వర్క్స్, ఎలక్ట్రికల్, శానిటేషన్, టౌన్ ప్లానింగ్, హార్టికల్చర్ తదితర శాఖల అధికారులు అంతా ఒక్కచోట ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అధికారులకు కూడా ప్రజల నుండి వచ్చే సమస్యలపై సకాలంలో స్పందించి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటారని చెప్పారు. జిహెచ్ఎంసి పరిధిలోని 150 డివిజన్‌లలో డివిజన్ కు ఒకటి చొప్పున గతంలో 137 వార్డు ఆఫీసులను ప్రారంభించడం జరిగిందని, మిగిలిన 13 ఆఫీసులను ప్రారంభించి ప్రజలకు అందుబాటులో కి తీసుకొచ్చినట్లు వివరించారు. రాబోయే ఎన్నికల్లో మరోసారి బీఆర్ఎస్ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పులి జాల గెల్వయ్య బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు మేడి ప్రసాద్, స్థానిక నాయకులు మధుసూదన్ రెడ్డి, అనిల్, శంకర్, భాస్కర్ గౌడ్, ప్రదీప్ రావు పలువురు అధికారులు నాయకులు పాల్గొన్నారు.

రాంగోపాల్‌పేట డివిజన్ జీహెచ్ఎంసీ కార్యాలయం ప్రారంభం : పాల్గొన్న మంత్రి తలసాని

నవతెలంగాణ-బేగంపేట్

ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అందుకు అనుగుణంగా అవసరమైన చర్యలను ప్రభుత్వం చేపడుతుందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వెల్లడించారు. బుధవారం సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని ఏంజీ రోడ్డులో రాం గోపాల్‌పేట డివిజన్ జీహెచ్ఎంసీ వార్డు ఆఫీసును మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం వేరు వేరు ప్రాంతాలలో ఉన్న ప్రభుత్వ శాఖలకు చెందిన కార్యాలయాలకు వెళ్లాల్సి వస్తుందని, ప్రజలకు ఆ ఇబ్బం దులను దూరం చేయాలనే ఆలోచనతో ప్రభు త్వం ఈ వార్డు ఆఫీసు వ్యవస్థను తీసుకొచ్చిందని చెప్పారు. ఈ వార్డు ఆఫీసులో వివిధ శాఖలకు చెందిన అధికారులు ఉంటారని, ప్రజల నుండి పలు సమస్యలపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరిం చేందుకు చర్యలు తీసుకుంటారని తెలిపారు. స్థానిక ప్రజల సౌక ర్యార్థం పాన్ బజార్‌లో రూ.5కోట్ల వ్యయంతో మల్టి పర్పస్ ఫం క్షన్ హాల్ నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభించడం జరుగుతు ం దని, రాణిగంజ్ రైల్వే బ్రిడ్జి విస్తరణకు రూ.60 కోట్లు మంజూరైనట్లు, త్వరలోనే పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. డీఈ శంకర్, కార్పొరేటర్ సూచిత్ర, మాజీ కార్పొరేటర్‌లు అత్తిలి మల్లి ఖార్జున్ గౌడ్, కిరణ్మయి, ఈఈ సుదర్శన్, వాటర్ వర్క్స్ సీజీఎం ప్రభు, శానిటేషన్ డీఈ శ్రీనివాస్, ఎలక్ట్రికల్ డీఈ శ్రీధం పాల్గొన్నారు.

మరో అరుదైన ఘనత సాధించిన కిమ్స్ సన్‌షైన్ ఆస్పత్రి

- అరుదైన శస్త్రచికిత్సలో విజయం సాధించిన వైద్యులు : డాక్టర్ గురవారెడ్డి



నవతెలంగాణ-బేగంపేట్

యాంకెల్ గాయాలకు సౌత్ ఏసియాలోనే మొట్ట మొదటి సారిగా సికింద్రాబాద్, కిమ్స్ సన్‌షైన్ ఆస్పత్రిలో ఆర్థోపెడిక్ అండ్ ట్రామా సర్జన్ డాక్టర్ కమలాకర్, డాక్టర్ సుబ్రమణ్యంలు స్వీడన్‌కు చెందిన ప్రముఖ ప్రొఫెసర్ డాక్టర్ లీఫ్ రిడ్ నేతృత్వంలో ఎపిసీలర్ జాయింట్ రీసర్‌ఫేసింగ్ పద్దతిలో యాంకిల్ ప్రత్యేక ఇంప్లాంట్‌ను అమర్చి ఆరుదైన శస్త్రచికిత్సను టీం వైద్యులు విజయవంతంగా నిర్వహించారు. బుధవారం ఉదయం 8గంటలకు ప్రారంభమైన శస్త్రచికిత్స 10గంటలకు పూర్తి సౌత్ ఏసియాలోనే మొట్ట మొదటి సారిగా అరుదైన ఘనత సాధించినట్లు డాక్టర్ గురవారెడ్డి తెలిపారు. కాన్సుల్టెంట్ ఆర్థోపెడిక్ అండ్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్, కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్స్ ఎక్స్ క్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ ఆదర్శ్ అన్నపరెడ్డి మాట్లాడుతూ సికింద్రాబాద్ కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్‌లో ట్రామా టీం డాక్టర్ల నేతృత్వంలో ఆగస్టు 30వ తేదీన అరుదైన శస్త్రచికిత్సను స్వీడన్ నుంచి తెప్పించిన ప్రత్యేక ఇంప్లాంట్ (ఎపిసీలర్) అమర్చి విజయ వంతంగా నిర్వహించడం గొప్ప విషయమని, ఇంతకముందు ఇలాంటి శస్త్రచికిత్స 'మనదేశంలోకొచ్చి, బెంగ లూర్ లలో నిర్వహించారని, ఆ తరువాత హైదరాబాద్ నగరంలో కిమ్స్ సన్‌షైన్ ఆస్పత్రిలో మొదటి సారి నిర్వహించినట్లు తెలి పారు. ఈ విలేకరుల సమావేశంలో కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్స్ ఆర్ సి ఓఓ సౌరబ్ గుప్తా, ఆర్థోపెడిక్ సర్జన్లు డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ హర్ష, డాక్టర్ యశస్వి, డాక్టర్ వంశి, డాక్టర్ హరితో పాటు అనస్థటిస్ట్ డాక్టర్ ఖుబ్‌చండ్, డాక్టర్ రఘు, రమేష్‌తో పాటు టీం సభ్యులు పాల్గొన్నారు.

నిజమైన అంబాసిడర్స్ క్రీడాకారులే..ఎస్ఎస్ఎఫ్ ఆవిర్భావంలో వక్తలు



నవతెలంగాణ-ఓయూ

నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా, స్పోర్ట్స్ విద్యార్థులు నూతనంగా స్పోర్ట్స్ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎస్ఎస్ఎఫ్) ఏర్పాటు చేసి నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ రాష్ట్రంలో 1600 పీఈటీ పోస్టులు ఖాళీలు ఉన్నాయని, రాష్ట్రంలోని ప్రతి గ్రామ, మండల జిల్లా ల్లోని స్కూల్స్, కళాశాలలో ఫిజికల్ టీచర్స్ కొరత ఎక్కువైపోయిందని, వెంటనే ఫిజికల్ టీచర్ల నియామకాలు జరిగేట్టుగా చూడాలని, గ్రౌండ్ లేని స్కూల్స్‌కి కళాశాలకు పర్మిషన్ ఇవ్వకూడదని, ఇక్కడికి వచ్చిన ముఖ్య అతిథులకు విద్యార్థులు విన్నవించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, ఓయూ యూజిసి డీన్ ప్రొ.జి.మల్లేశం, ఫుడ్ కార్పొరేషన్ ఛైర్మన్ రాజీవ్‌సాగర్, ప్రొ.విష్ణుదేవ్, ప్రొ. సత్యనారాయణ, రాజేశం, స్టాండింగ్ గ్రూప్ ఛైర్మన్ ప్రదీప్ రెడ్డి, కో ఛైర్మన్ డా.కటారం సునీల్, సలహాదారు ప్రశాంత్ చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా ధ్యాన్ చంద్‌కు పుట్టినరోజు సందర్భంగా ఆయన చిత్రపటానికికి పూల మలాలు వేసి నివాళులర్పించారు. ఈ స్పోర్ట్స్ విద్యార్థుల ను ఉద్దేశించి అతిథులు మాట్లాడారు.ఈ స్పోర్ట్స్ స్టూడెంట్ ఫెడరేషన్ గ్రామ స్థాయి విద్యార్థులకు ముఖ్యంగా మహిళా విద్యార్థుల ను ప్రోత్సహిస్తూ అందరికీ ఉపయోగపడేలా చూడాలని కోరారు. ప్రతి స్కూల్లో కాలేజీలో ఫిజికల్ టీచర్ నియమిస్తామని స్పోర్ట్స్ కాలేజీ, యూనివర్సిటీలను ఏర్పాటుకు కృషి చేస్తామని వక్తలు తెలిపారు. అతిథుల చేతుల మీదుగా నూతన కమిటీని ప్రకటించారు.

ఎస్ఎస్ఎఫ్‌నూతన కమిటీ : స్పోర్ట్స్ స్టూడెంట్ ఫెడరేషన్ శాంగంటి రాజేష్, ప్రధాన కార్యదర్శి మట్టపల్లి. సతీష్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వినోద్,నాగయ్య గౌడ్, ఉపాధ్యక్షుడు మహేందర్,ట్రాజరర్ వెంకన్న ,జాయింట్ సెకరేటరి కిరణ్, రాగి బాయి, మనస్విని యాదవ్, కో ఆర్డినేటర్ రాజేష్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ విద్యార్థులు భారీగా తరలివచ్చార.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఉచిత వైద్య శిబిరాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని అమీర్ పేట ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ సంస్థ సభ్యులు తెలిపారు. బుధవారం సనత్‌నగర్ ఇండస్ట్రియల్ పార్క్ వద్ద ఉచిత వైద్య శిబిరాన్ని జనరల్ ఫిజిషియన్, డా.స్వాతి నేతృత్వంలోని బృందం పార్క్‌లో ప్రతి నిత్యం వ్యాయామం, నడకలో పాల్గొనే వారితో పాటూ పార్క్ చుట్టు ప్రక్కల కాలనీ వాసులకు బీపీ, షుగర్, ఆక్సిజన్ స్థాయి లాంటి పలు పరీక్షలు నిర్వహించారు. అనంతరం రోగులకున్న ఇతరత్రా ఇబ్బందులను అడిగి తెలిసికొని వైద్యులు వారికి తగిన సలహా సూచనలు అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరంతరం వ్యాయామం, క్రమశిక్షణతో కూడిన జీవన శైలి, మంచి ఆహారపు అలవాట్లు లాంటిని అవలంభించాల్సిన అవసరంఉందని, మంచి జీవన శైలి కారణంగా ఎన్నో రకాల వ్యాధులు, రుగ్మ తలు రాకుండా జాగ్రత్త పడవచ్చని వివరించారు. ముఖ్యంగా ఏదైనా ఆరోగ్యసమస్యకు గురయితే నిపుణులైన వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డా.స్వాతి, జనరల్ ఫిజిషియన్, ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి సిబ్బందితో పాటూ నర్సింగ్ సిబ్బంది తాతాజీ, దుర్గ, శైలజ, ఈశ్వరిలు పాల్గొన్నారు. 100 మందికి పైగా సందర్శకులు ఈ వ్యాధి నిర్ధారణ శిబిరంలో వైద్య పరీక్షలు చేయిం చుకున్నట్లు తెలిపారు.

రాజకీయ పార్టీలు ముఖ్యం కాదు ప్రజాసేవ ముఖ్యం



- నాయకులు ప్రజాసేవలో నిమగ్నమవ్వాలి
- పార్టీలు కేవలం ఎన్నికల వరకే
- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, డిప్యూటీ స్పీకర్ పద్మారావు

నవతెలంగాణ-అడిక్‌మెట్

రాజకీయ పార్టీలకు జిందాబాద్‌లు ముఖ్యం కాదని ప్రతి నాయకుడు పార్టీల కండువాలు పక్కనపెట్టి ప్రజాసేవలో నిమగ్నమవ్వాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ డిప్యూటీ స్పీకర్ పద్మారావు అన్నారు. ముషీరాబాద్ నియో జకవర్గంలోని బోలక్‌పూర్, రాంనగర్ డివిజన్‌లలో జీహెచ్ఎమ్‌సీ వార్డ్ కార్యాలయాలను స్థానిక ఎమ్మెల్యే ముఠాగోపాల్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ప్రజల తమ సమస్యలు పరి ష్కారానికి ఎవరి ప్రమేయం లేకుండా నేరుగా సంబంధిత అధికారులతో కలిసి సమస్య పరిష్కారం చేసు కోవాలని దూరదృష్టితో ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన అతి గొప్ప ఆలోచన జీహెచ్ఎంసీ వా ర్డు కార్యాలయాల ఏర్పాటని తెలిపారు. వార్డు కార్యాలయాలలో అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు ప్రజ లకు అందుబాటులో ఉంటారని, ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా నేరుగా కార్యాల యంలో సిబ్బందితో సమస్యలు పరిష్కరించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో రాంనగర్ కార్పొరేటర్ రవిచారి, యువనాయ కులు ముఠా జయసింహ, లక్ష్మీ గణపతి దేవాలయ చైర్మెన్ మచ్చకుర్తి ప్రభాకర్, జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య డివిజన్‌ల అధ్యక్షులు వై.శ్రీనివాస్, ఆర్ మోజెస్, బల్లశ్రీనివాస్‌రెడ్డి, రాకేష్ కుమార్, నర్సింగ్ ప్రసాద్, కొండాశ్రీధర్ రెడ్డి, ఆకులఅరుణ్, ఎయిర్టెల్ రాజు, నాయకులు పాల్గొన్నారు.

'రాష్ట్రంలో ఖాళీ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి

- ప్రభుత్వం మెగా డీఎస్సీని ప్రకటించాలి
- ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి డిమాండ్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 25 వేల టీచర్ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు వలీ ఉల్లా ఖాద్రీ, ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్రలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సీఎం కేసీఆర్ అసెంబ్లీ సమావేశాల్లో ఇచ్చిన హామీ మేరకు ఉపాధ్యాయ పోస్టులకు డీఎస్సీ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బుధవారం హిమాయత్ నగర్ లోని ఎన్.సత్యనారా యణ రెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లా డుతూ ఉపాధ్యాయ అభ్యర్థులపై కేసీఆర్ ప్రభుత్వం అసెంబ్లీలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని చెప్పి, మోసం చేశారని, తొమ్మిదేండ్లుగా ఉపాధ్యాయ పోస్టుల ఊసేత్తకుండా నామ మాత్రంగా పోస్టులు భర్తీ చేసి, ఓట్లు దండుకు నేందుకు కొత్త ఎత్తుగడలతో వస్తున్నారని ఆరోపించారు.రాష్ట్రంలో 25 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, పీఆర్సీ కమిటీ రిపోర్ట్ ప్రకటిస్తే 5వేల టీచర్ పోస్టులు భర్తీ చేస్తామని మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రకటించడం దారుణమన్నారు.తెలంగాణలోని ప్రాథమిక పాఠశాలల్లో 22 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని సీఎం కేసీఆర్ అసెంబ్లీలో ప్రకటించారన్నారు. ఖాళీగా ఉన్న 25 వేల టీచర్ పోస్టులను ఈ అసెంబ్లీ ఎన్నికల్లోపే భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర సచివాలయం, ప్రగతి భవన్ లను నిరుద్యోగ అభ్యర్థులతో కలిసి ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నేతలు నెర్లకంటి శ్రీకాంత్, లింగం రవి, వెంకటేశ్వర్లు, సత్యప్రసాద్, శ్రీనివాస్, మహమూద్, మహేష్, మానస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తక్షణమే పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించాలి



- మందకృష్ణ మాదిగ

నవతెలంగాణ-ఓయూ

తక్షణమే పార్లమెంట్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. బిల్లును ప్రవేశపెట్టకపోతే బీజేపీ దళిత ద్రోహిగా నిలబడుతుందన్నారు. బుధవారం పార్సీగుట్ట ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో అన్నారు. మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ సాధారణ కార్యకర్తల నుంచి ప్రధాని మోడీ వరకు వర్గీకరణకు అనుకూలమని చెబుతున్నప్పుడు, ఎందుకు ప్రవేశపెట్టడం లేదని ఆయన ప్రశ్నించారు. బిల్లు ప్రవేశపెట్టి ఆమోదిస్తే తెలంగాణలో బీజేపీ తమ మద్దతు ఉంటుందని, ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ కట్టుబడి ఉంటే పార్టీ జాతీయ అధ్యక్షునిగా ఖర్గే ప్రధాని మోదీకి లేఖ రాయాలని సూచించారు. రాజ్యసభ, లోక్‌సభలో రాహుల్‌గాంధీ, ఖర్గే వర్గీకరణపై మాట్లాడా లన్నారు. వర్గీకరణ పట్ల కేంద్రంపై ఒత్తిడి పెంచేందుకు బీఆర్ఎస్ కృషి చేయాలన్నారు. వర్గీకరణ, బీఆర్ఎస్ స్థానాల్లో మాదిగల ప్రాతినిధ్యం పెంచుట గురించి చర్చించేందుకు కేసీఆర్ అపాయిం ట్మెంట్ కోరినట్లు చెప్పారు. రాష్ట్రంలో ఎస్సీ రిజర్వుడు స్థానాల్లో మాదిగలకు ప్రాతినిధ్యం తగ్గిందన్నారు. 60 నుండి 70 వేల మంది మాదిగలు ఉన్న స్థానాల్లో సైతం మాదిగలకు టికెట్లు కేటాయించకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్‌మాదిగ,సత్యంమాదిగ , ఉపేందర్ మాదిగ, డప్పు మల్లికార్జున్ మాదిగ ,సామెల్ మాదిగ, నర్సయ్య మాదిగలు, తదితరులు పాల్గొన్నారు.

ఈ రోజుల్లో చిన్నా పెద్దా తేడా లేకుండా ఫోన్‌లతో గడిపే సమయం ఎక్కువైపోయింది. సోషల్ మీడియా వినియోగమూ పెరిగిపోయింది. గంటల కొద్ది ఫోన్లు, కంప్యూటర్లు, లాప్‌టాప్‌లు, టాబ్లెట్స్ చూస్తూనే ఉంటున్నాం. సమాచారం పంచుకోవడానికి, విషయాలపై అవగాహన పెంచుకోవడానికి ఉపయోగపడే సోషల్ మీడియా ఒక వ్యసనమైపోయింది. ఇలా ఎక్కువ సమయం గడపడం వల్ల మానసిక సమస్యలకు దారి తీస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీనికి సోషల్ మీడియా డీటాక్స్ ఒక్కటే మార్గం అని సూచిస్తున్నారు. మరి సోషల్ మీడియా డీటాక్స్ అంటే ఏంటి? దీని నుంచి బయటపడటం ఎలాగో.. నిపుణులు ఏం చెప్తున్నారో తెలుసుకుందాం..

కంట్రోల్ చేసుకుంటేనే...



సోషల్ మీడియా డీటాక్స్ అంటే..

సోషల్ మీడియా డీటాక్స్ అంటే కొంత సమయం వరకూ సోషల్ మీడియాని వాడకపోవడం. ఈ కొంత సమయం అన్నది వారం నుండి, ఆరు నెలల వరకూ ఎంత కాలమైనా కావచ్చు. ఈ ప్రాసెస్‌లో మీరు కొన్ని ఎకౌంట్లని డిలీట్ చేయడం, కొన్ని ఎకౌంట్లని టెంపరరీగా డిసేబుల్ చేయడం వంటివి చేయాల్సి రావచ్చు.

మీ గురించి ఆలోచించండి

ప్రపంచంలో ఏం జరుగుతోందో తెలుసుకునే హడావిడిలో మన గురించి మనం మర్చిపోతున్నాం. ఇంకొకరి లైఫ్‌లో జరిగే విషయాల పట్ల ఉన్న కుతూహలంలో సగం కూడా మన లైఫ్ గురించి ఉండడం లేదు. ఒక్కసారి ఎవరికి వారు ప్రశ్నించుకోవాలి. ఎవరితో ఎక్కువ కనెక్ట్ అవ్వగలుగుతామని? రియల్ లైఫ్‌లో కంటికి ఎదురుగా కనిపించే మనిషితోనా, ఆన్‌లైన్‌లో కనిపించే మనిషితోనా? ఈ రెండు ప్రశ్నకి సమాధానం మొదటిదైతే కొన్ని మార్పులు చేసుకోవాలి. ఇందుకు మొదట ఎంచుకోవాల్సిన మార్గం సోషల్ మీడియా డీటాక్సింగ్. ఇది తేలికైన విషయం కాదు. ఒక అలవాటు టాక్సిక్ లెవెల్‌కి చేరుకుంటేనే డీటాక్స్ చేసుకోవాల్సిన అవసరం వస్తుంది. కొంచెం ఓపికతో, సహనంతో ఈ పని చేస్తే ఎంత ఫ్రీడమ్ వస్తుందో చేసి చూస్తే అర్థమవుతుంది.

పోల్చుకోవద్దు

సోషల్ మీడియాలో ఇతరుల జీవితాన్ని చూసి మన జీవితం కూడా అలా లేదని ఫీలవుతూ ఉంటారు కొందరు. కానీ, ఒక విషయం గుర్తు పెట్టుకోవాలి. అది వారు చూపిస్తున్న జీవితం. అది నిజమే అని కూడా అనుకున్నా, వారి జీవితంతో మన జీవితాన్ని కంపేర్ చేసుకుంటే మన మీద మనకి నమ్మకం, గౌరవం తగ్గిపోతాయి. అందుకే, సోషల్ మీడియా నుంచి బ్రేక్ తీసుకుని మన లైఫ్ మీద ఫోకస్ పెట్టుకోవాలి.

అవసరమైన యాప్స్ మాత్రమే

అన్ని స్మార్ట్ ఫోన్‌లలోనూ ఏయే యాప్స్ ఎక్కువ సేపు వాడుతున్నాం, టోటల్ స్క్రీన్ టైం ఎంత అనే వివరాలు ఉంటాయి. దాన్ని బేస్ చేసుకుని ఎక్కువ సమయం కేటాయిస్తున్న యాప్స్‌ని అన్ ఇన్‌స్టాల్ చేసేయండి. దీనివల్ల చాలా ఖాళీ సమయం దొరకడమే కాదు, చాలా విషయాల్లో క్లారిటీ కూడా వస్తుంది.



గ్రేస్కేల్ యూజ్..

ఫోన్‌లో ఈ సెట్టింగ్ చేసుకోడానికి కొన్ని సెకన్ల కంటే ఎక్కువ సేపు పట్టదు. దీని వల్ల యాప్స్ కలర్‌ఫుల్‌గా మెరుస్తూ కనబడుతూ మిమ్మల్ని ఎట్రాక్ట్ చేయవు. దానితో ఆటోమాటిక్‌గా ఫోన్ ఎడిక్షన్ కూడా తగ్గిపోతుంది. కలర్స్ కనపడని ఫోన్ మీద ఇంటరెస్ట్ తగ్గిపోవచ్చు. ప్రయత్నిస్తే బాగుంటుందేమో..



తియ్యని వేడుక..

అన్నాచెల్లెలు, అక్కాతమ్ముళ్ల ఆత్మీయతకు చిహ్నం రాఖీ. శ్రావణ పూర్ణిమ రోజు నిర్వహించుకునే ఈ రాఖీని ఆత్మీయతతో పాటు తియ్యగా మార్చుకుంటే ఇంకా ఆనందంగా ఉంటుంది కదా! అందుకే ఈ వారం రాఖీ స్పెషల్‌గా కొన్ని స్వీట్స్...

కొబ్బరి కోవా లడ్లు



కావాల్సిన పదార్థాలు : ఎండుకొబ్బరి కోరు - పావు కేజీ, కోవా - నూటయాభై గ్రా., చక్కెర - నూటయాభై గ్రా., బాదం, జీడిపప్పు పొడి - చెంచా,

తయారు చేసే విధానం : అరకప్పు నీటిలో పంచదార కలిపి స్టవ్ మీద పెట్టి కరిగించాలి. మరో పాత్రలో కోవా తీసుకుని దోరగా వేయించి కొబ్బరికోరును కలపాలి. తర్వాత చక్కెర పాకం చేర్చి.. స్టవ్ మీదనే ఉంచి కలుపుతూ ఉండాలి. మిశ్రమం బాగా దగ్గరగా అయ్యాక బాదం, జీడిపప్పు పొడి కలిపి దింపేస్తే సరిపోతుంది. కాస్త వేడి తగ్గాక ఉండల్లా చేసుకోవాలి.

వేరుశెనగ బర్ఫీ



కావాల్సిన పదార్థాలు : వేరుసెనగపప్పు - అరకేజీ, యాలకులపొడి - కొద్దిగా చక్కెర - అరకేజీ, జీడిపప్పు పలుకులు - పావుకేజీ కన్నా కొద్దిగా తక్కువ, నెయ్యి- కొద్దిగా..

తయారు చేసే విధానం : వేరుసెనగపప్పును నూనె లేకుండా వేయించి, పొట్టు పూర్తిగా తీసేయాలి. వీటిని మరీ మెత్తగా కాకుండా కాస్త బరకగానే పొడి చేసుకోవాలి. తర్వాత జీడిపప్పును కూడా బరకగా పొడి చేసుకోవాలి. కడాయిలో కొన్ని నీళ్ళు తీసుకుని చక్కెర చేర్చి పాకం పట్టాలి. పాకం కొద్దిగా ముదురు అవుతున్నప్పుడు ముందుగా సిద్ధం చేసుకున్న వేరుశెనగ, జీడిపప్పు పొడి, యాలకుల పొడి ఒక దాని తర్వాత ఒకటి వేసి బాగా కలపాలి. మిశ్రమం దగ్గరగా అయ్యాక నెయ్యి రాసిన పళ్లెంలోకి మార్చుకుని బిళ్లల్లా కట్ చేసుకోవాలి. పైన జీడిపప్పు పలుకులు అద్దితే సరి.

కోవా గులాబ్‌జామ్



కావాల్సిన పదార్థాలు : చక్కెర వేయని కోవా - కప్పు, పనీర్ తురుము - కప్పు, మైదా - చెంచా, చక్కెర - ఒకటిన్నర కప్పు, నెయ్యి - వేయించడానికి సరిపడా, యాలకుల పొడి - చెంచా.

తయారు చేసే విధానం : చక్కెరలో సరిపడా నీళ్లు చేర్చి లేత పాకం వచ్చేదాకా స్టవ్ మీద పెట్టి కరిగించుకోవాలి. తర్వాత యాలకుల పొడి చల్లి దింపేయాలి. మరో పాత్రలో కోవా, పనీర్ తురుము, మైదా తీసుకుని గట్టిగా ముద్దలా కలుపుకోవాలి. చేతికి కొద్దిగా నెయ్యి రాసుకుని ఈ మిశ్రమాన్ని చిన్నచిన్న ఉండల్లా చేసుకుని సన్నని మంటపై ఉంచి నెయ్యి కరిగించి అందులో వేయించాలి. ఇవి తేలిగ్గా విచ్చుకుంటాయి కాబట్టి నెమ్మదిగా తిరగేయాల్సి ఉంటుంది. బంగారు వర్ణంలోకి వచ్చాక తీసి చక్కెర పాకంలో వేయాలి. చల్లారక తింటే బాగుంటాయి.

గోధుమరవ్వ పాయసం

కావాల్సిన పదార్థాలు : సన్నని గోధుమరవ్వ - ముప్పావు కప్పు, నీళ్ళు - మూడు కప్పులు, చిక్కని కొబ్బరిపాలు - కప్పు, చిక్కని పాలు - కప్పు, బెల్లం - కప్పు, నెయ్యి - రెండు చెంచాలు, జీడిపప్పు, ఎండుద్రాక్ష - పావు కప్పు కన్నా కొద్దిగా తక్కువ, యాలకుల పొడి - అర చెంచా.




తయారు చేసే విధానం : స్టవ్ మీద కడాయి పెట్టి చెంచా నెయ్యి వేసి గోధుమ రవ్వను వేయించుకోవాలి. ఈ రవ్వను పక్కకు పెట్టుకుని అదే కడాయిలో నీళ్లు చేర్చి మరుగుతున్నప్పుడు రవ్వ వేసి సన్న మంట మీద ఉడికించుకోవాల. ఈ మిశ్రమాన్ని పక్కకు పెట్టుకోవాలి. మరో కడాయిలో చెంచా నెయ్యి వేసి ఎండుద్రాక్ష, జీడిపప్పు పలుకులను వేయించి విడిగా తీసుకోవాలి. అందులోనే పాలు మరిగించి ఉడికిన రవ్వ చేర్చాలి. కాస్త దగ్గరగా అయ్యాక బెల్లం తురుము కూడా వేసి.. పూర్తిగా కలిశాక దింపేముందు కొబ్బరిపాలు, యాలకులపొడి, వేయించి పెట్టుకున్న జీడిపప్పు, ఎండుద్రాక్ష పలుకులు, మిగిలిన నెయ్యి ఒకదాని తర్వాత మరొకటి వేస్తే సరిపోతుంది. అంతే గోధుమరవ్వ పాయసం సిద్ధం.

తీపి సమోసాలు

కావాల్సిన పదార్థాలు : గోధుమపిండి - రెండుకప్పులు, నెయ్యి - రెండు చెంచాలు, పాలు - సరిపడా, ఆకుపచ్చ ఫుడ్ కలర్ - కొద్దిగా, నూనె - వేయించడానికి సరిపడా.

ఫిల్లింగ్ కోసం : కొబ్బరి తురుము - కప్పు, జీడిపప్పు - పావుకప్పు, పల్లీలు, కిస్మిస్ - కలిపి అరకప్పు, చక్కెర - ఒకటిన్నర కప్పు, యాలకుల పొడి - చెంచా, నెయ్యి - మూడు చెంచాలు.



తయారు చేసే విధానం : కడాయిలో నెయ్యి కరిగించి జీడిపప్పు, పల్లీలూ, కిస్మిస్ వేయించుకోవాలి. తర్వాత కొబ్బరి తురుము కూడా వేయించుకోవాలి. అందులో చక్కెర వేసి కలుపుతూ ఉంటే కాసేపటికి కరుగుతుంది. దింపే ముందు యాలకులపొడి వేసి కలిపి పక్కన పెట్టుకోవాలి. ఓ గిన్నెలో గోధుమపిండి తీసుకుని ఫుడ్‌కలర్ వేసుకుని పాలూ, నీళ్ల పోసుకుంటూ పూరీ పిండిలా కలపాలి. ఇప్పుడు నెయ్యి వేసుకుని మరోసారి కలిపి పక్కన పెట్టుకోవాలి. ఇది నానాక కొద్దిగా తీసుకుని అర్ధచంద్రాకారంలో వత్తుకోవాలి. దాన్ని కోన్‌లా మడిచి మధ్యలో ముందుగా చేసిపెట్టుకున్న మిశ్రమాన్ని ఉంచి అంచుల్ని మూసేయాలి. ఇలా మిగిలిన పిండిని చేసుకుని నూనెలో వేసి ఎర్రగా వేగే వరకూ వేయించుకుంటే, వేడివేడి తీపి సమోసాలు సిద్ధం.

నువ్వుల బర్ఫీ

కావాల్సిన పదార్థాలు : నువ్వులు - కప్పు, చక్కెర - కప్పు, యాలకులు - పది, డ్రైఫ్రూట్స్ - పావు కప్పు

తయారు చేసే విధానం : కడాయి వేడిచేసి నూనె లేకుండా నువ్వుల్ని సన్న మంట మీద వేయించుకోవాలి. వాటి వేడి తగ్గాక మెత్తగా పొడి చేసుకోవాలి. మరో గిన్నె స్టవ్ మీద పెట్టి చక్కెర, కొన్ని నీళ్ల పోసి గట్టి పాకం పట్టుకోవాలి. అందులో నువ్వుల పొడి, యాలకుల పొడి వేసుకోవాలి. బర్ఫీ మిశ్రమం దగ్గర పడుతు న్నప్పుడు స్టవ్ ఆఫ్ చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని నెయ్యి రాసిన పళ్లెంలోకి తీసుకుని పైన డ్రైఫ్రూట్స్ వేసేయాలి. వేడి తగ్గాక ముక్కల్లా కట్ చేసుకుంటే సరి.



ఉపాధికి నిధులు చాలట్లేదు

(మొదటిపేజి తరువాయి)

పొందుపరిచిన బేషరతు హక్కులను ఆంక్షలతో కూడినవిగా మారుస్తున్నాయన్నారు. వేతనాల చెల్లింపులకు ఆధార్‌ను ప్రవేశపెట్టడం వల్ల వేతన చెల్లింపుల్లో పెద్దగా మార్పేమీ రాలేదన్నారు. దీనిపై ఒక సంస్థ ఇటీవల జరిపిన సర్వేలో వెల్లడైన అంశాలు చూస్తే.. మొత్తంగా 26 కోట్ల మంది ఉపాధిదారుల్లో 41.1శాతం మంది ఈ తరహా చెల్లింపులకు ఇంకా అర్హులు కారని తేలింది. పెద్ద సంఖ్యలో ఉపాధి కార్మికులు వుండే ఐదు రాష్ట్రాల్లో 1.2కోట్ల మంది కార్మికులకు ఏబీపీఎస్ ఖాతాలు లేకపోవడంతో వారు చెల్లింపులకు అర్హులు కారని ఆ సర్వే నివేదిక పేర్కొంది. హిందూ పత్రిక ఈ నివేదికను బుధవారం ప్రచురించింది. చెల్లింపులకు పట్టే సమయం లేదా తిరస్కరణ శాతాలకు సంబంధించి చూసినట్లైతే ఎబిపిఎస్‌కు, సాధారణ ఖాతా లావాదేవీలకు గణాంకాల పరంగా చాలా కొద్ది తేడా వుందని ప్రభుత్వ డేటాను విశ్లేషిస్తే తెలుస్తోందని సర్వే పేర్కొంది. దీనివల్ల కార్మికులకు పెద్దగా లాభం లేకపోయినా నష్టాలు మాత్రం ఎక్కువగానే వున్నాయని ఆ లేఖ పేర్కొంది.

గత ఆరు మాసాలుగా తాను ఉపాధి హామీ పథకం కింద పని జరిగే ప్రదేశాల్లో పర్యటించానని, రాష్ట్రాల వారీగా కార్మికులతో మాట్లాడానని ఆమె చెప్పారు. పని జరిగే చోట నిర్దిష్ట సమయాల్లో ఆన్‌లైన్‌లో హాజరును నమోదు చేసుకోవడమన్నది ప్రధాన సమస్యగా వుందని ఆమె ఆ లేఖలో పేర్కొన్నారు. గ్రామీణ భారతంలో చాలా ప్రాంతాల్లో, ముఖ్యంగా మారుమూల గిరిజన ప్రాంతాల్లో ఇంటర్‌నెట్ కనెక్టివిటీలో చాలా ఇబ్బందులు వుంటాయి. తప్పనిసరి ఆన్‌లైన్ నమోదు కావడంతో కార్మికులకు చాలా ఇబ్బందులు వస్తున్నాయని బృందాకరత్ ఆ లేఖలో పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో హాజరు నమోదు కోసం పనికి ముందు, అయిపోయిన తర్వాత అదనపు సమయం వుండాల్సి వస్తోందని, దీనివల్ల మహిళలు ఇళ్లలో ఇబ్బందులు పడుతున్నారని ఆమె చెప్పారు. హాజరు నమోదు కాకపోతే వేతనాలు తిరస్కరిస్తున్న సందర్భాలు వున్నాయన్నారు.

షెడ్యూల్ రేట్లు, పీస్ రేట్లు చాలా ఇబ్బందికరంగా మారాయని మహిళా కార్మికులతో మాట్లాడినప్పుడు చెప్పారని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో, పని ప్రదేశాల్లో మహిళల పని నిబంధనలకు సంబంధించినంత వరకు చాలా తక్కువ రేట్లకే మహిళల శ్రమ దోపిడీ జరుగుతోందని స్పష్టమవుతోంది. మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం అమలు జరిగే పని ప్రదేశాల్లో ఇటీవలి కాలంలో జరిగిన సర్వేలను ఏ మంత్రిత్వ శాఖ ఉపయోగించుకోవడం లేదు. గతంలో అనేక రాష్ట్రాల్లో ఇటువంటి సర్వేల తర్వాత మహిళల పని నిబంధనలను నిర్ణయించేవారు. దీనిపై అత్యవసరంగా దృష్టి పెట్టాల్సిన అవసరముందని ఆ లేఖలో ఆమె తెలిపారు. ఈ లేఖలో తాను లేవదీసిన అంశాలన్నింటిపై తగు చర్యలు తీసుకోగలరని ఆశిస్తున్నట్టు ఆమె పేర్కొన్నారు.

ప్రజలపై నిఘా..

(మొదటిపేజి తరువాయి)

దేశంలోని వేహియర్, ఇజ్రాయిల్‌కు చెందిన అనామక కాగ్నైట్, సెప్టియర్ వంటి కంపెనీలు ఈ జాబితాలో ఉన్నాయి. అయితే వీటిలో కొన్ని కంపెనీల చరిత్రను పరిశీలిస్తే అనేక అనుమానాలు, ఆందోళనలు కలగడం సహజమే. సెప్టియర్ అనే కంపెనీని 2021లో అట్లాంటిక్ కౌన్సిల్ 'బాధ్యతారాహిత్య సంస్థ'గా అభివర్ణించింది.

ఈ కంపెనీలన్నీ అలాంటివే

ఉగాండా, రువాండా దేశాలలో కూడా మన దేశంలో మాదిరిగానే నిఘా సమాచారాన్ని సేకరించే అధికారాన్ని ప్రభుత్వాలకు కట్టబెట్టే చట్టాలు ఉన్నాయి. ఇజ్రాయిల్‌కు చెందిన సెప్టియర్ కంపెనీనే తీసుకుందాం. దీనిని 2000వ సంవత్సరంలో ఏర్పాటు చేశారు. చట్టబద్ధమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఈ కంపెనీ ముకేష్ అంబానీకి చెందిన రిలయన్స్ జియోకు, వొడాఫోన్ ఐడియాకు, సింగపూర్‌కు చెందిన సింగ్‌టెల్‌కు విక్రయించింది. ఇజ్రాయిల్ కంపెనీ కాగ్నైట్ కూడా మన దేశంలో నిఘా సమాచారాన్ని అందజేస్తోంది. భారత్, అమెరికా దేశాలలో ప్రధాన కార్యాలయాలు ఉన్న వేహియర్ కంపెనీ కూడా ఇలాంటిదే. అయితే ఇటు మోడీ ప్రభుత్వం కానీ, అటు ఆయా కంపెనీలు కానీ దీనిపై పెదవి విప్పడం లేదు.



వెల్లువెత్తుతున్న ఆరోపణలు

కాగ్నైట్ సహా పలు కంపెనీల సేవలను వివిధ దేశాలలోని పాత్రికేయులు, రాజకీయ నాయకుల వ్యక్తిగత సమాచారాన్ని సేకరించేందుకు ఉపయోగించుకుంటున్నారని 2021లో మెటా ఆరోపించింది. అయితే ఈ దేశాల జాబితాలో భారత్ లేదు. జలాంతర్గాముల కేబుల్ ప్రాజెక్టులలో పనిచేస్తున్న నలుగురు ఉద్యోగులను ఉటంకిస్తూ ఫైనాన్షియల్ టైమ్స్ విలేకరి ఏం చెప్పారంటే...సముద్ర గర్భంలోని కేబుల్ ల్యాండింగ్ స్టేషన్లు, డాటా సెంటర్లలో నిఘా పరికరాలు అమర్చాలని భారత ప్రభుత్వం బాహాటంగానే టెలికం కంపెనీలను కోరింది.

ఇజ్రాయిల్ గ్రూప్ ఎన్ఎస్ఓకు చెందిన పెగాసస్ స్పైవేర్‌ను భారత ప్రభుత్వం ఉపయోగించిందన్న వార్తలు వచ్చిన తర్వాత ఇలాంటి 'నిఘా' ఆరోపణలు ఎక్కువయ్యాయి. తమను లక్ష్యంగా చేసుకొని మోడీ ప్రభుత్వం పెగాసస్ స్పైవేర్‌ను ఉపయోగిస్తోందని ప్రతిపక్ష నేతలు, పాత్రికేయులు, హక్కుల కార్యకర్తలు 2019, 2021 సంవత్సరాలలో ఆరోపించారు. పెగాసస్ స్పైవేర్ ఓ లింకు ద్వారా మొబైల్ ఫోన్లను హ్యాక్ చేస్తోందని, ఇ-మెయిల్స్, కాల్స్, టెక్స్ మెసేజ్‌లను రహస్యంగా రికార్డు చేస్తోందని వాషింగ్టన్ పోస్ట్ పత్రిక ఓ కథనాన్ని ప్రచురించింది. పెగాసస్ స్పైవేర్ బండారాన్ని బయటపెట్టేందుకు 2021 జూలై 16న వైర్, ఫ్రాన్స్ మీడియా సంస్థ ఫర్‌బిడెన్ స్టోరీస్, అమ్నెస్టీ ఇంటర్నేషనల్ చేతులు కలిపాయి.

దీనిపై ఎన్ఎస్ఓ సంస్థ స్పందిస్తూ భారత్ సహా పలు దేశాల ప్రభుత్వాలకు మాత్రమే దీనిని విక్రయించామని తెలిపింది.

పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఆమోదం పొందిన వ్యక్తిగత డేటా ప్రొటెక్షన్ బిల్లుపై దేశవ్యాప్తంగా వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ బిల్లు నిఘా సమాచారాన్ని పొందే విషయంలో ప్రభుత్వానికి రక్షణ కల్పిస్తుందే తప్ప ప్రజలకు ఏ మాత్రం ఉపయోగపడదని నిపుణులు అభిప్రాయపడ్డారు.

మెగా కాదు...దగా డీఎస్సీ

(మొదటిపేజి తరువాయి)

టీపీసీసీ అధ్యక్షులు, ఎంపీ ఎనుముల రేవంత్‌రెడ్డి ఈమేరకు బుధవారం ట్వీట్ చేశారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్ మెగా డీఎస్సీ కాదనీ, అది ఎన్నికల కోసం కేసీఆర్ ప్రకటించిన దగా డీఎస్సీ అని రేవంత్ ఎద్దేవా చేశారు. విద్యాశాఖ గణాంకాల ప్రకారం 21వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. సీఎం ప్రకటన ప్రకారం 13వేల పోస్టుల ఖాళీగా ఉంటే, నోటిఫికేషన్లు మాత్రం ఐదువేలకు విడుదల చేసిందని విమర్శించారు.

చేతి గుర్తు మా చిహ్నం...చేసి చూపించడమే మా నైజం

కర్నాటక అసెంబ్లీ ఎన్నికల ప్రధాన హామీల్లో ఒకటైన గృహలక్ష్మి పథకాన్ని బుధవారం మైసూరులో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రారంభించారని రేవంత్ మరో ట్వీట్ చేశారు. 'చేతి గుర్తు మా చిహ్నం...చేసి చూపించడమే మా నైజం' అని పునరుద్ఘాటించారు. 'కారు' కూతలు రావు'...జూటా' మాటలు లేవు' అంటూ బీఆర్ఎస్‌నుద్దేశించి వ్యాఖ్యానించారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే కర్నాటక ప్రజలకు ఇచ్చిన ఐదు హామీల్లో నాలుగింటిని నెరవేర్చి కాంగ్రెస్ పార్టీ చరిత్ర సృష్టించిందని తెలిపారు. 'వస్తున్నాం తెలంగాణ లోనూ, అమలు చేస్తాం ఇచ్చిన హామీలను' అని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ సిలిండర్‌పై రూ.200 తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని ఎద్దేవా చేశారు. ఒక గజదొంగ దారి దోపిడీ ద్వారా సర్వం దోచుకున్న తర్వాత దారి ఖర్చుల కోసం రూ.200 ఉంచుకోమని ఇచ్చినట్టుగా ఉందని కేంద్రంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ హయాంలో గ్యాస్ బండ ధర రూ.410 ఉంటే, దానిని మోడీ అధికారంలోకి వచ్చాక రూ.1200 చేశారని విమర్శించారు. ఇన్నాళ్లు పేద మధ్యతరగతి ప్రజలను ఇబ్బందులకు గురి చేసిన బీజేపీ పాలకులు... ఇప్పుడు గ్యాస్ ధర తగ్గించడాన్ని ఇలా కాకుండా మరెలా అర్థం చేసుకోవాలని ఆయన ప్రశ్నించారు. అనంతరం కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు బీజేపీ, బీఆర్ఎస్ నేతలు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి రేవంత్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

నేడు, రేపు 'ఇండియా' కూటమి భేటీ

న్యూఢిల్లీ : ప్రతిపక్ష కూటమి ఇండియా మూడో సమావేశం ముంబయిలో నేడు, రేపు (గురువారం, శుక్రవారం) జరగనున్నది. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని ఓడించాలనే లక్ష్యంతో 26 ప్రతిపక్ష పార్టీలు ఇండియా కూటమిగా ఏర్పాటైన సంగతి తెలిసిందే. ముంబయిలో జరిగే ఈ సమావేశాల్లో కూటమి లోగో, సమన్వయ కమిటీ నియామకం వంటి అంశాలపై చర్చ జరగనున్నట్టు తెలుస్తున్నది.

ఇండియా కూటమి భేటీతోనే గ్యాస్ ధరలు తగ్గాయి : ఆప్

తాజాగా ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అధికార ప్రతినిధి ప్రియాంక కక్కర్ మాట్లాడుతూ ఇండియా కూటమి పాట్నా, బెంగళూరు సమావేశాల తరువాతే ఈ ధరలు తగ్గాయని, మూడో సమావేశం తరువాత పెట్రోలు, డీజిల్ ధరలు కూడా తగ్గుతాయన్నారు.

కాంగ్రెస్‌లోకి వివేక్, వినోద్?

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

బీజేపీ సీనియర్ నాయకులు జీ వివేక్, వినోద్ సోదరులు కాంగ్రెస్ తీర్థం తీసుకోనున్నట్టు విశ్వసనీయ సమాచారం. కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి, ఆ తర్వాత బీజేపీలోకి వెళ్లిన ఈ నేతలు ఇప్పుడు తిరిగి కాంగ్రెస్‌లోకి వెళ్లాలని నిర్ణయించుకున్నట్టు తెలిసింది. బీజేపీకి బీఆర్ఎస్ 'బీ' టీమ్‌గా వ్యవహరిస్తున్నదని గుర్తించి వారు ఈ నిర్ణయం తీసుకున్నట్టు కార్యకర్తల్లో ప్రచారం జరుగుతుంది. మరోవైపు కేసీఆర్‌ను ముఖ్యమంత్రి పీఠం నుంచి దించాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందనే విశ్వాసాన్ని వివేక్, వినోద్‌ల వెంట ఉన్న నేతలు విశ్వసిస్తున్నారనీ, ఆ మేరకు వారిపై ఒత్తిడి తెస్తున్నారని తెలిసింది.

ఉపాధ్యాయ బదిలీలకు హైకోర్టు పచ్చజెండా

హైదరాబాద్ : రాష్ట్రంలో ఉపాధ్యాయుల బదిలీలకు హైకోర్టు పచ్చజెండా ఊపింది. ఉపాధ్యాయుల దంపతులకు అదనపు పాయింట్లు కేటాయించడానికి తెలంగాణ ప్రభుత్వానికి అనుమతి ఇస్తున్నట్టు స్పష్టంచేసింది. భార్యాభర్తలు కలిసి ఉండాలన్నది ఆ నిబంధన ఉద్దేశమంటూ ధర్మాసనం అభిప్రాయపడింది. అయితే ఉపాధ్యాయ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులకు బదిలీల్లో ప్రాధాన్యమివ్వడం సమర్థనీయం కాదని పేర్కొంది. ఉపాధ్యాయ సంఘాల నేతలకు అదనపు పాయింట్లు ఇవ్వకుండా బదిలీలు చేయాలంటూ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ బదిలీలన్నీ తుది తీర్పునకు లోబడి ఉండాలని స్పష్టం చేసింది. బదిలీల జీవోపై గతంలో ఇచ్చిన మధ్యంతర స్టే ఉత్తర్వులను సవరించింది. దీంతో ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులకు మార్గం సుగమమైంది.

ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల కోసం జనవరిలో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బదిలీల్లో యూనియన్ నేతలకు, టీచర్ దంపతులకు ప్రాధాన్య మిస్తూ వారి సర్వీసులకు అదనంగా పది పాయింట్లను కేటాయించారు. ఫిబ్రవరిలో వెబ్ కౌన్సెలింగ్‌లో బదిలీల కోసం 73,803 మంది టీచర్లు దరఖాస్తు చేసుకున్నారు. అయితే భార్యభర్తలు, యూనియన్ల నేతలకు అదనపు పాయింట్లను కేటాయించడాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. వాటిపై విచారణ జరిపిన హైకోర్టు.. జీవో 5పై స్టే ఇస్తూ మార్చి 14న మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో బదిలీలతోపాటు పదోన్నతుల ప్రక్రియ నిలిచిపోయింది.

మధ్యంతర ఉత్తర్వులు ఎత్తేయాలని కోరుతూ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ టి.వినోద్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం వద్ద బుధవారం సుదీర్ఘ వాదనలు జరిగాయి. పిటిషనర్ల తరఫున న్యాయవాదులు చిక్కుడు ప్రభాకర్, పీవీ కృష్ణయ్య, ప్రభుత్వం తరఫున అదనపు ఏజీ రామచంద్రరావు వాదించారు. నిబంధనల సవరణ చట్ట ప్రకారం జరగలేదని చిక్కుడు ప్రభాకర్ వాదించారు. నిబంధనల్లో మార్పులు జీవో ద్వారా చేయడానికి వీల్లేదని.. అసెంబ్లీ ఆమోదంతో గవర్నర్ చేయాలని న్యాయవాది కృష్ణయ్య వాదించారు. భార్యభర్తల కేటగిరీ అమలు చేయాల్సి వస్తే ప్రైవేట్ ఉద్యోగులకూ అమలు చేయాలన్నారు. బదిలీలకు సంబంధించిన నిబంధనలు రూపొందించే అధికారం ప్రభుత్వానికి ఉందని.. ఈనెల 5న అసెంబ్లీలో జీవో నెంబర్ 5కు చట్టబద్ధత కల్పించిందని అదనపు అడ్వకేట్ జనరల్ రామచంద్రరావు వాదించారు. దీంతో ఉపాధ్యాయ బదిలీలపై ఉన్న స్టేను ఎత్తేసింది. అయితే ఉపాధ్యాయ సంఘాల నాయకులకు ఇస్తున్న ప్రత్యేక పాయింట్లను తొలగించింది. ఉపాధ్యాయ దంపతులకు ఇస్తున్న స్పౌజ్ పాయింట్లను కొనసాగించింది.

ఉపాధ్యాయ సంఘాల హర్షం

ఉపాధ్యాయుల బదిలీలపై స్టేను ఎత్తేస్తూ హైకోర్టు తీర్పు ఇవ్వడం పట్ల ఉపాధ్యాయ సంఘాలు హర్షం ప్రకటించాయి. ఉపాధ్యాయులు బదిలీలు, పదోన్నతులకు సంబంధించిన షెడ్యూల్‌ను విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి.

హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం : టీఎస్‌యూటీఎఫ్

ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్‌పై ఏడు నెలలుగా కొనసాగుతున్న స్టేను ఎత్తేస్తూ హైకోర్టు తీర్పు ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి తెలిపారు. గుర్తింపు సంఘాల రాష్ట్ర, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుకు ప్రత్యేక పాయింట్లను తాత్కాలికంగా తొలగిస్తూ న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను గౌరవిస్తున్నామని పేర్కొన్నారు. ఎనిమిదేండ్లుగా పదోన్నతులు, ఐదేండ్లుగా బదిలీలు జరగకపోవడంతో వేలాది పోస్టులు ఖాళీగా ఉండడంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు తీరని నష్టం కలుగుతున్నదని తెలిపారు. ఇప్పటికే తీవ్రమైన జాప్యం జరిగినందున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే షెడ్యూల్‌ను ప్రకటించి బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని కోరారు.

బదిలీల ప్రక్రియను కొనసాగించాలి : పీఆర్టీయూటీఎస్

బదిలీలపై ఉనఉన స్టేను హైకోర్టు తొలగించినందున వెంటనే ఆ ప్రక్రియను కొనసాగించాలని పీఆర్టీయూటీఎస్ అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు, ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి తెలిపారు. పదోన్నతుల ప్రక్రియ పూర్తయితేనే ఖాళీల సంఖ్య పూర్తిగా తెలుస్తుందని వివరించారు. ఉద్యోగ నోటిఫికేషన్ పదోన్నతుల తర్వాత ప్రకటించాలని కోరారు. దానివల్ల పోస్టుల సంఖ్య పెరిగి నిరుద్యోగులకు లాభం చేకూరుతుందని సూచించారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులకు ఇచ్చే పది ప్రత్యేక పాయింట్లను నిలిపేయడం పట్ల ఎస్టీయూటీఎస్ అధ్యక్షులు సదానందంగౌడ్, ప్రధాన కార్యదర్శి ఎం పర్వతరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో సభ్యసంఘాల నాయకులకైనా పది పాయింట్లను కేటాయించాలని కోరారు. షెడ్యూల్‌ను ప్రకటించి బదిలీలు, పదోన్నతులు సజావుగా కొనసాగించాలని టీపీటీఎఫ్ అధ్యక్షులు వై అశోక్‌కుమార్, ప్రధాన కార్యదర్శి పి నాగిరెడ్డి తెలిపారు. బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్‌ను వెంటనే విడుదల చేయాలని టీఆర్టీఎఫ్ అధ్యక్షులు కావలి అశోక్‌కుమార్, ప్రధాన కార్యదర్శి కటకం రమేష్ డిమాండ్ చేశారు. వెంటనే బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను మొదలెట్టాలని పీఆర్టీయూ తెలంగాణ అధ్యక్షులు ఎం చెన్నయ్య, ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షంగౌడ్ పేర్కొన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని టీఎస్‌జీహెచ్ఎంఏ అధ్యక్షులు పి రాజభాను చంద్రప్రకాశ్, ప్రధాన కార్యదర్శి ఆర్ రాజగంగారెడ్డి తెలిపారు. హైకోర్టు తీర్పును అనుసరించి బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలని టీఎస్‌పీటీఏ అధ్యక్షులు సయ్యద్ షౌకత్‌అలీ, ప్రధాన కార్యదర్శి పిట్ల రాజయ్య కోరారు. హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని స్పౌజ్ ఫోరమ్ అధ్యక్షులు వివేక్ తెలిపారు.

1న ఇంజినీరింగ్ స్పాట్ అడ్మిషన్ల నోటిఫికేషన్

అందుబాటులో 18,815 సీట్లు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంజినీరింగ్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాల కోసం స్పాట్ అడ్మిషన్ల నోటిఫికేషన్‌ను కాలేజీలు వచ్చేనెల ఒకటిన విడుదల చేస్తాయని సాంకేతిక విద్యాశాఖ కమిషనర్, ఎంసెట్ ప్రవేశాల కన్వీనర్ వాకాటి కరుణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చేనెల ఒకటిన కాలేజీల్లో ఇంటర్నల్ స్లైడింగ్ చేసుకోవచ్చని సూచించారు. అదేనెలా రెండున ఇంజినీరింగ్ కోర్సుల్లో మిగిలిన సీట్ల భర్తీకి సంబంధించి పత్రికల్లో నోటిఫికేషన్‌ను ఇవ్వాలని తెలిపారు. వచ్చేనెల మూడు, నాలుగు తేదీల్లో స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియను నిర్వహిస్తామని పేర్కొన్నారు. కాలేజీల వారీగా, బ్రాంచ్‌ల వారీగా వివరాలను https://tseamcet.nic.in వెబ్‌సైట్‌లో పొందుపర్చామని వివరించారు. ఇంజినీరింగ్ కాలేజీల్లో ఇంకా 18,815 సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మూడు విడతల్లో ఇంజినీరింగ్ ప్రవేశాల కోసం కౌన్సెలింగ్‌ను నిర్వహించిన విషయం తెలిసిందే.

ఆహా ఏమి రుచి.. తినరా మైమరిచి..

- భోజన ప్రియులకు మక్కువ వనస్థలిపురం పిస్తా హౌస్
- బాంకెట్ హాల్, లగ్జరీ రూమ్స్, రెస్టారెంట్, బేకరీ, మండి వంటి సదుపాయాలు











నవతెలంగాణ -వనస్థలిపురం

జంట నగరాల్లోని శివార ప్రాంత వాసులకు అందుబాటులో ఉండే విధంగా ఆహా ఏమి రుచి తినరా మైమరిచి అనే విధంగా భోజనం ప్రియులకు ఎంతో మక్కువైన వనస్థలిపురం పిస్తా హౌస్ డబుల్ ట్రీ అనే విషయం ఎవరూ మరువరు. సుష్మా చౌరస్తా నుంచి పనామా చౌరస్తా మధ్యలో హిల్ కాలనీ జాతీయ రహదారిపై ఏప్రిల్ 2022న ఈ పిస్తా హౌస్‌ను నిర్వాహకులు నెలకొల్పారు. ఈ పిస్తా హౌస్‌లో మీరు ఏమి కోరుకున్నా మరు నిమిషంలో మీరు కోరిన ఆహార పదార్థం మీ ముందు ఉంటుంది. ఫంక్షన్ హాల్, బాంకెట్ హాల్ లలో సుమారు 80 మంది నుంచి ఎనిమిది వందల మంది వరకు వివిధ శుభకార్యాలకు సదుపాయం అందుబాటులో ఉంది. లగ్జరీ రూమ్స్, రెస్టారెంట్, బేకరీ, మండిలు అందుబాటులో ఉన్నాయని నిర్వాహకులు తెలియజేశారు. ఈ పిస్తా హౌస్‌లో మారాగ్ మటన్, జఫ్రా హనీ కబాబ్, జఫ్రా హనీ టీ, ఫిష్ మండి లతోపాటు అనేక రకాలైన విదేశాల్లో దొరకని బిస్కెట్స్,కేక్స్, ఐస్ క్రీమ్స్ పదార్థాలు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాయి. హెూమ్ డెలివరీకి జొమోటో, స్విగ్గీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని నిర్వాహకులు తెలియజేశారు. ఇప్పుడు భోజన ప్రియులతో కళకళలాడుతున్న వనస్థలిపురం పిస్తా హౌస్ డబల్ ట్రీ శివార ప్రాంత వాసుల భోజన ప్రియులకు వరంగా మారింది. రెస్టారెంట్‌లో అన్ని రకాల పదార్థాలు భోజన ప్రియులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాయని,ముఖ్యంగా పరిశుభ్రత, నాణ్యత ప్రమాణలతో కూడిన ఆహారం అందించటంతో పాటు, వచ్చిన భోజన ప్రియుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగుతున్నామని నిర్వాహకులు తెలియజేశారు.



పద్మ అవార్డ్స్ కన్నా ప్రజా నటి గొప్పబిరుదు అన్న జమున

- **వంశీ రామరాజు**

నవతెలంగాణ-కల్చరల్

వంశీ సంస్థతో తొలి నుంచీ అనుబంధం ఉన్న జమున తో సుజారమణకు సన్నిహితురాలని వంశీ సంస్థల అధినేత వంశీ రామరాజు తెలిపారు. ఎంతో ఖ్యాతి నటిగా పార్లమెంటే రియన్ గానూ పొందినా పీ.వీ.వంటి ప్రధానులు బాగా తెలిసినా పద్మా అవార్డ్స్ కన్నా ప్రజానటే తనకు గొప్ప బిరుదు అని జమున అనే వారని ఆయన వివరించారు. శ్రీ త్యాగరాయ గాన సభ ప్రధాన వేదిక పై సుజారమణ కల్చరల్ అకాడెమీ నిర్వహణ లో విఖ్యాత నటి జమున 87 వ జయంతి సభ జరిగింది.ముఖ్య అతిథిగా వంశీ పాల్గొని మాట్లా డుతూ జమున ఆత్మ గౌరవం ఆత్మాభిమానం కల నటి అని సుజాతతో సన్నిహితంగా ఆమె ప్రయాణాలు చేసేవారని తెలిపారు. సుజాతను రామ రాజు సత్కరించారు. సంఖ్యా శాస్త్రవేత్తదైవజ్ఞ శర్మ , శైలజ సుంకరపల్లి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జమున సినీ పాటలను సుజా త, బైరి శ్రీనివాస్,యశస్వి ఇందునయన తదితరులు మధురం గా ఆలపించారు. రమణ రావు వ్యాఖ్యానం సందర్భోచితంగా ఉంది.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.



ముఖం చాటేసిన మేఘం

- ఖరీఫ్‌ను దెబ్బతీయనున్న వర్షాభావం
- రబీ సాగుపైనా ప్రభావం
- వాతావరణ శాస్త్రవేత్తల అంచనా

న్యూఢిల్లీ: దేశంలోని చాలా ప్రాంతాల్లో రుతుపవన వర్షాల సుదీర్ఘ విరామం ఖరీఫ్ పంట దిగుబడిని దెబ్బతీసే ప్రమాదముంది. ఆలాగే రాబోయే రబీ నాట్లు ఆలస్యం కావచ్చు. మహరాష్ట్ర, మధ్య ప్రదేశ్, ఆంధ్ర ప్రదేశ్, పంజాబ్, గుజరాత్ వంటి ప్రధాన వ్యవసాయక రాష్ట్రాల్లో ఆగస్టులో దీర్ఘకాల సగటుతో పోల్చితే నైరుతి రుతుపవనాల వర్షపాతం 30 నుంచి 80 శాతం లోటు కనిపిస్తుంది. సెప్టెంబరు5-6 తేదీల్లో బంగాళాఖాతంలో కొన్ని కదలికలు వచ్చే అవకాశముందని వాతావరణ శాస్త్రవేత్తలు భావిస్తున్నప్పటికీ ఈ లోటును పూడ్చే స్థాయిలో నైరుతి వర్షాలు ఉండే సూచనలు కానరావడం లేదు. 'ఎల్‌నినో సంవత్సరాల్లో 70 శాతం దాకా సెప్టెంబరులో వర్షపాతం లోటు కనీసం 10 శాతం ఉందని గుర్తుంచుకోవాలి', అని భూ శాస్త్రాల మంత్రిత్వ శాఖ మాజీ కార్యదర్శి , ప్రసిద్ధ రుతుపవన నిపుణుడు మాధవన్ రాజీవన్ తెలిపారు.

ఈ ఏడాది రుతుపవనాలు దాదాపు 8 శాతం లోటుతో ముగిసే అవకాశం ఉంది. ఇది గడచిన ఎనిమిదేళ్లలో అత్యంత దారుణంగా ఉండబోతున్నదని పేరు తెలపడానికి ఇష్టపడని వాతావరణ అధికారిని ఉటంకిస్తూ రాయిటర్స్ వార్తా సంస్థ ఇటీవల తెలియజేసింది. అయితే సెప్టెంబరు మొదటి వారం తరువాత అసలు సీజనల్ లోటు ఎంత అనేదానిపై స్పష్టత వస్తుందని రాజీవన్ చెప్పారు. సుదీర్ఘ పొడి వాతావరణం చాలా రాష్ట్రాల్లో ఖరీఫ్ పంటపై ఇప్పటికే ప్రభావం చూపనారంభించింది. ఖరీఫ్ పంటల విత్తనం ముగింపు దశకు చేరుకుంది. ఇప్పుడు అందరి దృష్టి రుతుపవనాలు ఎప్పుడు పుంజుకుంటాయన్నదానిపైనే ఉంది.

రాబోయే 10-15 రోజుల్లో వర్షాలు సరిగా పడకపోతే నీటి పారుదల సౌకర్యాలు అంతగా లేని ప్రాంతాల్లో దిగుబడి తగ్గుతుంది. నీటి పారుదల అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో సాగు వ్యయం పెరుగుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

ఇండోర్‌కు చెందిన భారతీయ సోయాబీన్ ప్రాసెసర్స్ అసోసియేషన్ నిర్వహించిన పంట ఆరోగ్య సర్వేలో ఆగస్టు వర్షపాతంలో అసాధారణమైన లోటు ఉన్నట్లు పేర్కొంది. ఇప్పటివరకు సోయా పంట ఉన్న తేమను ఉపయోగించుకుని ఎదుగుతూ వచ్చింది. ఇప్పుడు గనుక వెంటనే వర్షాలు పడకపోతే పంట దెబ్బతింటుంది. రాబోయే 45 రోజుల్లో రుతుపవనాలు ఏ మేరకు పుంజుకుంటాయనే దానిపై అంతా ఆధారపడి ఉంటుంది అని అసోసియేషన్ ఒక ప్రకటనలో పేర్కొంది.

సోపా విశ్లేషణ ప్రకారం సోయాబీన్‌ను ఎక్కువగా పండించే మూడు ప్రధాన రాష్ట్రాలైన మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్ పంట నష్టం ముప్పును ఎదుర్కొనబోతున్నాయి. రాజస్థాన్‌లో ప్రధాన ఖరీఫ్ పంటలైన వరి, సోయాబీన్, పత్తి , బజ్రా వంటి పంటలకు ఇప్పుడు వర్షాలు చాలా అవసరమని సరుకుల విశ్లేషణ సంస్థ ఇగ్రెయిన్ ఇండియా పేర్కొంది.

గుజరాత్‌లో సోయాబీన్, బజ్రా, వరి, వేరుశనగ వంటి ప్రధాన పంటలకు తక్షణమే నీరందించాల్సిన అవసరముంది. వచ్చే 10-15 రోజుల్లో సరిగ్గా వర్షాలు పడని పక్షంలో దిగుబడి పడిపోతుందని ఆ సంస్థ పేర్కొంది. అలాగే వర్షాలు సెప్టెంబరులో బలహీనంగాఉంటే, రాబోయే రోజుల్లో రబీ పంటకు కూడా ముప్పు తప్పకపోవచ్చని హెచ్చరించింది.

భారత దేశ ఆహార ధాన్యాల ఉత్పత్తిలో 40 శాతం రుతుపవనాల వర్షాల మీదే ఆధారపడి ఉంది. క్రిసిల్ మార్కెట్ ఇంటెలిజెన్స్ అండ్ అనలిటిక్స్ సంస్థ డైరక్టర్ (పరిశోధన) పుషాన్ శర్మ మాట్లాడుతూ, రుతుపవనాల లోటుతోపాటు రిజర్వాయర్ల లెవెల్స్ బాగా తక్కువగా ఉండడం, పంట దిగుబడిపై ప్రతికూల ప్రభావం చూపుతుందని అన్నారు. వర్షపాతం లోటు వల్ల చీడ పీడల బెడద పెరిగి, పువ్వు, కాయల దశలో తొలిచేసి పంట నాశనమయ్యే ప్రమాదం ఉందని తెలిపింది. కేర్ ఎడ్జ్ ఇండియా అనే మరో పరిశోధనా సంస్థ చేసిన విశ్లేషణ ప్రకారం మహారాష్ట్ర, జార్ఖండ్, కర్ణాటక, ఒడిశా, పశ్చిమ బెంగాల్, తమిళనాడు వంటి రాష్ట్రాలు అస్థిరమైన రుతుపవనాల వల్ల పంట నష్టం భారత దేశ జీవిఎ(స్థూల విలువ జోడింపు) లో దాదాపు మూడింట ఒక వంతు దాకా ఉంటుందని తెలిపింది.

'క్రిసిల్' పంటలవారీగా చేసిన విశ్లేషణలో తెల్ల దోమ వంటి చీడపీడులు రాజస్థాన్‌లో పత్తి పంటకు ఎక్కువగా సోకినట్లు తెలిపింది. తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఆలస్యంగా నాటడం వల్ల పంట దిగుబడి తగ్గుతుందని పేర్కొంది.

దక్షిణాది రాష్ట్రాల్లో రాబోయే 15-20 రోజుల్లో పొడి పరిస్థితులు ఇలాగే కొనసాగితే రైతులు పత్తి పంటను తొలగించి మొక్కజొన్న వైపు మళ్లాల్సి వుంటుందని, ముఖ్యంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఈ పరిస్థితి వస్తుందని శర్మ బిజినెస్ స్టాండర్డ్‌కు తెలిపారు.

హర్యానా సర్కారు తీరుపై సీఐటీయూ ఖండన

- సమ్మె చేస్తున్న ఆశా వర్కర్లు, ట్రేడ్ యూనియన్ నాయకులకు ప్రశంస

న్యూఢిల్లీ: హర్యానాలోని బీజేపీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సీఐటీయూ తీవ్రంగా ఖండించింది. సమ్మె చేస్తున్న ఆశా వర్కర్లు, ట్రేడ్ యూనియన్ నాయకులు ఎదుర్కొంటున్న అణచివేత, పోలీసుల క్రూరత్వంపై సీఐటీయూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. నిరంకుశ చర్యలను వెంటనే విరమించాలనీ, రాష్ట్ర ప్రభుత్వం కొనసాగుతున్న నిరవధిక సమ్మెను ఉభయ పక్ష చర్చల ద్వారా పరిష్కరించాలని డిమాండ్ చేసింది.

ఈనెల 8 నుంచి రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మెలో ఉన్న ఆశా వర్కర్లు హర్యానా ప్రభుత్వం నుంచి తీవ్ర అణచివేతను ఎదుర్కొన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వంతో నెలల తరబడి చర్చలు జరిపారు. అయితే అనేక ప్రయత్నాల అనంతరం చివరి ప్రయత్నంగా వారు సమ్మెకు దిగారు. దీనికి ప్రభుత్వం అనుమతివ్వలేదు. ఎలాంటి స్పందనా తెలియజేయలేదు.

ఆశా వర్కర్లు, ట్రేడ్ యూనియన్ నాయకులు రాష్ట్ర అసెంబ్లీ ముందు శాంతియుత ప్రదర్శన నిర్వహించడానికి ప్రయత్నించడంతో పరిస్థితి తీవ్రమైంది. అయితే దీనిపై రాష్ట్ర అధికారులు తీవ్రంగా స్పందించారు. ఆశా వర్కర్స్ యూనియన్, సీఐటీయూ హర్యానా రాష్ట్ర కమిటీ అధ్యక్షురాలు సురేఖ, సీఐటీయూ హర్యానా రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి జైభగవాన్, ఆశా వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సునీతతో సహా నాయకులు వేధింపులకు, అరెస్టులకు గురయ్యారు.నిర్బంధంలో ఉన్న నాయకులకు తాగునీరు, విశ్రాంతి గదులు వంటి కనీస సౌకర్యాలు లభించకుండా అడ్డుకున్నారు. భయం, బెదిరింపు వాతావరణాన్ని సృష్టించే ప్రయత్నంలో వందలాది మందిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ క్రూరమైన చర్యలు కొనసాగుతున్నప్పటికీ, ఆశా వర్కర్లు దృఢ నిశ్చయంతో తమ సమ్మెను కొనసాగించారు.

సీఐటీయూ హర్యానా బీజేపీ ప్రభుత్వాన్ని హెచ్చరించింది. తమ వైఖరిని పునరాలోచించుకోవాలని, కొనసాగుతున్న సమ్మెను పరిష్కరించడానికి వెంటనే జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేసింది. సమ్మె చేస్తున్న కార్మికులు, ట్రేడ్ యూనియన్ నాయకుల ఆందోళనలను పరిష్కరించడానికి ప్రజాస్వామ్య ద్వైపాక్షిక చర్చలు ప్రారంభించాలని తెలిపింది. సీఐటీయూ హర్యానాలోని ఆశా వర్కర్లకు సంఘీభావంగా నిలబడేందుకు కార్మికవర్గం, దాని అనుబంధ సంస్థల నుంచి మద్దతును కూడగట్టింది. ఈ సవాలు సమయంలో ఆశా కార్యకర్తలు ప్రదర్శించిన ధైర్యాన్ని, ఐక్యతను సీఐటీయూ ప్రశంసించింది.

మత వివక్షకు గురైన బాలుడి కుటుంబానికి సీపీఐ(ఎం) భరోసా

ఇద్దరు పిల్లల చదువుకయ్యే ఖర్చు భరిస్తాం

- తక్షణ సాయం కింద రూ.20 వేలు అందజేత
- ముజఫర్‌నగర్‌లో సీపీఐ(ఎం) బృందం పర్యటన
- కేరళలో ఉచిత విద్యను అందిస్తాం: కేరళ మంత్రి



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఉత్తరప్రదేశ్‌లోని ముజఫర్‌నగర్‌లో మతపరమైన విషంతో నిండిన ఉపాధ్యాయుడి సూచనల మేరకు తన సహవిద్యార్థులు కోపంతో కొట్టిన బాధిత విద్యార్థికి, ఆ కుటుంబానికి సీపీఐ(ఎం)భరోసా ఇచ్చింది. బాధిత కుటుంబంలో ఉన్న ఇద్దరు పిల్లల చదువుకయ్యే ఖర్చును సీపీఐ(ఎం) భరిస్తుందని తెలిపింది. తక్షణ సాయంగా రూ.20 వేలు అందజేసింది. బుధవారం సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యురాలు సుభాషిణి అలీ, సీపీఐ(ఎం) ఎంపీ జాన్ బ్రిట్టాస్‌ల పర్యటన తన కుమారుడి కష్టాల షాక్ నుంచి ఇంకా తేరుకోలేని ఇర్షాద్‌కు ఆత్మవిశ్వాసంతో పాటు ఓదార్పునిచ్చింది. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఇర్షాద్‌కు అండగా ఉంటానన్న సందేశాన్ని బ్రిట్టాస్ తెలియజేశారు. కావాలంటే కేరళలో ఉచిత విద్యను అందిస్తానని విద్యా మంత్రి వి శివన్‌కుట్టి వాగ్దానం గురించి కూడా బ్రిట్టాస్ తెలిపారు. ఒంటరితనం వేదనలో ఉన్న తమకు కేరళ మద్దతు ఇచ్చినందుకు ఇర్షాద్ కృతజ్ఞతలు తెలిపారు. కేరళ తరహాలో ఉత్తరప్రదేశ్‌లో కూడా మతసామరస్యం నెలకొనాలని ఆకాంక్షించారు. అన్నయ్యతో కలిసి పంజాబ్‌లో కూలీ పనికి వెళ్లాడని, తన చదువును తిరిగి కొనసాగించాలనే కోరిక బాలుడిలో ఉందని అన్నారు. అందుకే వచ్చి స్కూల్ లో చేరారని తెలిపారు. చెరకు సాగుతో కొద్దిపాటి ఆదాయం వస్తుందని అని ఇర్షాద్ అన్నారు. ఇద్దరి పిల్లల చదువుకు అయ్యే ఖర్చును సీపీఐ(ఎం) భరిస్తుందని సుభాషిణి అలీ తెలిపారు. ప్రాథమిక సాయంగా రూ.20 వేలు అందజేశారు.



బీజేపీకి ఓటేసిన కుటుంబం పట్లే మతతత్వ వివక్ష

ఎంపీ జాన్ బ్రిట్టాస్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేసిన ఓ కుటుంబం మతతత్వ వివక్షను అనుభవించిందని అన్నారు. మతోన్మాదం అన్ని హద్దులు దాటుతోందని, కేంద్రంలోనూ, యూపీలోనూ ప్రభుత్వాలు మతోన్మాదాన్ని పెంచుతున్నాయన్నారు. చిన్నారి కుటుంబం అత్యంత పేదరికంలో జీవిస్తోందని తెలిపారు. లౌకికవాద సందేశాన్ని బలంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆ కుటుంబానికి కేరళ మద్దతు తెలిపిందని, చదువుకు సాయం సహా ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి చెప్పిన మాటలు ఆ కుటుంబంలో ఆనందాన్ని నింపాయని అన్నారు. ఈ కుటుంబానికి సీపీఐ(ఎం) అండగా నిలుస్తుందని, కేరళ ఓనం కానుకను చిన్నారికి అందజేసినట్లు బ్రిట్టాస్ తెలిపారు.

జాన్ బ్రిట్టాస్

సహ విద్యార్థులు కొట్టిన విద్యార్థుల బుగ్గలను సుభాషిణి అలీ ప్రేమగా రుద్దడంతో ఆ ఏడేళ్ల బాలుడు హృదయపూర్వకంగా నవ్వాడు. ఆమెతో పాటు ఉన్న సీపీఐ(ఎం) ఎంపీ జాన్ బ్రిట్టాస్ కూడా ఆ విద్యార్థిని పట్టుకున్నారు. కేరళ ప్రేమ కానుకను బ్రిట్టాస్ అందజేసినప్పుడు, ఆ బహుమతి ఏమిటనే ఉత్సాహంతో బాలుడి ముఖం నిండిపోయింది. సుభాషిణి అలీ, జాన్ బ్రిట్టాస్ తమ తదుపరి చదువుకు ఎంత ఖర్చయినా సీపీఐ(ఎం) భరిస్తుందని హామీ ఇవ్వడంతో ఏడేళ్ల చిన్నారి ఆ బహుమతిని పట్టుకుని చిరునవ్వుతో ఊగారు. "ఎనిమిది కిలో మీటర్ల దూరంలో ఉన్న ఓ ప్రైవేట్ స్కూల్లో కొడుకు అడ్మిషన్ వస్తుంది. సమీపంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశం కల్పిస్తామని అధికారులు తెలిపారు. అది తిరస్కరించబడింది. యూపీలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదవడం పేరుకు మాత్రమే. అందుకే నా కొడుకుని కష్టపడి ప్రైవేట్ స్కూల్లో చదివిస్తున్నాను. ముగ్గురి పిల్లల్లో రెండోవాడు ఆర్థిక ఇబ్బందులతో చదువు ఆపేశాడు. ఆ పిల్లవాడికి పదహారేళ్లు, అన్నయ్యతో కలిసి పంజాబ్‌లో కూలీ పనికి వెళ్లాడు. తన చదువును తిరిగి కొనసాగించాలనే కోరిక ఆ పిల్లవాడిలో ఉంది" అని ఇర్షాద్ అన్నారు.

కుతుబ్‌పూర్ మతపరమైన వివక్ష

పదేండ్ల క్రితం ముజఫర్‌నగర్ జిల్లాలో చెలరేగిన మతకల్లోలాలు తాకని కొన్ని ప్రాంతాల్లో కుతుబ్‌పూర్ ఒకటి. గ్రామంలో చాలా వరకు హిందూ-ముస్లిం చిన్న రైతులు చెరకు సాగుతో జీవనోపాధి పొందుతున్నారు. కుతుబ్‌పూర్ చిన్న చిన్న మట్టి రోడ్ల సరిహద్దులో ప్లాస్టిక్, పెయింట్ చేయని చిన్న ఇటుకలతో ఇళ్లు నిండి ఉన్నాయి. ఇర్షాద్ పెద్ద కుటుంబం. నలుగురు సోదరులు, వారి భార్యలు, పిల్లలతో దాదాపు ఇరవై మంది ఉన్నారు. అందరూ రెండు చిన్న ఇళ్లలో నివసిస్తున్నారు. ఒకప్పుడు మత సామరస్యానికి నమూనాగా ఉన్న కుతుబ్‌పూర్ ఇటీవల యూపీలో మతపరమైన వివక్ష తీవ్రతను బయటపెట్టిన వీడియో క్లిప్‌తో వార్తల్లో నిలిచింది. నేహా పబ్లిక్ స్కూల్ అనే ప్రైవేట్ స్కూల్లో రెండో తరగతి చదువుతున్న ఏడేళ్ల బాలుడిని ఉపాధ్యాయుడి సూచన మేరకు సహ విద్యార్థులు కొట్టిన దృశ్యం సమాజం మనస్సాక్షిని కలిచివేసింది. ఇర్షాద్ ముగ్గురు కొడుకుల్లో చిన్నవాడికి చేదు అనుభవం ఎదురైంది.

పోలీసుల చర్యపై నమ్మకం లేదు

సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యురాలు సుభాషిణి అలీ, రాజ్యసభ సభ్యుడు జాన్ బ్రిట్టాస్‌తో కూడిన సీపీఐ(ఎం) ప్రతినిధి బృందం కుతుబ్‌పూర్‌లోని ఇర్షాద్‌కు చెందిన చిన్న ఇంటికి చేరుకున్నప్పుడు, ఆ కుటుంబంలోని చిన్నారి కష్టాలను చూశారు. చిన్నారి నిద్రలేని రాత్రులు భయంతో గడిపిన విషయాన్ని తల్లిదండ్రులు చెప్పుకొచ్చారు. "మీరట్‌లో డాక్టర్‌ని కలవాల్సి వచ్చింది. ఆయనలో ఇంకా పాత ఉత్సాహం లేదు. హోంవర్క్ చేయనందుకు శిక్ష అనుభవించానని టీచర్ త్రిప్తా త్యాగి చెప్పారు. టీచర్లు పిల్లలను శిక్షించడంలో తప్పులేదు. కానీ ఇతర పిల్లల చేత కొట్టడం శిక్ష కాదు. ఇదొక వక్రబుద్ధి. మతాలకు అతీతంగా అందరూ సామరస్యంగా జీవించే గ్రామం కుతుబ్‌పూర్. అందుకే మతం పేరుతో దాడులు జరగడం దిగ్భ్రాంతి కలిగించింది. గత లోక్‌సభ ఎన్నికల్లో బిజెపికి ఓటు వేశారు. కానీ బిజెపి మత రాజకీయాలు ఎంత ప్రమాదకరమో ఇప్పుడు మనం అనుభవిస్తున్నాం. ఇక తప్పదు.

ఘటన జరిగిన తరువాత పలుమార్లు ఉపాధ్యాయుడిని కలిసేందుకు ప్రయత్నించాడు. కాని కలవలేకపోయాడు. ఏదో పని నిమిత్తం పాఠశాలకు వెళ్లిన బంధువు బాలుడిని వేధించడం చూశాడు. ఆయన వీడియో తీసి బయటకు వచ్చాడు. దెబ్బలు తిన్న పిల్లలు, తల్లిదండ్రులు సర్దిచెప్పి ప్రేమను పంచేందుకు వచ్చారు. అందరూ ఒకరికొకరు తెలుసు. అయినా పొరుగింటి టీచర్ మనసు మార్చుకోలేదు. పోలీసుల చర్యపై నమ్మకం లేదు. తన కొడుకు భవిష్యత్తు గురించి మాత్రమే చింతిస్తున్నాడు. ఆయన ఆత్మవిశ్వాసంతో నేర్చుకుని అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. సీపీఐ(ఎం) సహకారం ఎంతో ఊరటనిచ్చిందని తల్లిదండ్రులు ప్రతినిధి బందానికి తెలిపారు.

సీపీఐ(ఎం) అన్ని వేళలా అండ: సుభాషిణి అలీ

సుభాషిణి అలీ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సూచనల మేరకు సహవిద్యార్థులు ముఖంపై కొట్టిన ఏడేళ్ల బాలుడి కుటుంబానికి సీపీఐ(ఎం) ఎల్లవేళలా అండగా నిలుస్తుందన్నారు. ఏడేళ్ల సోదరుడి చదువు ఖర్చులను కూడా సీపీఐ(ఎం) భరిస్తుందన్నారు. ప్రథమ చికిత్స అందించారని, తదుపరి డిమాండ్లను తెలుసుకుని సహాయం అందించాలని స్థానిక సీపీఐ(ఎం) నాయకత్వానికి సూచించినట్లు తెలిపారు. తప్పు చేసిన ఉపాధ్యాయుడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ప్రస్తుతం తీసుకున్న కేసులు బలంగా లేవని అన్నారు. ఉపాధ్యాయుడిని కాపాడేందుకు బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తే ప్రతిఘటిస్తామని సుభాషిణి అలీ అన్నారు.

గుర్తింపు, ప్రయోజనాలు నిల్ గంటల తరబడి విధులు

- బెంగాల్‌లో గిగ్ కార్మికుల వెతలు- ఉద్యమ బలోపేతంపై చర్చలు

కోల్‌కతా : ఎలాంటి ప్రయోజనాలు లేకుండా గంటల తరబడి పని చేయాల్సి వస్తోందని, పైగా గుర్తింపు కూడా వుండడం లేదని గిగ్, అసంఘటిత రంగ కార్మికులు వాపోతున్నారు. తమ డిమాండ్ల సాధన కోసం చేపట్టాల్సిన కార్యచరణపై, పశ్చిమ బెంగాల్‌లో తమ ఉద్యమాన్ని బలోపేతం చేసుకోవడానికి గల మార్గాలపై చర్చించేందుకు ఇక్కడ కృష్ణపాద మెమోరియల్ హాల్‌లో వందలాదిమంది కార్మికులు సమావేశమయ్యారు. భారత నిర్మాణ కార్మికుల సమాఖ్య (సిడబ్ల్యుఎఫ్‌ఐ) నేత దేవాంజన్ చక్రవర్తి ఈ సదస్సుకు అధ్యక్షత వహించగా, అఖిల భారత గిగ్ వర్కర్స్ యూనియన్ కోల్‌కతా జిల్లా కార్యదర్శి సాగ్నిక్ సేన్‌గుప్తా సదస్సుకు ప్రతిపాదనలు సమర్పించారు. సిఐటియు కోల్‌కతా జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి దేవాశిష్ రాయ్, అఖిల భారత గిగ్ వర్కర్స్ యూనేఇయన్ నేత సురాజిత్ ఘోష్‌లతో సహా పలువురు వక్తలు ఈ సదస్సులో ప్రసంగించారు.

సంఘటిత రంగంలో పనిచేసే వారిలా ఈ రంగంలో పనిచేసేవారికి ఎలాంటి నియమాక పత్రాలు వుండవు, పైగా ఇఎస్‌ఐ, పెన్షన్ వంటి సదుపాయాలు వుండవు, రోజులో సుదీర్ఘకాలం పనిచేసినా తమ కనీస అవసరాలు తీరేలా సంపాదన వుండడం లేదని వారు వాపోతున్నారు. సిఐటియు అనుబంధ సంస్థ అయిన గిగ్ అండ్ ఇన్‌ఫార్మల్ సెక్టార్ వర్కర్స్ యూనియన్ సభ్యుడైన బెరా మాట్లాడుతూ సమాజంలో నిలదొక్కుకునేందుకు పోరాడుతున్నామని చెప్పారు. పశ్చిమ బెంగాల్‌లో ఎలాంటి అవకాశాలు వుండడం లేదని అన్నారు. సైట్ సూపర్‌వైజర్‌గా నెలకు కేవలం రూ.12వేలతో సంసారాన్ని పోషించడం కష్టంగా వుందన్నారు.

ఇక స్విగ్గీలో డెలివరీ బాయ్‌గా పనిచేసే ప్రశాంత్ ఘోష్ మాట్లాడుతూ 8గంటల్లో 14 డెలివరీల వరకు ఇవ్వాల్సి వుంటుందని, కానీ వాస్తవానికి వాటికే 12 నుండి 14 గంటలు పడుతుందని, ఇంత చేసి సంపాదించేంది కేవలం రూ.550 అని అన్నారు. డెలివరీ బాయ్ బదులుగా వీరిని డెలివరీ పార్టనర్స్‌గా గుర్తించాలని కోరుతున్నారు.

ప్రమాద బీమా వుండదని, ఏదైనా జరిగినా కంపెనీ పట్టించుకోదని అన్నారు. పోలీసుల వేధింపులు కూడా తప్పవని అన్నారు. యాప్ ప్రాతిపదిక గల డెలివరీ పార్టనర్స్‌గానే కంపెనీలు వీరిని చూస్తున్నాయని సిఐటియు నేత దేవాశిష్ రాయ్ అన్నారు. ఈ రంగానికి సంబంధించి రాజస్థాన్ ప్రభుత్వం కొన్ని సానుకూల చర్యలు తీసుకుంది కానీ బెంగాల్ ప్రభుత్వంతో సహా మరే ఇతర రాష్ట్రాలు చర్యలు తీసుకోలేదని విమర్శించారు. యాప్ ప్రాతిపదికన పనిచేసే వారందరికీ సంబంధించి ఒక బిల్లును తీసుకురావాలనుకుంటున్నట్లు ఇటీవల బెంగాల్ ప్రభుత్వం ప్రకటించిందని చెప్పారు.

అయితే మొత్తంగా కార్మికుల దోపిడీని పరిష్కరించేందుకు ఏ ప్రభుత్వమూ చర్యలు తీసుకోవడం లేదని రాయ్ విమర్శించారు. ఈ రంగాల్లో పనిచేస్తున్న వివిధ విభాగాలకు చెందిన కార్మికులందరినీ కలుపుకుని మరింత విస్తృతమైన ఉద్యమాన్ని ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

అధీర్ రంజన్ చౌదరిపై సస్పెన్షన్ రద్దు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

లోక్‌సభ కాంగ్రెస్ పక్ష నేత అధీర్ రంజన్ చౌదరి సస్పెన్షన్ రద్దైంది. ఈ మేరకు బుధవారం పార్లమెంటరీ ప్రివిలేజ్ కమిటీ నిర్ణయం తీసుకుంది. పార్లమెంటరీ కమిటీ ముందు ఎంపీ అధీర్ రంజన్ చౌదరి హాజరయ్యారు. ఎవరినీ బాధపెట్టాలనే ఉద్దేశం తనకు లేదని చెప్పారు. దీంతో బీజేపీ సభ్యుడు సునీల్ కుమార్ సింగ్ అధ్యక్షతన పార్లమెంట్ కమిటీ సస్పెన్షన్‌ను ఎత్తివేస్తూ తన రిపోర్టును లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాకు సమర్పించింది. ఇటీవల జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో మణిపూర్ అంశంపై చర్చకు ప్రతిపక్షాలు కేంద్రాన్ని పట్టుబట్టాయి. ఈ క్రమంలో కేంద్రంపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాయి. ఈ సందర్భంలో ఎంపీ అధీర్ రంజన్ చౌదరి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్ర మోడీని ధృతరాష్ట్రునితో పోల్చుతూ మాట్లాడారు.



రాజకీయ చొరవ, చర్చలతోనే మణిపూర్ పునర్నిర్మాణం

రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకి సీపీఐ బృందం వినతి



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

"మణిపూర్ పరిస్థితిని సానుభూతితో చూస్తారని, మణిపూర్ రాష్ట్రంలో శాంతి, సామరస్యాన్ని నెలకొల్పేందుకు మీ ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకుంటుందని సీపీఐ ఆశిస్తోంది. మణిపూర్ ప్రజలు సమాజంలోని విభజనల బాధితులు, ఒక రాజకీయ చొరవ, చర్చలు మణిపూర్‌ను పునర్నిర్మించడానికి, ప్రజలకు అవసరమైన విశ్వాసాన్ని ఇస్తుంది" అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు సీపీఐ బృందం విజ్ఞప్తి చేసింది. ఆగస్టు 21 నుంచి 24 వరకు నాలుగు రోజుల పాటు మణిపూర్‌లో సీపీఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా నేతృత్వంలో బృందం పర్యటించింది. ఈ సందర్భంగా ఆ రాష్ట్ర గవర్నర్‌తో భేటీ అయ్యారు. కుకీ, మైయితీ బాధితుల సహాయ శిబిరాలను సందర్శించారు. అలాగే వివిధ రాజకీయ పార్టీల నేతలు, వివిధ వర్గాల నేతలతో భేటీ అయ్యారు.

రాష్ట్రపతి ద్రౌపది ముర్మును సీపీఐ ప్రధాన కార్యదర్శి డి.రాజాతో పాటు జాతీయ కౌన్సిల్ కార్యదర్శులు బినోయ్ విశ్వం (ఎంపీ), కె. నారాయణ, రామకృష్ణ పాండాలతో కూడిన సీపీఐ ప్రతినిధి బృందం కలిసి వినతి పత్రం సమర్పించారు. హింసాకాండతో అట్టుడుకుతున్న మణిపూర్ రాష్ట్రంలోని ప్రస్తుత పరిస్థితులపై వివరించారు. కుకీలు, నాగాలు, మైయిలి ఏ వర్గం వారు వారి ప్రాంతాల్లోనే ఉండాల్సిన పరిస్థితి ఉందని పేర్కొన్నారు. ఇంఫాల్ లో గుర్తుపట్టలేని శవాలు 250 నుంచి 300 ఉన్నాయని అన్నారు.

సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ మాట్లాడుతూ మణిపూర్‌లో పరిస్థితులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే కారణమని, మణిపూర్ ముఖ్యమంత్రిని తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రధాని మణిపూర్‌లో పర్యటించాలని, ఉద్దేశపూర్వకంగా మణిపూర్ లో పరిస్థితులు మోడీ, అమిత్ షా రెచ్చగొడుతున్నారని విమర్శించారు. అటవీ సంరక్షణ బిల్లుపై సంతకం పెట్టవద్దని ద్రౌపది ముర్మును కోరామన్నారు.

చంద్రయాన్ దిగిన ప్రాంతానికి శివశక్తి అని పేరు పెట్టారని, ఒక మతానికి సంబంధించిన పేరు ఎలా పెడతారని ప్రశ్నించారు. 2014కి ముందు గ్యాస్ ధర ఎంత ఉందో అంతకు తీసుకురావాలని డిమాండ్ చేశారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు 2014 నాటి ధరలకు తీసుకు వస్తే ప్రజల పట్ల కేంద్రానికి చిత్తశుద్ధి ఉన్నట్లని అన్నారు. ఎన్నికల కోసం ఇప్పుడు రూ.200 ధర తగ్గించారని, దేశంలో మోడీ గ్రాఫ్ పడిపోతుందని పేర్కొన్నారు. మోడీకి వ్యతిరేకంగా ఉన్నవారిపై దర్యాప్తు సంస్థలతో దాడులు చేస్తున్నారని, అనుకూలంగా ఉన్నవారిని అందలం ఎక్కిస్తున్నారని ఎద్దేవా చేశారు.

బీజేపీకి వైసీపీ అనుకూలంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ఏపిలో సీపీఐ(ఎం), సీపీఐ , టీడీపీ, జనసేన కలిసి పోటీ చేస్తే మంచిదని, బీజేపీ, వైసీపీ డబుల్ ఇంజన్ సర్కార్ విఫలం చెందుతుందన్నారు. జగన్ ఢిల్లీ వచ్చి లిక్కర్ కేసులో అరెస్ట్ అయిన శరత్ చంద్రారెడ్డి అప్రూవర్ మారేందుకు ప్లాన్ చేశారన్నారు. శరత్ చంద్రారెడ్డి అప్రూవర్‌గా మారితే కవిత అరెస్ట్ కావాలన్నారు. అదే సమయం కేసీఆర్ ఢిల్లీ వచ్చారని, మాట్లాడుకున్నారని విమర్శించారు. లిక్కర్ కేసులో కవిత ఇరుక్కోకుండా ఉండటానికి కేంద్రంలో బీజేపీకి మద్దతు ఇవ్వడానికి కేసీఆర్ ఒప్పుకున్నారని దుయ్యబట్టారు. అవినాష్ రెడ్డి, కవిత జైలుకు వెళ్లకుండా ఉండటానికి బీజేపీ, వైసీపీ, బీఆర్ఎస్ మధ్య ఒప్పందాలు జరిగాయన్నారు. కొండపైన లిక్కర్ నిషేధముందని, కానీ లిక్కర్ అమ్మేవాడిని టీటీడీ బోర్డు సభ్యుడిగా పెట్టారని ఎద్దేవా చేశారు. రెండు రాష్ట్రాల్లో బీజేపీకి స్థానాలు లేకపోయినా, తెలుగు రాష్ట్రాల హామీలు నెరవేరకపోయినా రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్రంలో బీజేపీకి మద్దతు ఇస్తున్నారని దుయ్యబట్టారు.

బీజేపీ వల్ల రెండు రాష్ట్రాల ప్రజలకు నష్టం జరుగుతుందని అన్నారు. బీజేపీతో ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించే వారికి బుద్ధి చెప్పాలని ప్రజలను కోరుతున్నామన్నారు. బీజేపీతో ఉండే వారికి వ్యతిరేకంగా పోరాడేందుకు సిద్ధమవుతు న్నామన్నారు. ప్రధాని, కేంద్ర మంత్రులతో రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఏకాంతంగా భేటీ అవుతారని, కేంద్ర పెద్దలతో భేటీ వెనుక హిడెన్ అజెండా ఉందని విమర్శించారు. మోడీ రాష్ట్రానికి వస్తే కేసీఆర్ కనీసం రిసీవ్ చేసుకొని, గవర్నర్‌ను వ్యతిరేకించిన కేసీఆర్ ఇప్పుడు గవర్నర్ ముందు మోకరిల్లుతున్నారని విమర్శించారు.

మునుగోడులో బీజేపీకి వ్యతిరేకంగా బీఆర్ఎస్‌కి సీపీఐ మద్దతు ఇవ్వడం తప్పు అనుకోవడం లేదన్నారు. తెలంగాణలో కాంగ్రెస్, సీపీఐ(ఎం), సీపీఐ కలిసి పోటీ చేస్తే బీఆర్ఎస్‌కు డిపాజిట్లు కూడా రావన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ మాతో వెళ్తుందో లేదో మాకు తెలీదని, చర్చలు జరుగుతున్నాయని అన్నారు. రాజకీయ అవగాహనతో సీట్ల పంపకాలు ఉండాలి తప్ప, ఓట్ల సంఖ్యాబలం ఆధారంగా ఉండకూడదన్నారు. పొత్తుల్లో పరస్పర సహకారం ఉండాలని, బీజేపీకి టీడీపీ ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించకూడదన్నారు.

మహిళలకు కర్నాటక సర్కారు రక్షాబంధన్ కానుక



బెంగళూరు: రక్షా బంధన్ సందర్భంగా కర్నాటక ప్రభుత్వం మహిళలకు భారీ కానుక అందించింది. కర్నాటకలోని అక్కాచెల్లెళ్లకు సిద్ధరామయ్య ప్రభుత్వం రక్షాబంధన్ కానుక ఇచ్చింది. కర్నాటకలోని మైసూర్‌లో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ఎంపీ రాహుల్‌గాంధీ గృహ లక్ష్మి యోజన పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం ద్వారా కోటి మందికి పైగా మహిళలకు నెలవారీ రూ.2000 భతిని అందజేస్తామని నేతలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ గృహలక్ష్మి యోజన కార్యక్రమంలో ప్రసంగించారు. ఎన్నికల ముందు ఐదు వాగ్దానాలు చేశామని రాహుల్ గాంధీ అన్నారు. కాంగ్రెస్ ఏదైనా చెబితే అది చేసి చూపిస్తుందన్నారు. గృహలక్ష్మి, శక్తి యోజన, గృహజ్యోతి, అన్న భాగ్య, యువ నిధి యోజనలను కాంగ్రెస్ ప్రారంభించిందన్నారు. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. "ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ కర్నాటకకు ఐదు వాగ్దానాలు చేసింది. కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీ నేతలు ఏదైనా చెబితే అది చేస్తారని మేం చెప్పాం. ఈరోజు మనం ట్యాబ్‌లో క్లిక్ చేయగానే కోట్లాది మంది మహిళల బ్యాంకు ఖాతాల్లో నేరుగా రూ.2000 జమ అయింది." అని రాహుల్ పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ఇంకా మాట్లాడుతూ, 'ఎన్నికల తర్వాత కర్నాటకలో మహిళలు బస్సుల్లో ప్రయాణించడానికి ఏమీ చెల్లించాల్సిన అవసరం లేదు. ఈ పథకానికి 'శక్తి' అని పేరు పెట్టి దానిని పూర్తి చేశాం." అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఐదు పథకాలు చూడండి అని రాహుల్ అన్నారు. ఒక్కటి తప్ప మిగతావన్నీ మహిళల కోసం, మిగిలిన నాలుగు పథకాలు మహిళల కోసం రూపొందించబడ్డాయన్నారు. దీని వెనుక లోతైన ఆలోచన ఉందన్నారు. తాను భారత్ జోడో యాత్రలో వేలాది మంది మహిళలను కలిశానని రాహుల్ పేర్కొన్నారు. కర్నాటకలో దాదాపు 600 కిలోమీటర్లు నడిచానన్న రాహుల్ గాంధీ.. తనకు ఓ విషయం స్పష్టంగా అర్థమైందన్నారు. ద్రవ్యోల్బణాన్ని భరించలేకపోతున్నామని వేలాది మంది మహిళలు తనతో చెప్పారని.. కర్నాటక మహిళలే ఈ రాష్ట్రానికి పునాది అని తనకు అర్థమైందన్నారు. 1.1 కోట్ల మంది మహిళలకు నెలవారీ రూ.2,000 సహాయం అందించేందుకు కర్నాటక ప్రభుత్వం 'గృహలక్ష్మి' పథకాన్ని ప్రారంభించింది. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ గృహలక్ష్మి యోజన లబ్దిదారుల బ్యాంకు ఖాతాలకు డీబీటీ ద్వారా మొత్తాన్ని బదిలీ చేశారు. అదే సమయంలో, ఈ పథకాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సమక్షంలో ప్రారంభించారు.

ఫుడ్ ఫ్యాక్టరీలో విషవాయువు లీక్..

- మధ్యప్రదేశ్‌లో ప్రమాదం...ఐదుగురు కార్మికుల మృతి

భోపాల్: మధ్యప్రదేశ్‌లోని మొరేనా జిల్లాలో ఓ ఫ్యాక్టరీలో విషవాయువు లీకై ఐదుగురు కార్మికులు మృతి చెందారు. సాక్షి ఫుడ్ ప్రొడక్ట్స్‌కు చెందిన ఫ్యాక్టరీలో ఈ ప్రమాదం చోటు చేసుకున్నది. ఈ ప్రమాదం జరిగిన సమయంలో పెద్ద ఎత్తున కూలీలు కర్మాగారంలో పని చేస్తున్నారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ఫ్యాక్టరీని ఖాళీ చేయించారు. మృతదేహాలను ఆస్పత్రికి తరలించారు. ఆ ఫ్యాక్టరీ మొరేనా జిల్లాలోని జరేరువా ప్రాంతంలో ఉన్నది. అయితే, ఫ్యాక్టరీలోని ట్యాంకును శుభ్రం చేసేందుకు ఇద్దరు కూలీలు మొదట అందులోకి దిగారని తోటి కార్మికులు తెలిపారు. శుభ్రం చేస్తున్న సమయంలో విషవాయువు లీకై ముగ్గురు కార్మికులు అస్వస్థతకు గురయ్యారు. అక్కడే ఉన్న మరో ఇద్దరు కార్మికులు వారిని కాపాడేందుకు ట్యాంకులోకి దిగారు. వారు సైతం విషవాయును పీల్చడంతో చనిపోయారు. మృతుల్లో ముగ్గురు సోదరులు ఉన్నారు. ఈ ఫ్యాక్టరీలో చెర్రీలను తయారు చేస్తున్నట్టు అధికారులు తెలిపారు.

యూపీ పాఠశాలలో లైంగిక వేధింపులు

ఘాజియాబాద్ : బీజేపీ పాలనలోని ఉత్తరప్రదేశ్‌లో మరో దారుణం వెలుగుచూసింది. ఘాజియాబాద్‌లోని ఒక పాఠశాలలో ప్రిన్సిపాలే విద్యార్థినులపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్నాడని విద్యార్థులు ఫిర్యాదు చేశారు. దీంతో వేధింపులకు పాల్పడుతున్న ప్రిన్సిపల్ పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు లేఖ రాశారు. వివరాల్లోకి వెళ్తే.. ఘాజియాబాద్‌లోని ఓ పాఠశాల ప్రిన్సిపల్ గత కొన్నిరోజులుగా విద్యార్థినులను తన క్యాబిన్‌లోకి పిలిచి అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడు. ప్రిన్సిపల్ ఆగడాలు మరింత మితిమీరడంతో తల్లిదండ్రులకు చెప్పారు. విషయం తెలుసుకున్న విద్యార్థినుల కుటుంబ సభ్యులు పాఠశాల ఎదుట ఆందోళనలు చేశారు. అనంతరం ప్రిన్సిపల్‌తో వాగ్వాదానికి దిగి అతడిపై దాడి చేశారు. అ. పోలీసులు ఇద్దరిపైనా కేసులు నమోదు చేసుకుని ప్రిన్సిపల్ ను అరెస్టు చేశారు. పోలీసులు తమను బెదిరించి నాలుగు గంటలపాటు పోలీసు స్టేషన్‌లోనే కూర్చోపెట్టారని విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు ఆరోపిస్తూ.. యోగి ఆదిత్యనాథ్‌కు విద్యార్థినులు రక్తంతో లేఖ రాశారు. లేఖలో 'ప్రిన్సిపల్ వేధింపులకు గురైన మేమంతా మీతో వ్యక్తిగతంగా మాట్లాడాలనుకుంటున్నాం. మిమ్మల్ని కలవడానికి మాకు అనుమతి ఇవ్వండి. న్యాయం చేయండి. మేమంతా మీ కుమార్తెలమే. ప్రిన్సిపల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం ' అంటూ రక్తంతో లేఖ రాశారు.

ఎలక్ట్రిక్ హార్డ్‌వేర్ షాప్‌లో అగ్నిప్రమాదం

- పూణేలో ప్రమాదం..నలుగురు మృతి

పూణే: మహారాష్ట్రలోని పూణే జిల్లాలో ఎలక్ట్రిక్ హార్డ్‌వేర్ షాపులో బుధవారం ఉదయం అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో నలుగురు మృతి చెందినట్టు అగ్నిమాపక అధికారులు వెల్లడించారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. పూణే జిల్లాలోని పింప్రి చించ్వాడ్‌లోని పూర్ణానగర్ ప్రాంతంలోని ఎలక్ట్రిక్ హార్డ్‌వేర్ షాప్‌లో బుధవారం ఉదయం తెల్లవారుజామున ఐదుగంటల సమయంలో మంటలు చెలరేగాయి. అయితే షాపులో అగ్నిప్రమాదం జరగడానికి గల కారణాలు తెలియలేదని అధికారులు పేర్కొన్నారు.

ఏనుగు దాడిలో దంపతులు మృతి

- చిత్తులో రెచ్చిపోయిన గజరాజు

చిత్తూరు : చిత్తూరు జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. గుడిపాల మండలంలో ఓ ఏనుగు బీభత్సం సృష్టించింది. ఈ ఏనుగు దాడిలో భార్యాభర్తలు మృతిచెందారు. మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. మృతులు 190 రామాపురం దళితవాడకు చెందిన వెంకటేష్, సెల్విగా గుర్తించారు. అలాగే బస్వా పల్లికి చెందిన కార్తీక్‌కు కూడా తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడ్ని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అంతేకాకుండా ఓ ఆవు దూడ కూడా మృతిచెందింది. ఈ ఘటనతో సమీప గ్రామస్తులు భయాందోళనతో వణికిపోతున్నారు. మరోవైపు స్థానికులు పోలీసులకు, ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అధికారులు సంఘటనాస్థలిని పరిశీలిస్తున్నారు. దంపతుల మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

ఎన్నికలప్పుడే ధరలు తగ్గుతాయ్

- పశ్చిమబెంగాల్ సీఎం మమతాబెనర్జీ

కొల్‌కతా: కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధరను రూ.200 తగ్గించడంపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ స్పందించారు. దేశంలో ఎన్నికలప్పుడు మాత్రమే ధరలు తగ్గుతాయని ఫైరయ్యారు. ఎల్లకాలం ధరలను పెంచుకుంటూ పోయి ఎన్నికలప్పుడు మాత్రమే ధరలు తగ్గించడం బీజేపీ సర్కారు విధానమని ఆమె ఎద్దేవా చేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చినప్పుడు గ్యాస్ ధర ఎంత ఉన్నది..?ఇప్పుడు ఎంతపైకి చేరిందో ప్రజలు గుర్తించాలన్నారు. ముంబయిలోని బాలీవుడ్ సూపర్‌స్టార్ అమితాబ్ బచ్చన్ ఇంటికి వెళ్లి రాఖీ కట్టిన అనంతరం బయటికి వచ్చిన మమతాబెనర్జీని.. మీడియా ప్రతినిధులు గ్యాస్ ధర తగ్గింపుపై ప్రశ్నించగా ఆమె పైవిధంగా స్పందించారు.



మోటారు సైకిళ్లను వెంటనే అందజేయాలి

భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వమిచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

- బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు ప్రకటించిన మోటార్ సైకిళ్లను వెంటనే ఇవ్వాలని, పెండింగ్ క్లెయిమ్స్‌కు వెంటనే పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తూ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో సిద్దిపేట కలెక్టరేట్ ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. అనంతరం అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి రవి కుమార్ మాట్లాడుతూ.. 2022 అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భవన నిర్మాణ కార్మికులకు మోటార్ సైకిళ్లు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించి ఏడాది దాటినా వాటికి సంబంధించిన రూల్స్ రూపొందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోటార్ సైకిల్ వస్తుందని ఆశించిన కార్మికులకు నిరాశే మిగిలిందన్నారు. వెంటనే విధి విధానాలు రూపొందించి వెల్ఫేర్ బోర్డులో కార్డు ఉన్న కార్మికులందరికీ మోటార్ సైకిల్స్, మహిళా కార్మికులకు స్కూటీలు అందించాలని కోరారు. ప్రమాద మరణాలు, సహజ మరణాలు, పెండ్లి కానుక, ప్రసూతి సహాయం తదితర అనేక పరిహారాలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటికి నిధులు అందించి కార్మికులను ఆదుకోవాలన్నారు. ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన వేలిముద్ర సిస్టంలో కార్మికుల వేలిముద్రలు పడటం లేదని, దాంతో మీ సేవ, ఆఫీసుల చుట్టూ వారికి తిప్పుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పద్ధతిని మార్పు చేసి, ఐరిస్ పద్ధతిని పెట్టి కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అందించాలని కోరుతున్నామన్నారు. రూ.1.30 లక్షల సహజ మరణ నష్టపరిహారాన్ని రూ.5 లక్షలకు పెంచాలని, ప్రమాదశాత్తు చనిపోయిన వారికి రూ.10 లక్షలకు పెంచాలని, ఇల్లు లేని కార్మికులకి గృహలక్ష్మి కింద ప్రభుత్వం ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు రాజు, జిల్లా సహాయ కార్యదర్శి పోతిరెడ్డి రాజు, కమిటీ సభ్యులు బాలయ్య, యాదయ్య, అంతయ్య, మహేందర్, శ్రీనివాస్, సత్యం, బాబు, నర్సివ్వ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఖాళీ పోస్టులన్నీ భర్తీ చేయండి

- సీఎం కేసీఆర్‌కు ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి బహిరంగ లేఖ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. అసెంబ్లీ ప్రకటించిన ప్రకారం 13,500 పోస్టుల డీఎస్సీ నోటిఫికేషన్ పునరుద్ధరించాలని కోరారు. ఈమేరకు బుధవారం సీఎం కేసీఆర్‌కు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి బహిరంగ లేఖ రాశారు. రాష్ట్రంలో వేలాది టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఓ వైపు రిటైర్డ్ అవుతున్న వారి సంఖ్య పెరుగుతున్నా.. వారి స్థానాల్లో కొత్త వారిని తీసుకోవాలన్న సోయి ప్రభుత్వానికి లేకుండా పోయిందని పేర్కొన్నారు. ఖాళీగా ఉన్న టీచర్ పోస్టుల కోసం సంవత్సరాలుగా అభ్యర్థులు ఎదురు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారిలో కొందరి వయో పరిమితి కూడా దాటిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. అమరవీరుల త్యాగ ఫలితం ఇదేనా? సకల జనులు కొట్లాడి సాధించుకున్న తెలంగాణ ఇందుకేనా? అని ప్రశ్నించారు. 2020 డిసెంబర్‌లో అసెంబ్లీ సాక్షిగా టీచర్ పోస్టుల భర్తీపై ప్రకటన చేసిన విషయాన్ని గుర్తు చేశారు.

ఎంతో ఆర్భాటంగా 13500 పోస్టులు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారనీ, ఐదువేల పోస్టుల భర్తీకి మాత్రమే నోటిఫికేషన్ విడుదల చేశారని తెలిపారు. రాష్ట్రంలో గత ఐదేండ్లుగా ఉపాధ్యాయ పోస్టుల భర్తీ జరగనే లేదని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలోని కాంగ్రెస్ పాలనలో ఆరు నెలలకోసారి టెట్, రెండేండ్లకోసారి డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసేవారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలనలో అభ్యర్థులు నోటిఫికేషన్ల కోసం ఏండ్లకు ఏండ్లు ఎదురుచూడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కండ్లు తెరిచి నిరుద్యోగుల బాధలను గుర్తించాలని కోరారు. డీఎస్సీ నోటిఫికేషన్‌ను వారం రోజుల్లో పునరుద్ధరించకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో లక్షల మంది నిరుద్యోగులతో ప్రగతి భవన్ ముట్టడిస్తామని హెచ్చరించారు.

ఆరో అంతస్తు పై నుంచి దూకి రైతుల నిరసన

మహారాష్ట్ర సచివాలయంలో ఆందోళన

ముంబయి : ఆనకట్ట నిర్మాణంలో కోల్పోయిన భూములకు పరిహారాన్ని పెంచాలని కోరుతూ మహారాష్ట్ర రైతులు వినూత్న నిరసనకు దిగారు. ముంబయిలోని ఆ రాష్ట్ర సచివాలయం(మంత్రాలయం) ఆరో అంతస్తు నుంచి కిందకు దూకారు. ఈ సందర్భంగా తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. నాటకీయ పరిణామాల మధ్య రైతులను పోలీసులు అరెస్టు చేశారు. అమరావతి జిల్లా మోర్షిలోని అప్పర్ వార్ధా ఆనకట్ట నిర్మాణం కోసం ప్రభుత్వం సేకరించిన భూములకు అధిక నష్ట పరిహారం, నిర్వాసిత కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. వీటిని



సాధించుకునేందుకు రైతులు మంగళవారం మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో నినాదాలు చేస్తూ, ప్లకార్డులు ప్రదర్శిస్తూ మంత్రాలయానికి చేరుకున్నారు. అప్రమత్తమైన పోలీసులు కొంతమంది రైతులను అదుపులోకి తీసుకున్నారు. మరికొందరు నిరసనకా రులు ఆ భవనంలోని ఆరో అంతస్తు నుంచి కిందికి దూకారు. అయితే, ఆత్మహత్యలను నిరోధించడాని కి కొంత కాలం క్రితం మొదటి అంతస్తు భాగంలో భారీ రక్షణ వలను ఏర్పాటు చేసి ఉండడంతో ఎవరూ గాయపడలేదు. మరికొందరు రైతులు ఆ వలపైకి పాకుతూ చేరుకున్నారు. వీరందరినీ పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించి కేసులు నమోదు చేశారు.

ప్రిన్సిపాల్ తీరును నిరసిస్తూ విద్యార్థుల ఆందోళన

- ప్రధాన రహదారిపై రాస్తారోకో, కలెక్టరేట్ ముట్టడి
- విద్యార్థి యువజన సంఘాల మద్దతు




నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిజన గురుకుల బాలికల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతిలక్ష్మి విద్యార్థులపై వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ పాఠశాల విద్యార్థులు రోడ్డెక్కారు. పట్టణంలోని పాఠశాల నుంచి అంబేద్కర్ చౌక్ వరకు ప్రిన్సిపాల్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీగా వచ్చి చౌక్‌లో సుమారు రెండు గంటల పాటు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. ప్రిన్సిపాల్ తమకు సరిగ్గా భోజనం పెట్టడం లేదన్నారు. నైట్ వాచ్‌మెన్ అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని పలుమార్లు ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకు వెళ్లినా పట్టించుకోలేదని తెలిపారు. డార్మెంటరీలు శుభ్రంగా లేవని, రెండు రోజులుగా నీళ్లు రావడం లేదని తెలిపారు. గతంలో ఉన్న ప్రిన్సిపాళ్లతో తమకు ఎలాంటి ఇబ్బందులు రాలేదని, కానీ ప్రస్తుత ప్రిన్సిపాల్ ఇష్టరీతిన వ్యవహరిస్తూ దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. ప్రిన్సిపాల్ విషయం ఆర్సీఓకు చెప్పినప్పటికీ స్పందన లేదన్నారు. దాంతో తమ సమస్య ఎవరు తీరుస్తారో తెలియక రోడ్డెక్కినట్టు తెలిపారు. తల్లిదండ్రులు దూరంగా ఉన్న తమ బాధను ప్రిన్సిపాల్ పట్టించుకోకపోతే పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ప్రిన్సిపాల్‌ను తొలగించే వరకు ఆందోళనను ఆపేది లేదని స్పష్టంచేశారు. ఉదయం ఎనిమిది గంటలకు అల్పాహారం కూడా తినకుండా రోడ్డెక్కామన్నారు. ధర్నా అనంతరం కలెక్టర్ క్యాంపు కార్యాలయం వరకు వెళ్లి కలెక్టర్ ఇంటి ఎదుట బైటాయించారు. అదే సమయంలో ప్రిన్సిపల్ జ్యోతిలక్ష్మి అక్కడికి రావడంతో ఆమెకు వ్యతిరేకంగా విద్యార్థినులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. విషయం తెలుసుకున్న డీఎస్పీ శ్రీనివాస్ అక్కడికి చేరుకొని విద్యార్థులకు నచ్చజెప్పే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. క్యాంపు కార్యాలయం లోపల ఆందోళన చేయవద్దని హెచ్చరించడంతో విద్యార్థినులు కలెక్టరేట్‌కు చేరుకొని గేటు ఎదుట ధర్నా నిర్వహించారు. మధ్యాహ్నం వరకు ధర్నా కొనసాగినా ఏ ఒక్క అధికారి కూడా విద్యార్థుల ఆవేదన వినకపోవడంపై పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులు ఎంతకూ వెనక్కి తగ్గకపోవడంతో విషయం తెలుసుకున్న ప్రిన్సిపల్.. లెక్చరర్స్‌ను విద్యార్థుల వద్దకు పంపించి వారిని తిరిగి తీసుకురావాలని లేదంటే తొలగిస్తానని హెచ్చరించినట్టు తెలిసింది. లెక్చరర్స్ అంతా అతిథి, కాంట్రాక్టు సిబ్బంది కావడంతో చేసేదేమీ లేక.. విద్యార్థులను బతిమిలాడి పాఠశాలకు తిరిగి తీసుకువెళ్లారు. విద్యార్థులు తాము భోజనం చేసేది లేదని, ప్రిన్సిపాల్‌ను తొలగించే వరకు పాఠశాలలోకి వచ్చేది లేదని, పాఠశాల గేటు ఎదుట భీష్మించుకూర్చోవడంతో పోలీసులు వారిని బెదిరించి లోపలికి పంపించారు. తిరిగి పాఠశాలకు వెళుతున్న తమపై ప్రిన్సిపల్ వేధింపులకు పాల్పడితే జిల్లా అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని విద్యార్థినులు ఒకింత ఉద్వేగానికి గురయ్యారు. ఇంత జరుగుతున్నప్పటికీ జిల్లా స్థాయి అధికారులు ఆ వైపు కూడా తొంగి చూడకపోవడం జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం చర్చనీయాంశమైంది.

సింగపూర్‌కు బియ్యం ఎగుమతులు

- అనుమతించిన కేంద్రం



న్యూఢిల్లీ : బియ్యం ఎగుమతులపై నిషేధం విధించిన నరేంద్ర మోడీ ప్రభుత్వం తాజాగా సింగపూర్‌కు మినహాయింపు ఇచ్చింది. రెండు దేశాల మధ్య 'అత్యంత సన్నిహితమైన వ్యూహాత్మక భాగస్వామ్యం' ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నామని కేంద్ర విదేశాంగ శాఖ తెలిపింది. ధరల పెరుగుదలను నియంత్రించేందుకు కేంద్ర ప్రభుత్వం జూలైలో బాసుమతి యేతర బియ్యం ఎగుమతులపై నిషేధం విధించిన విషయం తెలిసిందే. నిషేధం నుండి మినహాయింపు ఇవ్వాలంటూ సింగపూర్ ప్రభుత్వం అప్పటి నుండీ భారత్‌తో చర్చలు జరుపుతూనే ఉంది. ఇప్పుడు మోడీ ప్రభుత్వం సింగపూర్‌కు బియ్యం ఎగుమతులను అనుమతిస్తూ అధికారికంగా ప్రకటన చేసింది. 'భారత్, సింగపూర్ మధ్య అత్యంత సన్నిహితమైన వ్యూహాత్మక భాగస్వామ్యం ఉంది. పరస్పర ప్రయోజనాలు ఉన్నాయి. ఆర్థిక సంబంధాలు కొనసాగుతున్నాయి. రెండు దేశాల ప్రజల మధ్య సంబంధాలు కూడా బలంగా ఉన్నాయి' అని విదేశాంగ ప్రతినిధి అరిందమ్ బగ్చీ మంగళవారం రాత్రి బాగా పొద్దుపోయిన తర్వాత విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ ప్రత్యేక సంబంధాల కారణంగా సింగపూర్ ఆహార భద్రతా అవసరాలను దృష్టిలో పెట్టుకొని బియ్యం ఎగుమతులను అనుమతించాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన వివరించారు. ప్రపంచంలోని 40కి పైగా దేశాలు తమ బియ్యం దిగుమతులలో 50%కి పైగా భారత్ నుండే పొందుతున్నాయి. కొన్ని ఆఫ్రికా, దక్షిణాసియా దేశాలైతే తమ బియ్యం అవసరాలలో 80% భారత్ నుండే సేకరిస్తున్నాయి. సింగపూర్ దిగుమతి చేసుకుంటున్న బాసుమతి యేతర బియ్యంలో 17% మన దేశం నుండి పొందుతున్నదే.

అసెంబ్లీ బరిలో ఉంటా.. తప్పకుండా గెలుస్తా...

ములుగు మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ అజ్మీర ప్రహ్లాద్



నవతెలంగాణ - ములుగు

అసెంబ్లీ బరిలో ఉంటా... తప్పకుండా గెలుస్తానని ములుగు మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ డాక్టర్ అజ్మీర ప్రహ్లాద్ ధీమా వ్యక్తం చేశారు. ములుగు జిల్లా రామచంద్రపురం గ్రామంలో బుధవారం జరిగిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో మాజీ మంత్రి అజ్మీర చందూలాల్ కొడుకు అజ్మీరా ప్రహ్లాద్ అభిమానులతో కలిసి పాల్గొన్నారు. వారందరూ ముక్తకంఠంతో అజ్మీరా చందులాల్ ఈ నియోజకవర్గంలో అనేక సేవలను అందించారని, ఆయన మన ముందు లేకపోవడం దురదృష్టకరమని, వారి రూపంలో ప్రహ్లాద్ ఉన్నారని అన్నారు. కానీ బీఆర్ఎస్ అసెంబ్లీ టిక్కెట్ ఇవ్వకపోవడం బాధాకరమని తెలిపారు. అసెంబ్లీ టిక్కెట్టు ఇచ్చి ఉంటే ములుగు నియోజకవర్గంలో భారీ మెజార్టీతో గెలిపించుకునే వాళ్ళమని కార్యకర్తలు అభిప్రాయపడ్డారు. అయినప్పటికీ అసెంబ్లీ బరిలో ప్రహ్లాద్ ఉండాలని కోరారు. అనంతరం అజ్మీర ప్రహ్లాద్ మాట్లాడుతూ.. అందరి నిర్ణయం మేరకే తాను పనిచేస్తానని, తన బలం, బలగం కార్యకర్తలేనని అన్నారు. ఈ నియోజకవర్గంలో చందులాల్ అహర్నిశలు పాటుపడి నియోజకవర్గ కార్యకర్తలను, ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకున్నారని తెలిపారు. వారిలాగానే తానూ అందరిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. చివరి వరకు తనకు బీఆర్ఎస్ టిక్కెట్ ఇస్తుందని ఆశించినా ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. కార్యకర్తల నిర్ణయం మేరకే తప్పకుండా ఈసారి తాను పోటీలో ఉంటానని, విజయం సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రామచంద్రపూర్ గ్రామస్తులు, చందూలాల్, ప్రహ్లాద్ అభిమానులు పాల్గొన్నారు.

రాజకీయాల్లోకి వస్తున్నా...

- ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ
- ఆశీర్వదించండి, అభివృద్ధి చేస్తా..: మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య కూతురు డా.అనురాధ



నవతెలంగాణ-ఇల్లందు

నియోజకవర్గ ప్రజల ఆదరాభిమానాలు, ప్రోత్సాహంతో రాజకీయాల్లోకి అడుగు పెడుతున్నట్టు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య కూతురు డా. అనురాధ తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో ఇల్లందు నియోజకవర్గం నుంచి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్టు చెప్పారు. ఎంతోమంది అభిమానులు, శ్రేయోభిలాషులు ప్రోత్స హిస్తు న్నారని, అధికార, ప్రతిపక్ష పార్టీలు టికెట్ ఇస్తామని ప్రాథమికంగా మాట్లాడిన విషయం వాస్తవమేనన్నారు. విప్లవ గ్రూపులు, న్యూ డెమోక్రసీ, ప్రజాప్రంథా, ఇతర రాజకీయ పార్టీల సహకారం కొరతానని తెలిపారు. తన తండ్రి, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య అడుగుజాడల్లో నడుస్తానని, అభివృద్ధికి పాటు పడతానని, కబ్జా రాజకీయాలను అంతమొందిస్తానన్నారు. ఇల్లందు నియోజకవర్గంలో ఎన్నో వనరులు ఉన్నప్పటికీ అభివృద్ధికి నోచుకోలేదని, గిరిజన చట్టాలకు తూట్లు పొడుస్తున్నారని, పోడు, విద్యా వైద్యం, రైతు సమస్యలు అనేకం ఉన్నాయని తెలిపారు. ఎన్నికల్లో డబ్బు, మద్యం ఎన్నో రకాల ప్రలోభాలకు ఓటర్లను గురి చేసినప్పటికీ ప్రజాభిమానంతో గెలవగలనని ధీమా వ్యక్తం చేశారు.

గుండెపోటుతో సోదరుడి మృతి

- మృతదేహానికి కడసారి రాఖీ కట్టిన చెల్లెలు



నవతెలంగాణ - సుల్తానాబాద్ రూరల్ (ఎలిగేడు)

గుండెపోటుతో ఆకస్మాత్తుగా మృతిచెందిన అన్నకు చెల్లెలు రాఖీ కట్టిన హృదయ విదారకర ఘటన పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం ధూళికట్టలో బుధవారం చోటుచేసుకుంది. దూళికట్ట గ్రామానికి చెందిన చౌదరి కనకయ్య మంగళవారం తన పంట పొలానికి పురుగు మందు పిచికారీ చేశాడు. అనంతరం అలసటకు గురై ఇంటికి వచ్చి గుండెపోటుకు గురై పడిపోయాడు. గమనించిన స్థానికులు ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందాడు. దాంతో అన్నకు రాఖీ కట్టేందుకు వచ్చిన అతడి సోదరి గౌరమ్మ పుట్టెడు దు:ఖంలో మునిగిపోయింది. అప్పటిదాకా సంతోషంగా ఉన్న సోదరుడు ఒక్కసారిగా విగతజీవిగా మారడంతో గుండెలవిసేలా రోదించింది. తీవ్ర దు:ఖంతోనే కనకయ్య మృతదేహానికి చివరిసారిగా రాఖీ కట్టింది. సోదరి అనురాగాన్ని చూసి గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు.

ఐటీ హబ్‌ను మరింత విస్తరిస్తాం

- కల్వకుంట్ల కవిత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నిజామాబాద్ ఐటీ హబ్‌ను మరింత విస్తరిస్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు.ఇటీవల ఆమెతో చర్చించిన గ్లోబల్ లాజిక్ సంస్థ నిజామాబాద్ ఐటీ హబ్‌లో కంపెనీ ఏర్పాటుకు నిర్ణయించింది.ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ దీంతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయనీ, హైదరాబాద్,బెంగుళూరు నగరాలకు వెళ్లాల్సిన అవసరముండదని అభిప్రాయ పడ్డారు. భవిష్యత్తులో మరిన్ని ప్రముఖ కంపెనీలు వస్తాయని ఆమె తెలిపారు.

కావేరీ జల వివాదం

- తమిళనాడుకు నీరు విడుదల చేసిన కర్ణాటక

మైసూర్ : కావేరీ వాటర్ మేనేజ్‌మెంట్ అథారిటీ (సిడబ్ల్యూఎంఎ) ఆదేశాలకు అనుగుణంగా కర్ణాటక తన రిజర్వాయర్ల నుంచి తమిళనాడుకు నీటిని విడుదల చేయడం ప్రారంభించింది. మాండ్య జిల్లాలోని కృష్ణరాజ సాగర్ (కెఆర్ఎస్) రిజర్వాయర్ నుంచి, మైసూర్ జిల్లాలోని కబిని రిజర్వాయర్ నుంచి అవుట్ ఫ్లోను పెంచింది. మంగళవారం రాత్రి నుంచి అవుట్ ఫ్లోను పెంచినట్లు అధికారులు తెలిపారు. బుధవారం ఉదయం 8 గంటల నాటికి వీటి నుంచి తమిళనాడుకు 6,398 క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉంది. సెప్టెంబరు 12 వరకూ అంటే 15 రోజుల పాటు నీటిని విడుదల చేయాలని కర్ణాటకను సిడబ్ల్యూఎంఎ మంగళవారం ఆదేశించింది. తమిళనాడుకు నీటిని విడుదల చేస్తే ఆందోళనలు నిర్వహిస్తామని రైతు సంఘాలు హెచ్చరించినా కర్ణాటక ప్రభుత్వానికి ఈ నిర్ణయం తీసుకోక తప్పలేదు. కావేరీ జల వివాదం కేసు విచారణ ఈ వారంలో సుప్రీంకోర్టులో జరగనుంది. ఈ నేపథ్యంలోనూ నీటిని విడుదల చేసింది. వర్షాభావ పరిస్థితులు కారణంగా కావేరీ రిజర్వాయర్లలో నీటి నిల్వలు తక్కువగా ఉన్నాయి. కెఆర్ఎస్ రిజర్వాయర్ వద్ద బుధవారం నాటికి నీటిమట్టం 101.58 అడుగులుగా ఉంది. గత ఏడాది ఇదే రోజుకు 123.92 అడుగుల నీటి మట్టం ఉంది.

రక్షాబంధన్ శుభాకాంక్షలు

- గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సోదరులు, సోదరీమణుల మధ్య ఉండే శాశ్వతబంధానికి ప్రతీక రక్షాబంధన్ అని గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్ తెలిపారు. రాష్ట్ర ప్రజలకు ఆమె రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. అక్కాచెల్లెళ్ల కట్టే రాఖీ వారి కోసం అన్నాదమ్ములు ఇచ్చే భద్రతకు గుర్తని గవర్నర్ పేర్కొన్నారు. అన్నాదమ్ములు తమ అక్కాచెల్లెళ్ల పట్ల చూపించే అమితమైన ఆప్యాయతకు, ప్రేమకు రక్షాబంధన్ పండుగ ప్రతిబింబిస్తుందని తెలిపారు.